ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 276 పేజీలు: 10+4 వెల: 6.50

**వయనాడ్ ప్రజల్లో పోరాట పటిమ ఎక్కువ : ప్రియాంక**

**ఇరాన్‌పై చర్యకు అమెరికా భారీ యుద్ధ విమానాలు**

5లో

## ఆధార్, రేషన్‌కార్డు

# ఉంటేనే ఉచిత గ్యాస్



### రెండు మూడు కనెక్షన్లు ఉన్నా రాయితీ ఒక్కదానికే

### కనెక్షన్లకు, కార్డుల మధ్య పొంతన లేదు: సిఎం చంద్రబాబు

### కెవైసి తప్పనిసరి అంటున్న డీలర్లు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హులైన ప్రతి లబ్దిదారు కుటుంబానికి దీపం 2.0 కింద ఉచిత సిలిండర్ అందచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇప్పటికే పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకానికి ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరి అన్నారు. ఈ దిశలో లబ్దిదారులకు అవగాహన కలిగిస్తున్నట్లు వివరించారు. ఒక క్రమ పద్ధతిలో గత నెలలో బుకింగ్ ప్రారంభించామన్నారు. గత నెల 31వ తేదీనుంచి సిలిండర్లు అందించే ప్రక్రియను ప్రారంభించారు. ప్రతి నాలుగు నెలలకు ఒక పర్యాయం ఒకటి చొప్పున గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్నారు. ఇందుకు సంబంధించి 'ఎక్స్' వేదికగా సిఎం చంద్రబాబు కీలక సమాచారం అందించారు. దీపం- పథకానికి సంబంధించి సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారన్నారు. ఈపథకానికి తాము అర్హత,. అనర్హతకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేస్తున్నారనారు, రాష్ట్రంలోని మొత్తం రేషన్ కార్డులతో పోలిస్తే అర్హుల సంఖ్య తక్కువగా ఉంది. ఆధార్, రేషన్ కార్డు, గ్యాస్ కనెక్షన్ అధారంగా రాయితీ వర్తింపజేస్తున్నామని వాటి వివరాలు లేకపోవడంతోనే అర్హుల సంఖ్య తగ్గిందని అధికారులు వివరిస్తున్నారు. రాష్ట్రంలో 1.54 కోట్ల గృహ వినియోగ వంటగ్యాస్ కనెక్షన్లు ఉంటే. తాత్కాలిక అంచనా ప్రకారం ఉచిత సిలిండర్‌కు 1.08 కోట్ల కనెక్షన్లు అర్హత పొందాయి. కానీ, రేషన్ కార్డులు 1.48 కోట్లు ఉన్నాయి. కొంత మందికి గ్యాస్ కనెక్షన్ రేషన్ కార్డులున్నా ఆధార్ ఇవ్వకపోవడంతో అర్హత పొందలేకపోయారు. వీరంతా ఆధార్ అనుసంధానించుకుంటే దీపం 2.0 పథక అర్హుల సంఖ్య పెరుగుతుంది. వంటగ్యాస్ రాయితీ పొందాలంటే రేషన్ కార్డు ఆధార్ గ్యాస్ కనెక్షన్ తప్పనిసరి. కుటుంబ సభ్యులలో ఎవరి పేరుమీద కనెక్షన్ ఉందో ఆ వ్యక్తి పేరు రేషన్ కార్డులో ఉంటే రాయితీ వస్తుంది. భార్య పేరుతో రేషన్ కార్డు భర్తపేరుతో గ్యాస్ కనెక్షన్ ఉన్నా అర్హులే. ఒక రేషన్ కార్డులోని సభ్యుల పేర్లతో రెండు/మూడు కనెక్షన్లున్నా రాయితీ ఒక్క కనెక్షన్‌కే వర్తిస్తుంది. టిడిపఇఇ హయాంలో ఇచ్చిన దీపం కనెక్షన్లకూ దీపం 2.0పథకం వర్తిస్తుంది. గ్యాస్ రాయితీ జమకావాలంటే ఈ కెవైసి పూర్తి చేసుకోవాలి. సిలిండర్ అందాక 48 గంటల్లో ఇంధన సంస్థలే రాయితీ సొమ్మును లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తాయి. సమస్యలుంటే 1967 నంబరుకు ఫోన్ చేయొచ్చు. గ్రామ/వార్డు సచివా లయాల్లో తహసీల్దారు కార్యాలయాల్లో పౌర సరఫరాల అధికారుల్ని సంప్రదించవచ్చు. వంట గ్యాస్ రాయితీ పొందేందుకు కెవైసి తప్పనిసరి అని ఇంధన సంస్థల డీలర్లు స్పష్టం చేస్తున్నారు. దీంతో లబ్దిదారులు పెద్దఎత్తున గ్యాస్ డీలర్ల వద్దకు వెళ్తుండటంతో రద్దీ తలెత్తుతోంది. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. గతంలో గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో ఈ కెవైసి తీసుకోవాలనే ప్రతిపాదన వచ్చింది. తర్వాత దాన్ని అమలు చేయలేదు. ఇప్పటికైనా ఆ విధానం అమలయ్యేలా చూడాలి. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో అయినా ఈ కెవైసి తీసుకోవాలి.





## ముహూర్తం సమీపిస్తున్నవేళ

# మొగ్గు హ్యారిస్‌కే!

### అమెరికాలో ట్రంప్, హ్యారిస్ పోటాపోటీ

**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోలింగ్‌కు తేదీ సమీపిస్తున్నకొద్దీ అటు రిపబ్లికన్లు, ఇటు డెమొక్రాట్లలో ప్రచారం హోరాహోరీ సాగుతోంది. రెండుసార్లు హత్యాయత్నంతో ట్రంప్‌కు సానుభూతి పెరిగిందని భావించినా ఆయన చేసిన వివాదాస్పద ప్రకటనలు కొంత ఆయనకు అవరోధం అయ్యాయి. పైగా డెమొక్రాట్లనుంచి రెండోసారి పోటీనుంచి బైడెన్ తనంతతాను తప్పుకుని ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌ను ఎండార్స్ చేసినప్పటినుంచీ కూడా ట్రంప్‌కు ప్రచారంలోను, >>2



ఆదివారం చిన్నారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న హోంమంత్రి అనిత

## చిన్నారిపై హత్యాచారం

# అత్యంత బాధాకరం

### హత్యాచారానికి గురైన పాప తల్లిదండ్రులకు రూ. 10 లక్షల పరిహారం చెక్కు అందించిన హోంమంత్రి అనిత

**వడమాలపేట, నవంబరు 3 ప్రభాతవార్త:** చిన్నారిపై జరిగిన సంఘటన దురదృష్టకరమని బాధిత తల్లి దండ్రులను క్షమాపణ అడిగానని హోంమంత్రిగా వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఆదివారం వడమాలపేట మండలం ఏఎం పురం ఎస్టీ కాలనీకి వెళ్లి చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు రూ.10 లక్షలు చెక్కును అందజేశారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని బిడ్డను తీసుకురాలేకపోయినా మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హంతకుడికి కచ్చితంగా రెండు, మూడు నెలలలోనే శిక్ష పడుతుందని ధైర్యం చెప్పారు. పది వరకు చదువుకున్న పాప తండ్రి మధు ఏదైనా చిన్నఉద్యోగం ఇప్పించామనికోరగా ఎంపీ డి.ప్రసాద రావు హామీ ఇచ్చారు. అలాగే ఎస్టీ కాలనీ ఇల్లు మంజూరు చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం హోంమంత్రి మీడియాతో మట్లాడుతూ ముఖ్యమంత్రి ఇలాంటి హత్యాచారాలపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నా రన్నారు. గత ప్రభుత్వంలో అనేక హత్యా >>2

## ఇరిగేషన్.. ఇండస్ట్రీ

# ఇదే మా నినాదం

### • భోగాపురం-మూలపేట మధ్య కోస్టల్ కారిడార్ • జిల్లాలో టైటానియం కాంప్లెక్స్ ఏర్పాటుకు సన్నాహాలు • వలసల నివారణే లక్ష్యం • కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, నవంబరు 3 ప్రభాతవార్త:** వలసలను నివారించడమే ధ్యేయంగా శ్రీకాకుళం జిల్లా సమగ్రాభివృద్ధికి ఎన్డీఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, మూలపేట పోర్టులను అనుసంధానిస్తూ కోస్టల్ కారిడార్ నిర్మాణానికి డిపిఆర్‌లు రూపొందిస్తున్నామని అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇరిగేషన్, ఇండస్ట్రీ ఈ రెండు మా ప్రాధాన్యతలని అన్నారు. జిల్లాలో నాలుగు ప్రధాన నదులున్నాయని వీటిపై గడచిన ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని అన్నారు.

వంశధార ఫేజ్ 2, స్టేజ్ 2 పనులను జూన్ 2025 నాటికి పూర్తి చేయడమే లక్ష్యమని అన్నారు. పలాస మండలంలో కేదారిపురం వద్ద మూడు కిలోమీటర్ల పైపులైన్ వేసి పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు మంచినీటి అందిస్తామని, బాహుదానిపై పలు కీలక పనులు కోసం రూ.30 కోట్లు అవసరమని, ఈదుపురంలో ఎత్తిపోతల పథకం, 11 ఓపెన్ హెడ్ ఛానెళ్లు, పైడిగాం ప్రాజెక్ట్ అభివృద్ధికి ఈ నిధులు వెచ్చిస్తామని అన్నారు. మూలపోర్టు సమీపంలో పదివేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉందని, 20 వేల కోట్ల టర్నోవర్ జరిగేలా బీచ్ సాండ్ ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇసుక నుంచి ముఖ్య ఖనిజాలను వేరుచేసే టైటానియం కాంప్లెక్స్‌ను ఇక్కడ స్థాపిస్తామని అన్నారు. మూలపేట సమీపంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నరసన్నపేట జమ్ముజంక్షన్‌నుంచి ఇచ్ఛాపురంవరకు జాతీయ రహదా >>2





## 11 నుంచి

# అసెంబ్లీ

### అదే రోజున బడ్జెట్

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనుంది. ఇప్పటివరకూ ఉన్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరులతో ముగియనుంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్ట నున్నారు.

కనీసం పదిరోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. బడ్జెట్‌తో పాటు ఇతర బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది. ఇప్పటికే అసెంబ్లీలో చర్చించే అనేకంశాలు, బిల్లులకు సంబంధించి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశాలకు ముందు ఈ నెల8న మంత్రి మండలి సమావేశమయ్యే అవకాశం ఉంది.

## అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్ భూసేకరణకు

# కన్సల్టెన్సీ

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ రూపొందించే కీలక బాధ్యతను సీఆర్డీయే ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌కి అప్పగించనున్నట్లు ఆ సంస్థ అధివర్గాల సమాచారం ఆసక్తిగల సంస్థల నుంచి బిడ్‌లు ఆహ్వానిస్తూ శనివారం నోటిఫికేషన్ జారీచేసింది. బిడ్‌ల దాఖలుకు ఈ నెల 28 వరకు గడువు వచ్చింది. 2018లో నోటిఫై చేసిన ఎలైన్‌మెంట్ ప్రకారం ఐఆర్ఆర్ నిర్మాణానికి అవసరమైన భూమి కోసం భూసేకరణ విధానాల్లో దేన్ని అనుసరిస్తే మంచిదన్న విషయాన్ని కన్సల్టెన్సీ >>2

## నిర్బంధ సెలవుపై గనుల అధికారులు!

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల శాఖలో పలువురు అధికారులను సెలవుపై పంపే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఆ దిశలో ఉత్తర్వులు సిద్ధమవుతున్నాయి, గత ప్రభుత్వ హయంలో ఏకపక్షంగా వ్యవహరించారనే ఆరోపణలు పలువురు అధికారులపై తలెత్తాయి. వారి కొందరిపై ఇప్పటికే ప్రభుత్వం శాఖాపరంగా చర్యలు తీసుకుంది. కొందరు అధికారులు కేసులను ఎదుర్కొంటున్నారు. 12 మంది అధికారులను గత వారం సెలవులోపంపారు. ఇదే కోవలో మరి కొంత మంది అధికారులపై చర్యలు తీసుకునే దిశలో తాజాగా మరో జాబితాను సిద్ధం చేసినట్లు కీలక సమాచారం. వీరంతా గత ప్రభుత్వంలో ఆనాటి అధికార పార్టీ నేతలతో అత్యంత >>2

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### - మంత్రి జనార్దన్‌రెడ్డి

**రాయచోటి, నవంబరు 3, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి కల్టెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఆదివారం జిల్లా కల్టెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖామంత్రి మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. రెవెన్యూ, పిజిఆర్ఎస్, సామాజిక పింఛన్లు, పౌరసరఫరాలు, దీపం-2, అన్నా క్యాంటీన్లు, ఉచిత ఇసుక విధానం అమలు, రోడ్లు భవనాలు, రవాణా, వ్యవసాయ అనుబంధ శాఖలు, వైద్య ఆరోగ్యం, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్, ఎంజిఎన్ ఆర్ఇజిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, స్కిల్ డెవలప్‌మెంట్, గ్రామ వార్డు సచివాలయాలు, సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లాకు నన్ను ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించడం జరిగింది. అన్నమయ్య జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 4 స్థానాల్లో ఎన్డీఎ కూటమి విజయం సాధించి అధికారాన్ని కైవసం చేసుకోవడంలో అన్నమయ్య జిల్లా >>2

## ద్రవిడ వర్సిటీ ఔట్‌సోర్స్ ఉద్యోగుల

# భవిష్యత్తు డోలాయమానం!

### అనుమతులు పొందిన పోస్టుల కంటే అధికంగా ఉద్యోగులు

### కాంగ్రెస్..వైకాపా పాలనలో ఇష్టారాజ్యంగా ఉద్యోగాల కల్పన!

### ప్రభుత్వానికి నివేదిక అందించనున్న విచారణ కమిటీ

### ప్రభుత్వం పైనే ఉద్యోగుల ఆశలు!



**కుప్పం, నవంబరు 3 ప్రభాతవార్త:** ద్రవిడ భాషలు, సంస్కృతి పరిరక్షణ కోసం ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్నారు. 27 సంవత్సరాల చరిత్ర గల ద్రవిడ వర్సిటీలో గత కొన్నేళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో చిత్తూరుకు చెందిన గౌసియా ఏజెన్సీ కింద 254మంది పనిచేస్తున్నారు. వీరిలో పలువురు అటెండర్లు, వాచ్‌మెన్లు, గార్డెనర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సెక్యూరిటీ గార్డులుగా ఉన్నారు. ప్రస్తుతం సుమారు 15-16 ఏళ్లగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు కూడా ఉన్నారు. 2004-14 మధ్యకాలంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చింది.

ఆ పదేళ్ల కాలంలో వర్సిటీలో అప్పటి నేతల పలుకుబడులు ఉపయోగించి అత్యధిక సంఖ్యలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ద్రవిడ వర్సిటీలో చేరిపోయారు. ఓదశలో ద్రవిడ వర్సిటీలో విద్యార్థులు తక్కువ, ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారనే చర్చ సైతం జరిగింది. అప్పట్లో ద్రవిడ వర్సిటీకి దూర విద్యా విధానం (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) కాసుల పంట కురిపించేది. ఈ నేపథ్యంలో దూర విద్య విభాగంకు వచ్చిన నిధులతోనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తూ వచ్చేవారు. ద్రవిడ వర్సిటీ దూరవిద్యా విధానంలో చేపట్టిన పిహెచ్‌డి ప్రవేశాలు, పట్టాల ప్రదానం గతంలో వర్సిటీ ప్రతిష్టను దేశవ్యాప్తంగా దిగజార్చాయి. ద్రవిడ వర్సిటీ సర్టిఫికెట్లు అంటేనే పలు రాష్ట్రాల్లో అప్పట్లో ప్రవేశాలు లభించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో దూరవిద్య విధానంలో ప్రవేశాలు తగ్గడంతో ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. తదనంతరం అధికారంలో వచ్చిన తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా >>2

# ఇసుక అక్రమ రవాణాపై కొరడా

### మాఫియా వెనుక ఎవరున్నా చర్యలు: అధికారులకు సిఎం కీలక ఆదేశాలు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక పాలసీని ఓ ప్రహసనంగా మార్చే దిశలో వ్యవహరిస్తున్న కొందరు నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ వైఖరిని మార్చు కోవాలని సిఎం నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఇసుక లభ్యత అధికంగా ఉండే ఎన్టీఆర్ జిల్లాలో ప్రభుత్వ విధానాలను పరిహాసం చేసే దిశలో కొందరు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు వైఖరి ఉందని ఆయన మండిపడ్డారు. ఆయన ఆ మేరకు ఇసుక మాఫియాను ప్రోత్సహిస్తున్నట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న టిడిపి నేతలను, వారికి అండగా నిలుస్తున్నారనే విమర్శలున్న ప్రజా ప్రతినిధులను నేరుగా హెచ్చరించినట్లు కీలక సమాచారం. ఇసుక విధానంలో ఏపీలో నూతన ప్రభుత్వం పూర్తి మార్పులు చేసింది. సినరేజీలేకుండా ఇసుకను ప్రభుత్వం అందిస్తోంది. తవ్వకాలకు సంబంధించి వాహనాలు ఇతర అంశాల్లో కొన్ని మార్గదర్శకాలను విధించింది. అయితే ఇందుకు భిన్నంగా ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా జరుగుతుంది.

ఈ వ్యవహారంపై అధికార పార్టీ నేతలపై వస్తున్న విమర్శలు నేపథ్యంలో సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేసి, వారిని హెచ్చరించారు. అటువంటి వారిపై చర్యలుంటాయని స్పష్టం చేసారు. ఇసుక అక్రమ నిల్వలు. రవాణాకు పాల్పడే వారెవ్వరైనా చర్యలు తీసుకోవాలని, వారిపై కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఆయన ఆదేశాలను అనుసరించి ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాలు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. అక్రమంగా ఇసుక నిల్వ ఉంచిన రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసారు. ఈ క్రమంలో టెక్నాలజీ సాయంతో పటిష్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది.

అనధికారిక ఇసుక డంప్‌లను నిల్వ ఉంచిన, అక్రమంగా తరలించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలను సిపి రాజశేఖర్ బాబు ఆదేశించారు. మైలవరం, నందిగామ, జగ్గయ్యపేటలో ఇసుక మాఫియా ఆగడాలపై వరుస ఫిర్యాదుల నేప థ్యంలో సిపి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకొనేందుకు టాస్క్ ఫోర్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ఇసుక రవాణాచేసే టిప్పర్లకు ఉన్న జీపీఎస్‌లను కమాండ్ కంట్రోల్‌కు అనుసం ధానం చేసి పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీపీ ఆదేశాలు జారీ చేశారు. సీఎం చంద్రబాబు ఇసుక అక్రమ రవాణా అంశానికి సంబంధించి కొందరు శాసనసభ్యులకు, ఒక మంత్రికి ఇసుక వ్యవహారాల్లో తలదూరుస్తున్న వారిని దూరంగా పెట్టాలని నేరుగా ఆదేశించినట్లు సమాచారం.



ఆదివారం వయనాడ్‌లో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన ప్రియాంక గాంధీ

### దాతలను మరింత ప్రోత్సహించేందుకు

# టిటిడి కార్యాచరణ!

## అన్ని ట్రస్ట్‌లు, పథకాలకు విరాళాల సేకరణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దాతలను ప్రోత్సహించే దిశగా కార్యాచరణ సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది. భక్తులకు సేవలందించడమేగాక ప్రజలకు అవసరమైన వైద్యం, విద్య పరంగా మెరుగైన సేవలందించేందుకు టిటిడి ఇప్పటికే చొరవ చూపుతోంది. ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానం అమలుచేస్తున్న పలు రకాల ట్రస్ట్‌లు, పథకాలను దాతల విరాళాలతోనే నిర్వహిస్తున్నారు.

ఎస్వీఅన్నప్రసాదం, ఎస్వీ ప్రాణదానం, విద్యాదానం, గోసంరక్షణట్రస్ట్, వేదపరిరక్షణ ట్రస్ట్, ఎస్వీ సర్వశ్రేయట్రస్ట్, బాలాజీ ఆరోగ్యవర ప్రసాదిని ట్రస్ట్, కాటేజీ దాతల పథకం వంటి అనేక రకాల పథకాలు టిటిడి నిర్వహిస్తోంది. ఈ విభాగాలన్నిటికీ ఒక డిప్యూటీ ఇఒను నియమించి పర్యవేక్షిస్తోంది. వీటిల్లో ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఇప్పటికే దేశవిదేశాల్లోని కోటీశ్వరులైన, ధనవంతులైన భక్తులు దాతలుగా వేలకోట్లరూపాయలు విరాళాలుగా ఇచ్చారు. ప్రాణదానం ట్రస్ట్‌కు విరాళాలు అందుతున్నాయి. ఇదివరకు టిటిడి దాతల నుంచి నగదు రూపంలో (డిడిలు, చెక్కులరూపంలో)మాత్రమే విరాళాలు సేకరిస్తోంది. ఇలా పెద్దమొత్తంలో విరాళాలిచ్చిన దాతలకు టిటిడి పలు రకాల ప్రయోజనాలను కల్పిస్తోంది. తిరుమలకు వచ్చిన దాతలకు ఏడాదిలో వసతి, శ్రీవారి దర్శనంలో ప్రత్యేక సౌకర్యాలు కేటాయిస్తుంది. ఇప్పుడు టిటిడి అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో శ్రీపద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని సుమారు 300కోట్ల రూపాయల అంచనాతో నిర్మిస్తోంది. ఇప్పటికే తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రి ప్రాంగణంలో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఏర్పాటుచేసి సుమారు వెయ్యిమందికి పైగా చిన్నపిల్లలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఇప్పుడు నిర్మించనున్న పద్మావతి మల్టీ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణంలో భాగంగా అవసరమైన వైద్యపరికరాలు విరాళంగా అందించినా ఆ దాతలకు ప్రయోజనాలు అందించేలా ప్రణాళికలు గత పాలకమండలినే రూపొందించింది. వస్తురూపంలోకూడా విరాళాలిచ్చిన దాతలకు అన్ని రకాల ప్రయోజనాలు వర్తింపజేసేలా నిర్ణయించారు.

ఇప్పటికే పలురకాల ట్రస్ట్‌లు, పథకాలకు లక్షల మంది దాతలు ఉన్నారు. ఈ దాతలను మరింతగా ప్రోత్సహించి గోసంరక్షణతోబాటు ప్రాణ దానట్రస్ట్‌ను, ఆరోగ్యవరప్రసాదినిని మరింత బలోపేతం చేసి పటిష్టంగా అమలుచేయడానికి చూస్తున్నారు. ఇప్పటికే టిటిడి తిరుమల వెంకన్నకు గోఆధారిత వ్యవసాయంతో పండించిన పంటల ఆహారపదార్థాలతో తయారుచేసిన నైవేద్యం సమర్పిస్తోంది. ఈ నైవేద్యం భక్తులకు పంపిణీచేస్తున్నారు. దాతలు తమ విరాళాలను ఈ హుండీ ద్వారా,ఆన్‌లైన్‌లో, తమతమ బ్యాంకు అకౌంట్ల నుంచి కూడా పంపే సౌలభ్యం తీసుకువచ్చారు.

# మొగ్గు హ్యారిస్‌కే!

>> పాపులారిటీలో కూడా కొంత వెనుకబాటు తనమే కనిపిస్తోంది మరో 48 గంటల్లోపోలింగ్‌కు వస్తున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఇపుడు స్వింగ్‌స్టేట్స్ పాపులారిటీ కీలకంగా మారుతోంది. చివరి రెండురోజుల్లోను ఇద్దరు అభ్యర్థులమధ్య ముఖాముఖీ పోటీ అత్యంత పతాకస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. పెన్సిల్వేనియాలో ట్రంప్‌కు ఒకటిశాతం పెరిగి 49శాతంగా ఉంటే కమలా హ్యారిస్‌కు 48శాతం విజయావకాశాలు పెరిగాయి. అలాగే ఎగ్జిట్‌పోల్స్ లో జార్జియా రాష్ట్రంలో డొనాల్డ్ ట్రంప్‌కు 50శాతం ఓట్లు పోల్ అవుతాయని అంచనావేస్తే కమలా హ్యారిస్ రెండుశాతం వెనుకబడి 48శాతం ఓట్లు సాధించగలరన్న అంచనాలు వస్తున్నాయి. ఇక నార్త్‌కరోలినా ప్రాంతంలో అటురిపబ్లికన్ ట్రంప్, ఇటు డెమొక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ ఇరువురు కూడా పోటాపోటీగా ఉన్నారు. 48శాతం ఇరువురికీ ఓట్లు పోల్ అవుతాయని పరిశీలకులు అంచనా. అయితే నార్త్‌కరోలినాలో మరికొన్ని గంటలు గడిచేసరికి హ్యారిస్ ఒకటిశాతం పాపులారిటీ పెంచుకుని 49శాతం ఓట్లు సాధించుకోగలరని చెపుతున్నారు. ఇక ఆరిజోనా రాష్ట్రం పరంగాచూస్తే ఆరిజోనాలో ట్రంప్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అదే డెమొక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్ విస్కాన్సిన్‌లో విజయావకాశాల్లో ముందంజలో ఉన్నట్లు ఎగ్జిట్ పోల్ సర్వేలు వెల్లడిస్తున్నాయి. అలాగే నెవాడా, నెబ్రాస్కా, న్యూయార్క్, కాలిఫోర్నియా, లోవాల్లో కూడా ట్రంప్, హ్యారిస్ హోరాహోరీగా కొనసాగుతున్నారు. ఎన్నడూలేని విధంగా అధ్యక్ష ఎన్నికలపై రోజువారి అప్‌డేట్స్ వస్తుండటంతో ప్రపంచ దేశాలుసైతం అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. 5వ తేదీ మంగళవారం పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే సుమారు ఎనిమిది కోట్లమంది ముందస్తుగా ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఇక మిగిలిన వారికోసం అమెరికా పోల్ యంత్రాంగం విస్తృత ఏర్పాట్లుచేస్తోంది. గతనెల 27వ తేదీ మాడిసన్ స్క్వేర్‌లోజరిగిన సభలో ఒకరిపబ్లికన్‌వక్త ప్యూర్టోరికోను చెత్తతోపోల్చడంతోట్రంప్‌కు మైనస్ అయింది. ట్రంప్ మద్దతుదారులందరినీ బైడెన్ చెత్తతో పోల్చడం కూడా మరింత వివాదాలకు దారితీసింది. చివరకు ప్యూర్టోరికో వాగ్వాదాలు హ్యారిస్‌కే ప్లస్ అయింది. అంతేకాకుండా గతనెల 29న శ్వేతసౌధం వద్ద ఉన్న నేషనల్‌మాల్‌వద్ద జరిగిన పబ్లిక్‌మీట్‌లో హ్యారిస్ సభకు వేలాదిగా హాజరుకావడం కూడా రిపబ్లికన్లకు ఆందోళన పెంచుతోంది. నవంబరు ఐదో తేదీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వచ్చే ఏడాది జనవరిలోనే ప్రమాణ స్వీకారంచేస్తారు. విజయం సాధించిన 11 వారాల తర్వాతనే వారు ప్రమాణస్వీకారంచేయాల్సి ఉంటుంది.

తొలుత నవంబరులో ఎన్నికయిన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం మార్చి 4వ తేదీ జరిగేది. ఇందుకోసం సుమారు నాలుగు నెలల సమయం పడుతూ ఉండేది. అమెరికాలోగ్రేట్ డిప్రెషన్ సందర్భంగా ఎదురయిన అనుభవాలు పరిగణనలోనికితీసుకుని ఎన్నికనుంచి ప్రమాణ స్వీకారానికిమధ్యలో ఉన్న గ్యాప్‌ను మూడునెలలకు కుదించారు. ఇందుకోసం 1933లో సవరణతెచ్చారు. ఆ సవరణ ప్రకారం నవంబరులో ఎన్నికైన అధ్యక్షుడు జనవరి 20వ తేదీ ప్రమాణస్వీకారంచేస్తారు.

## పనిచేయాలి

>> కీలకపాత్ర పోషించిందన్నారు. అందుకు అన్నమయ్య జిల్లా ప్రజలందరికీ ఎన్డీఎ ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసి కట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన పేర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ 4 నెలల కాలంలోనే ఏవైతే ప్రజలకు అందాలో మరియు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వంద రోజుల్లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంతో వాడవాడలో ప్రజలు ప్రభుత్వానికి నీరాజనాలు పలికారని తెలిపారు. లోకేష్‌బాబు నేతృత్వంలో విద్య ఐటీ రంగాల అభివృద్ధి చెందడంతో పాటు రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

### త్వరలో తెలంగాణ డిప్యూటీ సిఎం

# భట్టి విక్రమార్క బస్సు యాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, నవంబరు3:** త్వరలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బస్సు యాత్ర చేపట్టనున్నారు. డిసెంబర్ లేదా జనవరిలో తెలంగాణలోని 36 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ బస్సు యాత్ర చేయనున్నట్లు తెలిసింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో.. ఎన్నికలకు ముందు 2023లో చేసిన పాద యాత్రలో తాను పర్యటించిన ప్రదేశాలను సందర్శించనున్నారు. ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు అధికారం వచ్చాక పరిష్కార మయ్యాయో లేదో వారిని అడిగి తెలుసుకోనున్నారు.




కేదార్‌నాథ్ ఆలయం మూసివేస్తున్న సందర్భంగా ఆదివారం పోటెత్తిన భక్తులు

# అత్యంత బాధాకరం

>> చారాలు జరిగాయి. అప్పుడు రాని వారు అందరూ నేడు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు రాజకీయ లబ్ధి కోసం పాకులాడడం సరైనది కాదని దేవుడు కూడా ఇలాంటి వారిని క్షమించడన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీసీ కెమెరాలు నిర్వీర్యం చేసి గంజాయి, నకిలీ మద్యం విచ్చల విడిగా యువతకు అలవాటు అయ్యేలా చేశారని దాని పర్యవసానమే ఇలాంటి ఘటనలు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు శాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. మా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి గల ప్రభుత్వమని బాధితుల పక్షాన నిలబడడమే కాదు, ఎలాంటి సంఘటనలు జరగకుండా మహిళలకు అండగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**వైఎస్సార్సీ హయాంలో పోలీసు వ్యవస నిర్వీర్యం**

పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసింది గత వైసీపీ ప్రభుత్వం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత అన్నారు. తిరుపతి జిల్లా వడమాలపేట మండలం అలివేలు మంగాపురం ఎస్టీ కాలనీలో గత రెండు రోజుల క్రితం అత్యాచారానికి గురై హత్య కావింపబడిన మూడేళ్ల బాలిక కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర ప్రభుత్వం తరపున పది లక్షల రూపాయల నష్ట పరిహారం అందించడానికి ఆదివారం రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి అనిత విమానాశ్రయ పోర్టికోలో విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. ఆడ పిల్లల రక్షణ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. సంఘటనలు జరిగిన 24 నుంచి 48 గంటల లోపు నిందితులను సరైన ఆధారాలతో పట్టుకుని రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. అంతేకాకుండా అలాంటి వారికి త్వరితగతిన శిక్షలు పడడానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు, ఫోక్సో యాక్టు అమల్లో ఉన్నాయన్నారు. ప్రత్యేక కోర్టు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి హై కోర్టును కోరినట్టు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో చిన్న పిల్లలు కూడా గంజాయి వ్యసనానికి బానిసలు అయ్యారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత గంజాయిని పూర్తిగా నియంత్రించగలిగామన్నారు. మహిళల రక్షణ శాంతిభద్రతల విషయంలో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు చేపడుతున్న విధానం ప్రజారంజకంగా ఉందన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా దిశ యాప్ ఎక్కుడుంది అంటూ విలేకరులనే ప్రశ్నించారు. దిశ యాప్ గతంలో ఫ్రెంట్ లైన్ అనే పేరుతో ఉండేదని ఆ యాప్‌ని దిశ యాప్‌గా వైసీపీ ప్రభుత్వం మార్పు చేసిందన్నారు.

## భూసేకరణకు కన్సల్టెన్సీ

>> సూచిస్తుంది. భూమి సేకరించాలంటే ఎంత ఖర్చవుతుంది? భూ సమీకరణ విధానాన్ని అనుసరిస్తే రైతులకు తిరిగి ప్లాట్లు ఇవ్వాలి కాబట్టి ఎంత భూమి తీసుకోవాలి? ఈ రెండు విధానాల్లోని సానుకూలప్రతికూలాంశా లేంటన్న విషయాన్ని అధ్యయనంచేసి కన్సల్టెన్సీ సంస్థ సిఫారసులు చేస్తుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 951641
2nd Prize Rs.7000/- 42686
3rd Prize Rs.3500/-
10096 21528 45898 57334 60358
70964 75940 83968 96998 98113
4th Prize Rs.200/-
0374 1579 4131 4505 5730
5822 6762 7533 7775 9658
5th Prize Rs.100/-
2607 3677 4127 4687 5918
7848 8722 9178 9476 9649
6th Prize Rs.50/-
0097 1522 3294 4735 7124 9153
0351 1558 3314 4964 7125 9193
0359 1623 3459 5030 7127 9351
0378 1645 3487 5320 7232 9369
0383 1707 3543 5434 7317 9371
0454 1836 3563 5562 7383 9390
0804 2069 3621 5729 7409 9394
0844 2110 3642 5804 7565 9418
0879 2410 3753 5975 7612 9475
0880 2452 3785 6143 8198 9596
0895 2561 3794 6254 8580 9623
0898 2650 3938 6509 8627 9626
0969 2802 3954 6511 8736 9681
1034 2857 4094 6780 8846 9878
1335 2987 4276 6854 8945 9963
1386 3109 4491 6951 9007
1437 3222 4606 6963 9016

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 199652
2nd Prize Rs.7000/- 49428
3rd Prize Rs.3500/-
24138 28001 34663 44518 64282
65970 74510 80127 84664 95219
4th Prize Rs.200/-
1133 3874 5359 5476 6227
6406 6946 7705 9683 9808
5th Prize Rs.100/-
0277 0649 1128 1203 1749
1812 4470 8264 9689 9950
6th Prize Rs.50/-
0019 1658 3093 5211 7179 8627
0027 1802 3183 5304 7265 8639
0230 1831 3263 5316 7373 8696
0353 1910 3534 5340 7374 8709
0374 2052 3635 5736 7422 8819
0545 2094 3684 5795 7536 8830
0556 2109 3925 5944 7657 8884
0733 2287 3965 6130 7712 8961
1091 2365 4037 6242 7912 8998
1172 2375 4260 6374 7919 9339
1179 2414 4398 6472 8019 9415
1256 2576 4533 6945 8022 9419
1297 2630 4660 6982 8093 9648
1383 2847 4678 7082 8209 9775
1449 2876 4715 7097 8229 9877
1496 3020 5053 7113 8333
1645 3077 5209 7129 8485

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 112961
2nd Prize Rs.7000/- 24549
3rd Prize Rs.3500/-
03595 07396 32888 33399 36205
50211 65936 73729 89938 94112
4th Prize Rs.200/-
0606 2010 3204 3243 4245
5363 6133 7110 8734 9021
5th Prize Rs.100/-
0335 2162 3498 3876 4688
4714 6423 9441 9507 9935
6th Prize Rs.50/-
0024 1387 3753 5328 6718 8135
0086 1419 3809 5361 6775 8254
0110 1503 3814 5457 6807 8623
0135 1529 3842 5532 6946 8634
0154 1619 4114 5705 6959 8677
0205 1892 4173 5715 6999 8779
0248 1960 4251 5822 7018 8844
0527 2160 4502 5887 7200 9074
0539 2282 4707 6069 7250 9226
0595 2563 4792 6123 7588 9363
0814 2808 4851 6225 7707 9377
0828 2958 4873 6299 7726 9398
0947 2997 5070 6520 7745 9695
1068 3116 5074 6540 7774 9702
1080 3680 5093 6577 8026 9817
1150 3683 5183 6620 8071
1289 3735 5290 6717 8114

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 157486
2nd Prize Rs.7000/- 76485
3rd Prize Rs.3500/-
13903 15776 25307 43549 49252
56279 60832 66168 66185 90075
4th Prize Rs.200/-
0611 0738 3400 3418 3568
3842 6093 8927 9113 9517
5th Prize Rs.100/-
0878 1894 2818 3664 5473
6119 7528 7743 9100 9413
6th Prize Rs.50/-
0148 1939 3380 4958 6439 8202
0166 1964 3646 5069 6440 8211
0320 2148 3753 5142 6467 8361
0366 2177 3779 5191 6524 8493
0412 2310 3920 5479 6528 8498
0435 2374 3987 5601 6554 8589
0583 2436 3994 5629 6618 8693
0734 2480 4018 5633 6768 8807
0780 2677 4021 5663 7057 9125
0824 2797 4041 5672 7321 9390
0850 2810 4043 5718 7344 9560
0949 2913 4175 5814 7445 9631
1018 3005 4207 5917 7498 9842
1103 3028 4210 5922 7624 9855
1315 3067 4413 6135 7707 9970
1566 3097 4818 6141 7812
1575 3107 4951 6320 7919

FUTURE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 951641
2nd Prize Rs.7000/- 42686
3rd Prize Rs.3500/-
10096 21528 45898 57334 60358
70964 75940 83968 96998 98113
4th Prize Rs.200/-
0374 1579 4131 4505 5730
5822 6762 7533 7775 9658
5th Prize Rs.100/-
2607 3677 4127 4687 5918
7848 8722 9178 9476 9649
6th Prize Rs.50/-
0097 1522 3294 4735 7124 9153
0351 1558 3314 4964 7125 9193
0359 1623 3459 5030 7127 9351
0378 1645 3487 5320 7232 9369
0383 1707 3543 5434 7317 9371
0454 1836 3563 5562 7383 9390
0804 2069 3621 5729 7409 9394
0844 2110 3642 5804 7565 9418
0879 2410 3753 5975 7612 9475
0880 2452 3785 6143 8198 9596
0895 2561 3794 6254 8580 9623
0898 2650 3938 6509 8627 9626
0969 2802 3954 6511 8736 9681
1034 2857 4094 6780 8846 9878
1335 2987 4276 6854 8945 9963
1386 3109 4491 6951 9007
1437 3222 4606 6963 9016

SINGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 199652
2nd Prize Rs.7000/- 49428
3rd Prize Rs.3500/-
24138 28001 34663 44518 64282
65970 74510 80127 84664 95219
4th Prize Rs.200/-
1133 3874 5359 5476 6227
6406 6946 7705 9683 9808
5th Prize Rs.100/-
0277 0649 1128 1203 1749
1812 4470 8264 9689 9950
6th Prize Rs.50/-
0019 1658 3093 5211 7179 8627
0027 1802 3183 5304 7265 8639
0230 1831 3263 5316 7373 8696
0353 1910 3534 5340 7374 8709
0374 2052 3635 5736 7422 8819
0545 2094 3684 5795 7536 8830
0556 2109 3925 5944 7657 8884
0733 2287 3965 6130 7712 8961
1091 2365 4037 6242 7912 8998
1172 2375 4260 6374 7919 9339
1179 2414 4398 6472 8019 9415
1256 2576 4533 6945 8022 9419
1297 2630 4660 6982 8093 9648
1383 2847 4678 7082 8209 9775
1449 2876 4715 7097 8229 9877
1496 3020 5053 7113 8333
1645 3077 5209 7129 8485

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:18
1st Prize Rs.100000/- 926371
2nd Prize Rs.7000/- 87499
3rd Prize Rs.3500/-
05237 38122 44193 48814 55643
59654 61807 67132 72065 82507
4th Prize Rs.200/-
1195 1708 1824 3188 4636
4846 6185 6719 6782 8556
5th Prize Rs.100/-
1947 3297 3577 4824 6022
6425 6903 8098 8469 8517
6th Prize Rs.50/-
0102 1986 3723 5182 7549 8605
0278 2037 3979 5380 7656 8616
0279 2048 4049 5451 7699 8648
0340 2241 4102 5505 7734 8690
0487 2373 4174 6088 7827 8805
0597 2630 4224 6130 7866 8834
0941 2756 4282 6153 8002 8846
0958 2806 4422 6307 8031 8952
1232 2978 4453 6431 8135 9252
1371 3053 4537 6455 8248 9351
1440 3203 4571 6863 8316 9386
1536 3229 4643 6907 8381 9596
1559 3302 4736 6987 8395 9664
1640 3321 4797 7015 8487 9771
1649 3351 4877 7078 8512 9814
1883 3393 5014 7238 8516
1896 3506 5127 7290 8573

THANGAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 614989
2nd Prize Rs.7000/- 73227
3rd Prize Rs.3500/-
22046 25346 27585 34889 41079
49231 62583 80299 83241 96840
4th Prize Rs.200/-
0580 1495 1864 2433 4257
4574 5131 7103 8170 8441
5th Prize Rs.100/-
2262 2553 2910 4031 4282
5251 5852 5870 7812 8264
6th Prize Rs.50/-
0036 1380 2839 4832 7192 8847
0044 1417 3021 4882 7422 8934
0101 1501 3039 4938 7456 8946
0145 1582 3223 5025 7570 9019
0187 1604 3253 5028 7593 9057
0261 1649 3293 5148 7598 9098
0347 1700 3300 5224 7684 9192
0376 1720 3379 5466 7725 9202
0454 1780 3459 5678 7778 9253
0635 1903 3530 5719 7973 9384
0636 1965 3616 5996 8012 9406
0903 1974 3774 6012 8073 9603
1006 2329 4049 6050 8185 9606
1047 2360 4057 6695 8350 9662
1049 2547 4215 6729 8364 9897
1116 2605 4687 6871 8712
1303 2823 4692 7113 8776

ABBLE SERIES Dr No:18
1st Prize Rs.100000/- 738718
2nd Prize Rs.7000/- 82446
3rd Prize Rs.3500/-
15696 25672 28993 29545 41795
47822 51299 75392 80005 83428
4th Prize Rs.200/-
2497 3691 4163 4816 6804
8852 8965 9203 9411 9717
5th Prize Rs.100/-
3198 3899 4397 4452 4508
5835 7503 7660 8981 9949
6th Prize Rs.50/-
0003 1322 3062 4573 6828 8300
0050 1638 3077 4619 6985 8368
0073 1694 3205 4720 7043 8674
0198 1945 3290 4991 7103 8740
0286 1948 3363 5204 7138 8901
0354 2035 3489 5277 7147 9048
0461 2070 3495 5637 7401 9191
0480 2225 3605 5802 7439 9237
0581 2368 3624 5981 7449 9470
0637 2381 3675 6077 7547 9673
0787 2384 3988 6101 7624 9675
1044 2480 4053 6149 7677 9764
1127 2623 4262 6176 7776 9839
1154 2670 4270 6345 7817 9944
1257 2769 4277 6458 7866 9968
1272 2959 4438 6489 8038
1294 3032 4455 6572 8041

NALLANERAM SERIES Dr No:18
1st Prize Rs.100000/- 274147
2nd Prize Rs.7000/- 16175
3rd Prize Rs.3500/-
08670 09110 25415 49609 71524
77920 82150 83273 86307 87723
4th Prize Rs.200/-
1803 2739 4314 4481 4689
6488 7670 7810 7842 9871
5th Prize Rs.100/-
0397 0747 0813 0914 1395
3360 4476 7133 7696 9780
6th Prize Rs.50/-
0232 2149 3247 5742 7137 8681
0392 2194 3252 5773 7203 8682
0421 2290 3326 5817 7337 9123
0630 2296 3418 5821 7462 9151
0844 2346 3499 5852 7481 9204
0919 2449 3546 6010 7530 9215
1039 2499 3622 6120 7534 9223
1144 2502 3831 6344 7685 9247
1254 2558 4296 6407 7757 9388
1339 2837 4369 6520 7800 9608
1711 2889 4455 6533 7846 9631
1797 2919 4524 6697 7875 9717
1807 2938 4623 6821 8275 9799
1896 2968 4664 6927 8457 9856
1936 2998 4849 6973 8532 9946
2073 3067 4854 6988 8556
2107 3095 5545 6996 8623

KUIL SERIES Dr No:18
1st Prize Rs.100000/- 112961
2nd Prize Rs.7000/- 24549
3rd Prize Rs.3500/-
03595 07396 32888 33399 36205
50211 65936 73729 89938 94112
4th Prize Rs.200/-
0606 2010 3204 3243 4245
5363 6133 7110 8734 9021
5th Prize Rs.100/-
0335 2162 3498 3876 4688
4714 6423 9441 9507 9935
6th Prize Rs.50/-
0024 1387 3753 5328 6718 8135
0086 1419 3809 5361 6775 8254
0110 1503 3814 5457 6807 8623
0135 1529 3842 5532 6946 8634
0154 1619 4114 5705 6959 8677
0205 1892 4173 5715 6999 8779
0248 1960 4251 5822 7018 8844
0527 2160 4502 5887 7200 9074
0539 2282 4707 6069 7250 9226
0595 2563 4792 6123 7588 9363
0814 2808 4851 6225 7707 9377
0828 2958 4873 6299 7726 9398
0947 2997 5070 6520 7745 9695
1068 3116 5074 6540 7774 9702
1080 3680 5093 6577 8026 9817
1150 3683 5183 6620 8071
1289 3735 5290 6717 8114

ROSA SERIES Dr No:18
1st Prize Rs.100000/- 157486
2nd Prize Rs.7000/- 76485
3rd Prize Rs.3500/-
13903 15776 25307 43549 49252
56279 60832 66168 66185 90075
4th Prize Rs.200/-
0611 0738 3400 3418 3568
3842 6093 8927 9113 9517
5th Prize Rs.100/-
0878 1894 2818 3664 5473
6119 7528 7743 9100 9413
6th Prize Rs.50/-
0148 1939 3380 4958 6439 8202
0166 1964 3646 5069 6440 8211
0320 2148 3753 5142 6467 8361
0366 2177 3779 5191 6524 8493
0412 2310 3920 5479 6528 8498
0435 2374 3987 5601 6554 8589
0583 2436 3994 5629 6618 8693
0734 2480 4018 5633 6768 8807
0780 2677 4021 5663 7057 9125
0824 2797 4041 5672 7321 9390
0850 2810 4043 5718 7344 9560
0949 2913 4175 5814 7445 9631
1018 3005 4207 5917 7498 9842
1103 3028 4210 5922 7624 9855
1315 3067 4413 6135 7707 9970
1566 3097 4818 6141 7812
1575 3107 4951 6320 7919

# ఇదే మా నినాదం

>> రిని ఆరు లైన్లుగా రూపొందిస్తామని, కళింగపట్నం-పార్వతీపురం రోడ్డు, అలాగే బత్తిలి-అలికాం రోడ్డు జాతీయ రహదారుల సంస్థ పరిధిలోకి వెళ్లేలా ప్రయత్నాస్తామని అన్నారు డోల-పోలాకి-నౌపడ రోడ్డు అభివృద్ధికి జాతీయ రహదారి సంస్థకు నిధులు అడిగామని, శ్రీకాకుళం నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన కూడా చేశామని అన్నారు. ప్రసాదం అనే కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో అరసవిల్లి, శ్రీకూర్మం దేవాలయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధ దేవాలయానికి ప్రసాదం పథకం ద్వారా నిధులు తెస్తామని టెంపుల్ సర్క్యూట్ టూరిజం అభివృద్ధి చేయాలి. కోడి రామ్మూర్తి స్టేడియం త్వరగా పూర్తి చేస్తాం. పాత్రునివలసలో 33 ఎకరాల్లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాం. ఖేలో ఇండియా పథకంలో ప్రతిపాదనలు పూర్తి చేశాం. నాలుగు ప్రత్యేక సింథటిక్ స్పోర్ట్స్ మైదానాలు నిర్మిస్తున్నాం. మన జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి సహాయాన్ని కోరాము. జిల్లాలో క్రీడాభివృద్ధికి ఆమె సమయాన్ని వెచ్చిస్తామన్నారు. అంతకు ముందు శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం చుట్టూరింగ్ రోడ్డు ప్రతిపాదన సిద్ధమవుతుందని చెప్పారు. ఆముదాలవలస-శ్రీకాకుళం రోడ్డు నిర్మాణం కోసం ఇటీవల రూ.5.5 కోట్లు విడుదల చేశామని, ఇంకా రూ.10 కోట్లు విడుదల చేస్తామని, రోడ్డు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు. కోడి రామ్మూర్తి స్టేడియం, కరకట్టలు, వమరవెల్లి లిఫ్ట్ ఇరిగేషన్, జిల్లా కేంద్రంలోని ప్రధాన ముఖ ద్వారాలు, ప్రధాన కూడళ్లు, అరసవిల్లి, శ్రీకూర్మం దేవాలయాల అభివృద్ధిని వచ్చే రెండేళ్లలో పూర్తి చేసి చూపిస్తామని చెప్పారు.

# భవిష్యత్తు డోలాయమానం!

>> వచ్చిన నిధులతో వర్సిటీ అధికారులు తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు సర్దుబాటు చేసేవారు. గత వైఎస్సార్సీ పాలనలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు అధికమయ్యాయి. నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వర్సిటీలో సమ్మె చేపట్టారు. ఓసారి ఆర్నెల్ల వేతనాలకు, మరోమారు ఏడాది కాలం వేతనాలకు తాత్కాలిక ఉద్యోగులు విధులు నిర్వహిస్తూనే సమ్మెను కొనసాగించారు. కాగా వేతనాలు అందక సుమారు ముప్పై మంది ఉద్యోగులు సెలవుపెట్టారు. ఈ నేపథ్యంలో మరలా సిఎం చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టగానే ఇచ్చిన హామీ మేరకు తాత్కాలిక ఉద్యోగులకు 2.86కోట్లమేర నిధులను వేతనాల రూపంలో మంజూరు చేశారు. అయితే వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల సమస్యపై ఉన్నతాధికారులు నియమించిన కమిటీ ఇక్కడ పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య చూసి ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కర్నూలు ఉర్దూ యూనివర్సిటీ విసి ఆచార్య షావలిఖాన్, తిరుపతి ఎస్వీయు మాజీ డిఆర్ వరదరాజులు శనివారం వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి వర్సిటీ ఉపకుల పతి ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్‌లతో చర్చించారు. కాగా వర్సిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సంబంధించి ప్రభుత్వం గతంలోనే కేవలం 28మందికి మాత్రమే అనుమతులు ఇచ్చిందనే విషయం వెలుగుచూసింది.

అయితే ప్రస్తుతం 224మంది పనిచేస్తున్న నేపథ్యంలో వీరిలో ఇంకా ఎంతమంది ఉద్యోగులు వర్సిటీకి అవసరం అనే అంశంపై కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందించనుంది. ఈ నేపథ్యంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఎంత మందిని కొనసాగిస్తారనే ఉత్కంఠత నెలకొంది. అయితే ముమ్ముందు రాష్ట్ర ప్రభుత్వం ద్రవిడ వర్సిటీకి అనుగుణంగా ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుతో పాటు వెటర్నరీ, అగ్రికల్చర్ కోర్సులు ప్రారంభించే అవకాశాలు మెండుగా ఉండడంతో పాటు వర్సిటీకి అనుబంధంగా కొన్ని కళాశాలలను గుర్తించనున్న నేపథ్యంలో మిగతా తాత్కాలిక ఉద్యోగులకు కూడా అక్కడే అవకాశం ఉంటుందని ఈనేపథ్యంలో ప్రభుత్వం తమను కూడా యధావిధిగా కొనసాగించి న్యాయం చేస్తుందని తాత్కాలిక ఉద్యోగులు భావిస్తున్నారు.

# అధికారులు!

>> సన్నిహితంగా ఉండి, వారు చెప్పినట్లు చేసి, లీజుదారులు క్వారీల యజమానులను ఇబ్బందులకు గురిచేసిన అధికారులు ఉన్నట్లు శాఖ పరమైన విచారణలో ప్రభుత్వం గుర్తించింది. ఇప్పుడు వీరినీ సెలవులో పంపాలని భావిస్తున్నారు. రెండోవిడత పంపేవారిలో కొందరు అసిస్టెంట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ జియాలజిస్టులు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్లు ఎక్కువగా గనులశాలఖ సర్వేయర్లు ఉంటారంటున్నారు. గతంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో పనిచేసిన ఏడి ఒకరు అప్పటి అధికార పార్టీనేతలకు పూర్తి స్థాయిలో సహకరించినట్లు ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఆయన ఉమ్మడిగుంటూరు జిల్లాలో ఏడీగాఉన్నారు. ఆయన్ను సెలవుపై పంపుతారని సమాచారం. గతం ప్రభుత్వంలోని గనుల మంత్రి కోటరీలో వ్యక్తిగా పేరున్న ఓ కీలక అధికారిపై చర్యలు తీసుకోవాలని ఒత్తిళ్లు ఉన్నట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

తేది : 04-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
తదియ రా.11.25
అనూరాధ, ఉ.8.03
వర్జ్యం మ.2.03-3.45
దు.మ.12.22-1.08 2) మ.2.40-3.26
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.3.50-4.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**వృషభం :** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి.

**మిథునం:** రుణవత్తిడులు ఎదురై చికాకులు పెడతాయి, కొంతవరకు తీరుస్తారు. సన్నిహితుల కలయిక.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి ధనలాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కన్య :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

**తుల :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును.

**వృశ్చికం:** రుణవత్తిడుల నుండి బయటపడతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో కాస్త మెలకువ అవసరం. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఉద్యోగాలలో స్థానమార్పులు పొందుతారు. శ్రమానంతరం ఫలితం దక్కుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. అనుకోని అవకాశాలు పొందుతారు.

**మీనం :** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# బిసి విద్యార్థి మృతిపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

**విజయవాడ, నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం బీసీ హాస్టల్ విద్యార్థి ఆకస్మిక మృతిపై రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఉస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థి మృతకి గల కారణాలను తక్షణమే అందజే యాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆమో ఒక ప్రకటన విడుదల చేశారు. విజయ నగరం పట్టణంలో ఉన్న బీసీ హాస్టల్‌లో ఏడో తరగతి చదువుతున్న శ్రీకాకుళం జిల్లా రణస్థలానికి చెందిన కొణతాల శ్యామలరావు ఎప్పటిలాగే ఆదివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తిన్నాడన్నారు. కొద్ది సేపటి తరువాత కళ్లు తిరుగుతున్నాయని తోటి విద్యార్థులతో చెప్పి కుప్పకూలిపోయాడన్నారు. ఈ విషయం హాస్టల్ సిబ్బందికి విద్యా ర్థులు తెలపగానే స్థానిక మహారాజా ఆసుపత్రికి తరలించారన్నారు. శ్యామలరావును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారన్నారు. గుండెపోటుతో మృతిచెంది ఉండొచ్చుననే అనుమా నాలు వైద్యులు వ్యక్తం చేశా రన్నారు. పోస్టుమార్టం తరువాత పూర్తి విషయాలు వెల్లడవుతాయని తెలపారు. శ్యామలరావు మృతిపై విద్యార్థి తండ్రికి హాస్టల్ సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారమిచ్చినట్లు మంత్రి తెలిపారు. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థి శ్యామలరావు మృతి బాధాకరమైన విషయమన్నారు. ఘటనపై పూర్తి స్థాయి వివరాలివ్వాలని తక్షణమే అందజేయాలని విజయనగరం జిల్లా బీసీ సంక్షేమ శాఖా ధికారులను ఆదేశించామన్నారు. విద్యార్థి కుటుం బానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# రోడ్ల మరమ్మతులకు ఎస్‌డీఎంఎఫ్ నుంచి రూ.361 కోట్లు

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి ఏపీ ప్రభుత్వం ఒక కార్యచరణతో ముందుకు వెళ్తుంది. అందులో భాగంగా భారీగా నిధులు మంజూరు చేసింది. తక్షణం పనుల ప్రారంభానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా కీలక ఉత్తర్వులు జారీ ఇచ్చారు. ఈ ఉత్తర్వుల్లో రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో దెబ్బతిన్న రహదారుల శాశ్వత పునరుద్ధరణతోపాటు జిల్లా ప్రధాన రోడ్లు, రాష్ట్ర హైవేల పనులకు ప్రభుత్వం రూ.360.76 కోట్లు మంజూరు చేసింది. రాష్ట్ర జిల్లా ప్రధాన రహదారులకు రూ.140 కోట్లు ఆర్‌అండ్‌బీ రహదారుల పునరుద్ధరణకు రూ. 220.76 కోట్ల చొప్పున రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి నుంచి మంజూరు చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోదియా శనివారం ఉత్తర్వులు జారీ ఇచ్చారు. రోడ్ల మరమ్మతులు , కంప తొలగింపునకు రూ.210 కోట్లకు పరిపాలన అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# తల్లి, కూతుళ్లపై దాడి.. నగలు, నగదు చోరీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 3, ప్రభాతవార్త:** తల్లి కూతుళ్ళపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి బంగారు వెండి నగలతో పాటు నగదు దోచుకుపోయిన ఘటన మండలంలోని, సాగిపాడులో జరిగింది. గోపాలపురం ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ప్రకా రం శనివారం రాత్రి సాగిపాడు గ్రామానికి చెందిన బమిడిపాటి శ్రీనివాస్ తన కుమార్తె సాయి సుప్రజాను హైదరాబాద్ బస్ ఎక్కించేందుకు కొయ్యలగూడెం తీసుకెళ్ళాడు. ఆ సమయంలో తన భార్య శారద, ఆమె తల్లి సూర్యకాంతం మాత్రమే ఇంట్లో ఉన్నారు. పథకం ప్రకారం ఇదే అదునుగా భావించిన దుండగులిద్దరు ఫేస్ మాస్క్‌లు ధరిం, టోపీలు పెట్టుకుని ఆ ఇంట్లోకి చోరబడి ఆ తల్లి కూతుళ్ళిద్దరిపై దాడి చేశారు. ఇనుప రాడ్లతో వారిద్దర్ని బలంగా కొట్టారు. దీంతో తీవ్ర రక్తస్రావమై రక్తపు మడుగులో వారు కొట్టుమిట్టాడుతున్న సమయంలో బీరువాలోని 30 కాసుల బంగారు వస్తువులు, వెండి వస్తువులతో పాటు సుమారు రూ.6 లక్షల నగదును దోచుకుపోయారని ఎస్సై తెలిపారు. ఆ పరిస్థితుల్లో తీవ్రంగా దెబ్బలుతిన్న తల్లికూతుళ్ళు.. గావు కేకలు పెట్టడంతో స్థానికులు విని పరుగున వచ్చి తీవ్ర గాయాలతో ఉన్న వారిని వైద్యం అందించేందుకు రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి హుటాహుటీన వెళ్లి పరిశీలించారు. వెంటనే వేలిముద్ర నిపుణులను, పోలీస్ జాగిలాలను రప్పించి ఇంటిని, పరిసరాలను పరిశీలించారు. బాధితురాలు శ్రీనివాస్ భార్య శారద ఇచ్చిన ఫిర్యాదుపై దేవరపల్లి సిఐ నాయక్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్ వెల్లడించారు. కేసు దర్యాప్తుకు దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం కూ డా సహకరించారు. ఈ ఘటనతో ప్రశాంతంగా ఉన్న ఈప్రాంతప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

# రూ.44లక్షల విరాళంతో ఒకరోజు అన్నప్రసాదం వితరణ

## దాతపేరున,స్వయంగా వడ్డించే అవకాశం

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి వస్తున్న భక్తులకు తిరుమల,తిరుపతిలో కలపి రోజుకు సరాసరి 2.50లక్షలమంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. లక్షలాదిమంది భక్తులకు రుచిగా,శుచిగా నాణ్యతతో కూడిన పదార్థాలతో అన్నప్రసాదాలను తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తోంది. భక్తుల రద్దీ,అన్నప్రసాదాలు స్వీకరిస్తున్న భక్తుల సంఖ్య కూడా పెరగడంతో అవసరమైన మోరకు దాతలైన భక్తుల కోరిక మేరకు అన్నప్రసాదం ట్రస్ట్‌కు ఒకరోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే.

**అన్నప్రసాద వితరణకు విరాళాల వివరాలు:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. అంతేగాక పుట్టినరోజు, వివాహవార్షికోత్సవం, ఇతరత్రా ప్రాధాన్యత రోజుల్లో దాతలైన భక్తులు తమ పేరున భక్తులకు అన్నప్రసాద వితరణ చేసే అవకాశం కల్పించారు. ఇందుకు ఒకరోజు పూర్తిగా 44లక్షలు రూపాయలు విరాళం అందించాల్సి ఉంటుంది. ఉదయం అల్పాహారం కోసం 10లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 17లక్షలు, రాత్రి భోజనం కోసం 17లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు. విరాళం అందించిన దాత పేరును మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు వారే స్వయంగా ఒకరోజు ఇక్కడ అన్నప్రసాద వితరణ చేయొచ్చు. తిరుమలకొండకు వచ్చిన భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయ పాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు.



**తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. తిరుపతిలో గోవింద రాజస్వామి ఆలయం, శ్రీనివాసం వసతిసముదాయం, విష్ణునివాసం కాంప్లెక్స్‌లు,రుయా ఆస్పత్రి, స్విమ్స్, ప్రసూతి ఆస్పత్రి,బర్డ్, ఎస్వీయూ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

# నెల్లూరు జిల్లా సమీక్షా సమావేశంలో అలిగి వెళ్లిపోయిన ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు అర్బన్, నవంబరు 3, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా రివ్యూ మీటింగ్‌లో నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఘోర అవమానం జరిగింది. అధికారుల తప్పిదంతో ఖంగుతిన్న మంత్రులు, జిల్లా పరిషత్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్‌లో హోస్ట్‌గా వ్యవహరించిన నెల్లూరు రూరల్ ఆర్డివో మంత్రులకు స్వాగతం పలికే కార్యక్రమంలో భాగంగా బొక్కేలు సమర్పించి వేమిరెడ్డి పేరును విస్మరించడంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్టేజి మీద నుండి అలిగి వెళ్లిపోవడం జరిగింది. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సముదాయించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రిపొంగూరు నారాయణ స్టేజి మీద నుండి స్వయంగా వెళ్లినా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మంత్రులను పట్టించుకోకుండా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి బయటకు వెళ్లిపోయారు.



ఆదివారం జరిగిన నెల్లూరుజిల్లా సమీక్షా సమావేశం నుంచి అలిగి వెళ్లిపోతున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సముదాయిస్తున్న మంత్రి రామనారాయణ రెడ్డి

# డిసెంబరు 16న రైల్వే పెన్షన్ అదాలత్

## పెన్షనర్లు రేపటిలోగా వినతులు సమర్పించాలి

**గుంతకల్లు రైల్వే,నవంబరు 3,ప్రభాతవార్త:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకై డిసెంబరు 16న రైల్వే పెన్షన్ అదాలత్-2024ను నిర్వహిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్,సీనియర్ డిఎఫ్ఎం పగడాల వి రామిరెడ్డి,అఖిల భారత రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్/గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి డాక్టర్ వి సుంకప్ప, కోశాధికారి డాక్టర్ జి వీరన్నలు తెలిపారు. రైల్వేలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసినవారు,వారికి రావలసిన సెటిల్‌మెంట్ బకాయిలు,పెన్షన్‌కు సంబంధించిన సమస్యలు,వైద్య చికిత్సలకై రైల్వే ఆసుపత్రులలో ఆర్ఇఎల్‌హెచ్ఎస్ పథకంలో సమస్యలున్న వారు, ఉమ్మీద్ కార్డుల సమస్యలను ఎదుర్కొంటున్న వారు, మరణించిన ఉద్యోగిపై ఆధారపడిన వారు,తమ తమ సమస్యలను నిర్ణీత దరఖాస్తులో వివరించి ఈ నెల 5లోపు సంబంధిత ఆధార పత్రాలను జతచేసి,తెలుగు రాష్ట్రాల రైల్వే జోనల్ ప్రధాన కేంద్రంలో పనిచేసిన వారు తమ దరఖాస్తులను ప్రిన్సిపల్ చీఫ్‌పర్సనల్ ఆఫీసర్,దక్షిణ మధ్య రైల్వే,సికింద్రాబాద్ వారికి అలాగే జోన్ పరిధిలోని హైదరాబాద్,సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు,గుంటూరు,నాందేడ్ పనిచేసిన వారు ఆయా డివిజన్‌ల సీనియర్ డిపిఓలకు తిరుపతిలోని సిఆర్ఎస్,గుంటుపల్లి,లాలాగూడ వర్క్‌షాప్‌లలో పనిచేసే సిబ్బంది తమ తమ వర్క్‌షాప్ పర్సనల్ ఆఫీసర్‌లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఈ దరఖాస్తులను పర్స నల్, అకౌంట్స్,ఆయా విభాగాలకు చెందిన సం బంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెక్షన్ సిబ్బంది పెన్షనర్లకు న్యాయం చేసేందుకు సమ న్వయం తో పనిచేసి న్యాయం చేసేందుకు సాయశక్తులు కృషి చేస్తామని తెలిపారు.

# టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న తెలుగు యువత ఉపాధ్యక్షుడు హాసీం బేగ్




**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్త:** జిల్లా టిడిపి కార్యాలయం లో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హాసీం బేగ్ టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, కృష్ణా జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు,ఏపీఎస్‌ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణల అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హాసీం బేగ్‌తో పాటు గొర్రెపాటి శ్రీనివాస్ చంద్,కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులు టిడిపి పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాన్ని సభ్యుల కరతాల ధ్వనుల మధ్య తీసుకున్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆటవిక..అరాచకపాలన నడుస్తోంది

## 2027లో జమిలి ఎన్నికలు వస్తే విజయం మనదే

## ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి

## రెడ్‌బుక్ చూసి మా కుక్క కూడా భయపడదు: అంబటి

## అట్టహాసంగా భూమన ప్రమాణస్వీకారం

**తిరుపతిరూరల్, నవంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అటవిక...అరాచకపాలన కొనసాగుతుందని...కూటమి అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు కాలంలో ప్రతిపక్ష పార్టీ నాయకులపై దాడులు, దౌర్జాన్యాలు ఎక్కువైపోయాయని ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా భూమన కరుణాకర్‌రెడ్డి ప్రమాణస్వీకారం అట్టహాసంగా జరిగింది. ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే వైసిపి ఆవిర్భవించిందని, జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ దిశగా అడుగులు వేసారని గుర్తు చేసారు. రాష్ట్రంలో విద్య, వైద్యం కోసం వినూత్న దిశగా జగన్మోహన్‌రెడ్డి అడుగులు వేసారని, పార్టీలకు, కులాలకు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు కాలంలో దాదాపు 130 హత్యా చారాలు, హత్యలు జరిగాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. కోట్ల మంది హిందువుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమల శ్రీవారి లడ్డులో కల్తీ జరిగిందని చెప్పడం చంద్రబాబు నాయుడు అబద్ధపు ప్రచారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తిరుపతిరూప రేఖలు మార్చిన ఘనత కూడా భూమనదే అన్నారు. రాష్ట్రంలో రాజకీయాలు భ్రష్టుపట్టాయని, చంద్ర బాబునాయుడు అమలు గాని హామీలు ఇచ్చి, మోసపూరిత హామీలతో కూటమి అధికారంలోకి వచ్చిందని యం.వి.సతీష్‌రెడ్డి దుయ్యబట్టారు. రిషికొండ పరిసర ప్రాంతంలోరూ.400కోట్ల రుపాయాలతో అద్భుత కట్టడం కట్టారని, తమకోసం కాదని, ప్రభుత్వ అవసరాల మేరకే భవనాలు నిర్మించారని విషయాన్ని చంద్రబాబు గుర్తు చేసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఓడించటానికి పులివర్తి నాని అంగబలం, ఆర్థిక బలం కలిగిన 25మంది ఏకమై సర్వశక్తులు ఒడ్డారన్నారు. జమిలి ఎన్నికలు వస్తే విజయం వైసిపిదే అని మాజీ ఎంపి విజయసాయిరెడ్డి అన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి ఎమ్మెల్యేగా, టిటిడి చైర్మెన్‌గా విస్తృతమైన సేవలు అందించారన్నారు. రెడ్‌బుక్ చూసి మా ఇంట్లో కుక్క కూడా భయపడదని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవ చేసారు. అమాయక ప్రజల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. చిన్న బిడ్డల నుండి పెద్దవారి వరకు మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే ప్రశ్నించే పవన్ కళ్యాణ్ ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ ఈవిఎం ప్రొడక్షన్స్‌తో కూటమి సర్కార్ ఏర్పడిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆడ బిడ్డలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిత్తూరు, తిరుపతి జిల్లాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకురావటానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో పార్టీ బలలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ సర్వేలతో కాలం వెల్లబుచ్చకుండా పార్టీ క్యాడర్‌ను బలపరిచేలా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపి గురుమూర్తి, మేయర్ డాక్టర్‌శిరీష, మాజీ ఎమ్మెల్యేలు కొరముట్ల శ్రీని వాసులు, బియ్యపుమధుసూదన్‌రెడ్డి, వైసిపినేత నూకతోటి రాజేష్, విజయానందరెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.



ఆదివారం ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి

## తిరుమల సమాచారం



# కొండనిండితే భక్తులకు కష్టాలే

## వరుస సెలవులతో వెంకన్న దర్శనానికి పడిగాపులు

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు,వారాంతం కలసి రావడంతో కలియుగవైకుంఠం తిరుమల కొండపై భక్తులు దర్శన కష్టాలు తప్పడంలేదు. ఆదివారం కూడా కొండపై 1.30లక్షలమంది భక్తులు ఉన్నారు. కొండ పూర్తిగా భక్తజనసంద్రంగా మారింది. గత మూడురోజులుగా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. కిలోమీటర్లు క్యూలలలో, గంటలతరబడి నిరీక్షణ తప్పడంలేదు. స్వామివారి సర్వదర్శనానికి ఆదివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 49వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.



# ప్రజలు సంతోషంగా ఉండాలి

## మంత్రి నాదెండ్ల మనోహర్

**తిరుమల,నవంబరు 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాష్ట్రమంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిచెందేలా శ్రీవారి ఆశీస్సులివ్వమని వేడుకున్నానన్నారు. కటుంబంతో కలసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# కపిలేశ్వర ఆలయంలో వేదోక్తంగా గణపతిహోమం

**తిరుమల,నవంబరు 3 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వేదోక్తంగా గణపతిహోమం ప్రారంభమైంది. కార్తీకమాసంతో ఆలయంలో నెలరోజులపాటు హోమమహోత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన యాగశాలలో వినాయకస్వామి ప్రతిమకు విశేష అలంకరణలు చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అర్చక బృందం పూజ,జపం, గణపతిహోమం, లఘుపూర్ణాహుతి, నివేదన నిర్వహించారు. వినాయకునికి ప్రీతికరమైన కుడుములు, నెయ్యి అన్నం, అటుకులు, బెల్లం, అరటిపండ్లు తది తర అష్టద్రవ్యాలతో హోమం చేపట్టారు. 16 నామాలతో గణపతిని స్తుతించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఒ దేవంద్రబాబు, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



ఆలయంలో లడ్డు తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఇఓ బాపిరెడ్డి

# శ్రీకాళహస్తీశ్వరాలయం ఇఒగా బాధ్యతలు స్వీకరించిన బాపిరెడ్డి

## ప్రసాదాల తయారీ కేంద్రం పరిశీలన

**శ్రీకాళహస్తి, నవంబరు 3 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం ఆలయ కార్యనిర్వహాణాధికారిగా రెవెన్యూశాఖకు చెందిన టి.బాపిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు బాధ్యతలు అప్పగించే కార్యక్రమాలను తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి అప్పగించారు. ఆదివారం ఉదయం కుటుంబసభ్యులతో వచ్చిన ఆయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో దర్శనం చేసుకున్న ఆయనకు గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించిన స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. **నిత్యాన్నదాన పథకంలో భోజనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇఓగా బాధ్యతలు స్వీకరించిన పాపిరెడ్డి దంపతులు మొదట కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించినట్లు సంతకాలు చేసారు. ఆయనకు వేదపండితులు సాదరంగా ఆశీర్వదించారు. కార్యాలయంలో స్వామి అమ్మవార్ల చిత్రపటాలకు పూజలు జరిపారు. ఆలయ కార్యాలయ ఉద్యోగులు ఇఓకు స్వాగతం పలికారు. ఆయనను దుశ్శాలువలతో ముంచెత్తారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన మధ్యాహ్నం సామాన్యభక్తుల వలె నిత్యాన్నదాన పథకంలో భోజనం చేసారు. తరువాత భోజనం తయారి కేంద్రాన్ని పరిశీలించారు. పోటు సిబ్బందికి నాణ్యతలో రాజీ పడవద్దని భక్తులకు మంచి భోజనం అందించాలని సూచించారు. దిట్టం చాలకుంటే తనతో సంప్రదించాలని సూచించారు. భక్తి శ్రద్ధలతో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల ఆకలి తీర్చుటకు ఎందరో భక్తులు విరాళాలను అందిస్తున్నారు. వారి పెట్టుబడితో నిర్వహిస్తున్న పథకంలో నాణ్యమైన భోజనం అందించాలని ఇఓ బాపిరెడ్డి సూచిం చారు. ఆలయానికి సంబంధించిన పలు అంశాలను డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి వివరించారు. సిబ్బంది ఎఇఓలు లోకేశ్‌రెడ్డి, సతీష్‌మాలిక్, నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడులు ఆలయ పరిపాలన గురించి క్లుప్తంగా ఇఓకు వివరించారు.

వార్త

ఇతరులలో మంచిని చూడకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.

-మహాత్మాగాంధీ

# బంగ్లా ధోరణి సబబేనా?

ఒకప్పుడు భారత్ సాయంతో స్వేచ్ఛను సాధించుకున్న దేశం. భారత్ మద్దతుతో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందిన దేశం ఇప్పుడు భారత్‌పైనే కాలు దువ్వుతోంది. హిందూ మైనార్టీలకు అక్కడ రక్షణ కరవవుతోంది. బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం రద్దయిన తర్వాత ఏర్పడిన నోబెల్ శాంతిపురస్కారగ్రహీత మహ్మద్‌యూనస్ తాత్కాలిక ప్రభుత్వం పాలనను గాడిలో పెట్టాల్సిందిపోయి భారత్ నుంచివెళ్లి అక్కడ స్థిరపడిన హిందూ మైనార్టీవర్గాలపైనే దాడులకు ఉపక్రమించింది. అంతేకాకుండా హిందూ ధర్మప్రచారకర్త అయిన చిన్మయ కృష్ణ బ్రహ్మచారిపై దేశద్రోహం కేసు నమోదు చేసి ఉద్రిక్తతలను మరింతపెంచింది. ఆయన చేసిన నేరం ఏమిటంటే దేశంలో హిందూ మైనార్టీల హక్కుల పరిరక్షణకు తన వాణి వినిపించడం, మైనార్టీలపై జరుగుతున్న దాడులకు తీవ్ర నిరసన తెలియజేయడమే. హిందూ మైనార్టీలు అత్యధికంగా ఉన్నప్రాంతాల్లో ఇప్పటికీ దాడులుజరుగుతూనే ఉన్నాయి. తాత్కాలిక ప్రభుత్వ మద్దతుదారులు విధ్వంసాలకు పాల్పడుతున్నప్పటికీ ఈనోబెల్ గ్రహీత నోరుమెదపడంలేదు. సరికదా మరింతగా కేసులునమోదు అయ్యేందుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లుగా ఉంది. చిన్మయతోపాటు ఇప్పుడు అక్కడ మరో 18 మందిపై దేశద్రోహం కేసులు నమోదుచేసింది బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం. ఇది వ్యూహాత్మకంగా మైనార్టీల అణచివేత అని, బంగ్లాదేశ్ ముస్లింలు అక్కడ మైనార్టీలపై యుద్ధం ప్రకటించారని సోషల్‌మీడియా కోడై కూస్తున్నా యూనస్ సర్కారుకు ఇవేమీ పట్టనట్లుగా ఉంది. బంగ్లాప్రభుత్వవైఖరిని నెటిజన్లు తీవ్రంగా దుయ్యబడుతున్నారు. కేవలం మైనార్టీ హక్కుల పరిరక్షణకు కృషి చేసిందుకే దేశద్రోహం కేసులు నమోదుచేస్తారా ఇదేనా నోబెల్‌గ్రహీత పాలన విధానం అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. అయినా కూడా ఇప్పటివరకూ తాత్కాలిక చీఫ్‌నుంచి స్పష్టమైన వివరణ రాలేదు సరికదా స్పందన కూడా లేదు. దీన్ని బట్టిచూస్తుంటే పక్కా వ్యూహంప్రకారమే బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని స్పష్టం అవుతోంది. హిందువు, బౌద్ధులు, క్రైస్తవులు ఇతర మైనార్టీలకు చెందిన ఆస్తులపైనే దాడులు జరుగుతున్నాయి. వారి ఆస్తులను ఆక్రమించుకుంటున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. బంగ్లాదేశ్ హిందూ సొసైటీ మొత్తంగా ఈ దాడులను ఖండించింది. ప్రస్తుత తాత్కాలిక చీఫ్ విప్లవ ఇస్లామిస్టుల చేతిలో పావుగా ఉన్నాడని బంగ్లాదేశ్‌లో శతాబ్దాలుగా జీవిస్తున్న హిందువులనే టార్గెట్‌గా చేసుకుని జరుగుతున్న దాడులు పాలకుల వైఖరిని స్పష్టంచేస్తున్నాయని మైనార్టీలు గొంతెత్తి నిరసన తెలుపుతున్నా అక్కడ వినిపించుకునే వారే లేరు. కొందరు మైనార్టీలు వలసలు పోతుంటే మరికొందరు ఇతర మైనార్టీవర్గాలను కూడగట్టుకుని ప్రతిఘటనకు దిగుతున్నారు. అలాంటి వారినే ఇప్పుడు యూనస్ మద్దతుదారులు టార్గెట్‌చేసారు. ఎన్నికలు జరుగుతున్న అగ్రరాజ్యం అమెరికా కూడా బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించింది వెంటనే కట్టడిచేయకపోతే భవిష్యత్తులో ఎంతో ప్రమాదం ఉంటుందని కూడా హెచ్చరించింది. దేశంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడిచినా మైనార్టీ వర్గాలపై దాడులు కట్టడి కాలేదు ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవనే తెలుస్తోంది. కొన్ని పార్టీలు ఈ దాడులపై వ్యాఖ్యలుచేసేందుకు కూడా ఇష్టంగా లేవు. దేశవిదేశాల్లోని మైనార్టీలు కూడా బంగ్లాదేశ్‌లో జరుగుతున్న అరాచకాలపై ఆదేశ పాలకుల దృష్టికి తెచ్చి బంగ్లాపై ఒత్తిడి పెంచే ప్రణాళికలు అమలుచేస్తున్నా భారత్‌నుంచి మాత్రం సరైన స్పందన లేదనిపిస్తోంది. ఓపక్క లూటీలు, దోపిడీలు, దౌర్జన్యాలు ఎక్కువయిపోయినా కూడా అక్కడి మైనార్టీలే స్వీయరక్షణకు దిగి తమను తాము రక్షించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. వేలాదిగా దాడులు దోపిడీలు స్వేచ్ఛగా సాగిపోతున్నాయి. ఇదంతా విప్లవ ఇస్లామిస్టువాదులేనని, వీరికి విదేశీ శక్తులు కూడా తోడువుతున్నాయన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. హసీనా ప్రభుత్వాన్ని కూల్చేందుకు విదేశీ శక్తులు కూడా కుట్రలు చేసాయన్న ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. కేవలం రెండునెలల్లోనే 600కిపైగా మరణాలు నమోదయ్యాయి. ఈ దాడులు అల్లర్లపై సమగ్ర దర్యాప్తుచేయాలని ఐక్యరాజ్యసమితి ఆదేశాలు జారీచేసినా ఇప్పటికీ అమలుకు రాలేదంటే బంగ్లా ప్రభుత్వ వైఖరి ఏమిటో అందరికీ అర్థం అయింది. అందువల్లనే ఇప్పుడు మొత్తం మైనార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి తమను తాము రక్షించుకునే బాటపట్టారు. దీనికితోడు భారత్‌ప్రభుత్వం వీసాల జారీని కూడా తగ్గిస్తూ వచ్చి చివరకు పూర్తిగా నిలిపివేసింది. భద్రతకోసం భారత్‌కు వెళ్లిపోవాలని అనుకున్నా ఇప్పుడు వీసాల నిలిపివేతతో అదికూడా సాధ్యంకావడంలేదు. ఇప్పుడు బంగ్లాలో కొనసాగుతున్న హింసప్రత్యేకించి హిందూ మైనార్టీలపై చేస్తున్న దాడులు ఆకృత్యాలు అంతం కావాలంటే ప్రభుత్వ మార్పిడి జరగాల్సిందే. సర్వమత సమానత్వంతో ఉన్న ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టకపోతే బంగ్లాదేశ్ వంటి మరికొన్ని దేశాలు హిందూ మైనార్టీలపై మరిన్ని దాడులకు ఉపక్రమించే ముప్పు ఉంది. ప్రస్తుతం బంగ్లాలో జరుగుతున్న దాడులు హింసపై భారత ప్రభుత్వం మౌనం వీడాల్సిన సమయం వచ్చింది. అణిచివేతకు గురవుతున్న హిందువులకు బాసటగా నిలవాలి. సాక్షాత్తూ అగ్రరాజ్యమే బహిరంగ మద్దతుపలికితే హిందూ మూలాలున్న భారత దేశం మౌనం వహించడం ఎంతమాత్రం మంచిది కాదని పాలకులు తెలుసుకోవాలి. ఇదే పరిస్థితి ఇలాగే కొనసాగితే హిందూ మైనార్టీ నేతలపై మరిన్ని దేశద్రోహం కేసులు నమోదయ్యే ప్రమాదం కూడా లేకపోలేదు. బంగ్లా పాలకుల్లో మార్పురాకుంటే పాలన మార్పిడికి భారత పాలకులు ప్రణాళికలు వేయాలన్న బాధ్యతను విస్మరించకూడదు.

అంతరంగం అందంగా ఉంటే ఆచరణ అర్థవంతంగా ఉంటుంది.



గురజాడ

అణకువ లేకపోతే అందం కూడా వికారంగా, అసహ్యంగా కనిపిస్తుంది.



వి.జాన్సన్

# రోడ్డు ప్రమాదాలు తగ్గించడం ఎలా?

**రాత్రిళ్లు చీకటిలో సైకిళ్లపై ప్రయాణం చేయకూడదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్ల లో ప్రయాణం చేయువారు సీటు బెల్టులు ధరించాలి. తల్లి దండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. అతి వేగా నికి అడ్డుకట్ట వేయడానికి రహదారుల వెంబడి ఎక్కువ సంఖ్యలో స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపు రంగు చారలు ఉండేటట్లు చూడా లి. మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డు పెట్టాలి. అవసరం లేనివారికిస్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాతో పాటుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యాజమానుల పైనా జరిమా నాతో పాటుగా వారి లైసెన్సులు కూడా రద్దుచేయాలి.**

డి.జె. మోహన రావు

స్టాక్‌హోమ్ డిక్లరేషన్ ప్రకారం భారత ప్రభుత్వం 2030 నాటికి రోడ్డు మరణాలు, గాయాలను 50 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయోజనం కోసం రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ 4ఇ విధానాన్ని ప్రవేశపెట్టింది. అవి ఎడ్యుకేషన్ (రహదారి విద్య), ఇంజినీరింగ్ (రోడ్ల నిర్మాణంలో సాంకేతికత), ఎన్ఫోర్స్మెంట్ (విధానాలు అమలు చేయడం) ఎమర్జెన్సీ కేర్ (అత్యవసర సంరక్షణ). దీని ప్రకారం కేంద్ర మంత్రిత్వశాఖ వివిధ కార్య క్రమాలు చేపట్టింది. మనదేశంలో అన్నీ రహదారులు కలిపి 63.31 లక్షల కిలోమీటర్ల పొడవుతో ప్రపంచంలోనే రెండ వ అతి పెద్ద రోడ్డు వ్యవస్థగా ఉన్నది. మొత్తం రవాణా వ్యవస్థలో సరుకు రవాణాలో 71 శాతం, ప్రయాణీకుల రవాణాలో 85శాతం రోడ్డుమార్గం ద్వారానే జరుగుతు న్నాయి. జాతీయ రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా 4,61,312 రోడ్డు ప్రమాదాలలో (జాతీయ రహదారులలో 1,51,997, రాష్ట్ర రహదారులలో1,06,682 ఇతర రహదారులలో 2,05,633) 1,68,312 మంది ప్రాణాలు కోల్పోగా ( జాతీయ రహదారులపై 61,038 రాష్ట్ర రహ దారులలో 41,012 ఇతర రహదారులలో 66,441) 4,43,366మంది గాయాలపాలయ్యారు (జాతీయ రహదా రులపై 1,44,352 రాష్ట్ర రహదారులలో 1,06,485 ఇతర రహదారులలో 1,92,529). అదే 2021 సంవత్స రంలో మొత్తం4,12,432రోడ్డు ప్రమాదాలలో 1,53,972మంది మృత్యువాతపడగా 3,84,448 మంది క్షతగాత్రులయ్యారు. 2021 కంటే 2022లో పెరిగిన శాతంవరసగా 11.9శాతం, 9.4శాతం, 15.3 శాతంగా ఉంది. సగటున ప్రతీ గంటకు 53ప్రమాదాలలో 19మంది ప్రాణాలు కోల్పో తున్నారు. మొత్తం ప్రమాదాలలో 33.80 శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు వదులుతున్నారు. ఇందులో గుర్తు తెలియని వాహనాలవలనే అత్యధికంగా 30,486 (18.10 శాతం) మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక లక్ష జనాభాకు జరుగుతున్న ప్రమాదాల సంఖ్య 2021 సంవత్సరంలో 30.3ఉండగా 2022 సంవత్సరం వచ్చేసరికి ఇది 33.5కి పెరిగింది. 100 ప్రమాదాలలో ఎంత మంది చనిపోయారో తెలియచేసే సంఖ్యని రోడ్డు ప్రమాద తీవ్రత అంటారు. ఇది 2021సంవత్సరంలో 37.3శాతంగా ఉంటే 2022 సంవత్సరం వచ్చేసరికి 36.5 శాతానికి తగ్గింది. ఈ సంఖ్య అత్యధికంగా మిజోరాం (85), బీహార్ (82.4), పంజాబ్ (77.50)గా ఉంది. మధ్యప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో ఈ తీవ్రత జాతీయ సగటు 36.5 శాతం కంటే తక్కువ గానే దేశ సగటు కంటే ఎక్కువగా ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. దేశం మొత్తం మీద ఉన్న పదివేల వాహనాలకు 1970 సంవత్సరంలో 103.5మంది, 1980 సంవత్సరంలో 53.10 మంది, 1990 సంవత్సరంలో 28.20 మంది, 2000 సంవత్సరంలో 16.2 మంది, 2010 సంవత్సరంలో 10.50 మంది చనిపోగా 2020 సంవత్సరం వచ్చేసరికి 4.2 మంది మాత్రమే చనిపోయారు. చూడడానికి ఇవి తగ్గుతున్నట్టు అనిపిస్తున్నా రానురాను వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో ప్రమాదాలు, మరణాలు ఎక్కువవుతున్నాయి. 31మార్చి 2020నాటికి రిజిష్టర్ కాబడిన 32.6కోట్ల వాహనాల్లో ద్విచక్ర వాహనాలు 74.7 శాతం



కార్లు, జీప్లు, టాక్సీలు 13.4శాతం ఇతర వాహనాలు 6.9 శాతం, సరుకు రవాణా వాహనాలు 4.4 శాతం, బస్సులు 0.7 శాతంవాటాలు కలిగి ఉన్నాయి. మొత్తం రహదారుల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల వాటా కేవలం ఐదు శాతమే అయినప్పటికీ, మొత్తం ప్రమాదాలలో 56.1 శాతం ఈ రెండు రహదారుల్లో జరగడం గమనార్హం. దేశంలో 2022 లో జరిగిన ప్రమాదాలలో తమిళనాడు 18,972 (12.5 శాతం) మొదటిస్థానంలో ఉండగా, కేరళ 17,627 (11.6 శాతం) ఉత్తరప్రదేశ్ 14,900 (9.9 శాతం) మధ్యప్రదేశ్ 13860 (9.1 శాతం), కర్ణాటక 13,384 (8.8 శాతం) తరువాత నాలుగుస్థానాల్లో ఉన్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 8650 (5.7శాతం) తెలంగాణా 7505 (4.9 శాతం)తో వరుసగా ఏడు, 8స్థానాల్లో ఉన్నాయి. ప్రమాదాలకు కారణాలలో మొదటిది అతివేగం. ఇది 1,19,904 ప్రాణాలను తీసింది. మద్యం తాగి వాహనం నడపడం లేదా మాదకద్రవ్యాల వినియోగం 4,201, రాంగ్ రూట్ డ్రైవింగ్ 9,094, సిగ్నల్ జంపింగ్1,462, మొబైల్ ఫోన్ వాడకం 3,395ప్రాణాలు తీశాయి. హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, మైనర్లు డ్రైవింగ్ వంటి కారణాలతోపాటుగా గతుకులతో కూడిన రహదారులు కూడా మరో ప్రధానమైన కారణం. ఇంకా పాదాచారుల నిర్లక్ష్యం, వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, రోడ్డు నిర్మాణంలో లోపాలు, నిద్ర లేకుండా సుదీర్ఘంగా వాహనాలను నడపడం, కాలం చెల్లిన భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం, అర్ధ రాత్రి తరువాత కూడా వాహనాలు నడపడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, వయస్సు మళ్లిన వారుడ్రైవింగ్ చేయడం, నో పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలపడంతో పాటుగా స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపుచారలు గుర్తించకపోవడం, మలుపుల దగ్గర సైన్‌బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వంటివి కూడా ఇతరకారణాలు. ప్రమాదాలలో కుటుంబ యజమాని మృత్యువాత పడితే ఆ కుటుంబాలు వీధిన పడతారు. నైపుణ్యంగల వారు చనిపోతే వారి సేవలు లభించక దేశ జిడిపిపై ప్రభావం పడుతుంది. సరుకులతోవెళ్తున్న వాహనాలు ప్రమాదానికి గురైతే యజమానులు ఆర్థికంగా నష్టపోతారు. వాహనాలు పనికిరాకుండాపోతాయి. బీమా సంస్థలకు కూడా ఎంతో నష్టం వాటిల్లుతుంది. అతివేగంగా వాహనాలు నడుపరాదు, బ్లూటూత్స్, మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. రాత్రిపూట రోడ్డుపై వాహనాలు నిలుపరాదు. తెల్లవారుజామున వాహనాలు డ్రైవింగ్ చేయకూడదు. జన సమూహం ఎక్కువగా ఉన్నచోట, పాఠశాలల వద్ద నిదానంగా వెళ్లాలి. ఒకే విడతలో ఎక్కువ గంటలు ట్రక్కులు నడుపరాదు. రాత్రిళ్లు చీకటిలో సైకిళ్లపై ప్రయాణం చేయకూడదు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్లలో ప్రయాణం చేయువారు సీటు బెల్టులు ధరించాలి. తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు. అతి వేగానికి అడ్డుకట్ట వేయడానికి రహదారుల వెంబడి ఎక్కువ సంఖ్యలో స్పీడ్ గన్స్ ఏర్పాటు చేయాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. స్పీడ్ బ్రేకర్స్ మీద తెలుపు రంగు, రేడియం ఎరుపు రంగు చారలు ఉండేటట్లు చూడాలి. మలుపుల దగ్గర, ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డు పెట్టాలి. అవసరం లేనివారికిస్పోర్ట్స్ బైక్స్ నిషేధించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై జరిమానాతో పాటుగా ఐదు సంవత్సరాల వరకు కొత్తగా లైసెన్సులు జారీ చేయకూడదు. మైనర్లు పట్టుబడితే వారిపైనే కాకుండా ఆ బండి యాజమానుల పైనా జరిమానాతో పాటుగా వారి లైసెన్సులు కూడా రద్దుచేయాలి. కళాశాలలను సందర్శించి స్పోర్ట్స్ బైక్స్ కనిపిస్తే కళాశాల యాజమాన్యాల వారిపైనా కూడా చర్యలు తీసుకోవాలి. లైసెన్స్ విధానం కఠినతరం చేయాలి. ఇవి కేవలం అధికారులు ప్రభుత్వాలు చేయలేవు. ప్రజలు కూడా సహకరించాలి. ●

# డిజిటల్ అరెస్టు వలలో యువత

ముద్దం నరసింహ స్వామి

ఇటీవల కాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో కొత్తరకం ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోయాయి. విద్యావంతులు సైతం చాలా మంది మోసపోతున్నారు. తద్వారా భారీగా డబ్బును పోగొట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో మోస గాళ్లు ఎలా మోసం చేయాలి. డబ్బులు ఎలా దోచుకోవాలని కొత్తకొత్త ఎత్తులు వేస్తున్నారు. అలా మార్కెట్‌లోకి వచ్చిన వారి కొత్త మోసమే డిజిటల్ అరెస్ట్. ఎవరో ఒకరు పోలీస్ లాగానో, సీబీఐ, ఈడీ అధికారిలా నటిస్తూ మీకు మెస్సేజ్‌లు పంపిస్తారు. వారు మీకుకాల్ చేసే ముందు మీ బయోడేటా, మీపై ఆరోపణల చిట్టా, మీ బ్యాంక్ ఖాతాల గురించి ముందుగానే సమాచారాన్ని సేకరిస్తారు. ఫోన్‌కాల్ లేదా వీడియో కాల్ ద్వారా ఫోన్ చేసి డ్రగ్ కేసులోనో, మనీ లాండరింగ్ కేసులో మిమ్మల్నిడిజిటల్ అరెస్టు చేస్తున్నామని చెబుతారు. లేదంటే మీకు ఏ దేశానికో పంపించిన పార్సిల్‌లో చట్ట విరుద్ధమైన వస్తువులు దొరికాయని చెబుతారు. నేను అలాంటి పార్సిల్ ఏమీ పంపలేదని చెబితే.. ఆ పార్సిల్‌పై మీ ఆధార్, ఫోన్ నెంబర్లు ఉన్నాయని చెబుతారు. మిమ్మల్ని లైన్‌లో గంటల తరబడి ఉంచి బ్లాక్ మెయిల్ చేస్తారు. మిమ్మల్ని డిజిటల్ అరెస్టు చేశామని, రిలీజ్ చేయాలంటే, బెయిల్ కావాలంటే డబ్బు పంపించాలని చెబుతారు. అలా చేస్తే మీపై కేసు పెట్టమని చెబుతారు. ఆ వీడియోకాల్‌లో మాట్లాడే సమయంలో సదరు మోస గాడు పోలీస్ యూనిఫాంలో ఉంటాడు. వారుండే ప్లేస్‌లో పోలీస్ స్టేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ కార్యాలయం ఉంటుంది. దీంతో బాధితులు భయపడి డబ్బులు పంపిస్తుంటారు. ఇక అంతే మీడబ్బు స్వాహా అవుతుంది. చట్టంలో డిజిటల్ అరెస్ట్ అనే విధానమే లేదు. అయితే, ఈ మధ్యకాలంలో డిజిటల్ అరెస్టు కేసుల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న డిజిటల్ అరెస్టులు, ట్రెండింగ్, రోమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు అనేవి దాదాపుగా 46 శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నాయి. మయన్మార్, లావోస్, కంబోడియా దేశాల నుంచే ఎక్కువ గా ఈ మోసాలు జరుగుతున్నాయని అధికారులు చెబుతు న్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో బాధితులు ఇప్పటివరకు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో ట్రెండింగ్ కుంభకోణంలో రూ.1,420కోట్లు, ఇన్వెస్ట్‌మెంట్ పేరిట మోసాల్లోరూ.222.58 కోట్లు, డిజిటల్ అరెస్టుల్లో రూ.120.3 కోట్లు, అలాగే డేటింగ్/ రొమాన్స్ పేరిట రూ.13.23 కోట్లు పోగొట్టుకున్నారు. ఇలాంటి మో సాలు యేటా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై ఈఏడాది జనవరి నుంచి ఏప్రిల్ మధ్యే దాదా పు 7.4 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. 2023లో మొత్తం 15.56 లక్షలు, 2022లో 9.66లక్షలు, ఇక 2021లో 4.52 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. ఈ మధ్యకాలంలో డిజిటల్ అరెస్టు కేసుల సంఖ్య భారీగా పెరిగింది. ఓ బాధితుడు ఈ తరహా మోసంవల్ల దాదాపు 20లక్షల రూపాయలు నష్టపోయారు. ఆయన ఫిర్యాదుమేరకు ఈఏడాది ఆగస్టులో కొంతమంది మోసగాళ్లను బెంగళూరు పోలీసులు అరెస్టు చేశారు. బాధితుడి ఇంటి అడ్రస్ ఉన్న ఓ ప్యాకేజీలో ఎండీఎం డ్రగ్ ఉందని, దానిని పోలీసులు సీజ్ చేసి నట్లు మోసగాళ్లు చెప్పారు. ఒకవేళ దీనిని సెటిల్ చేసుకోకపోతే, చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని బాధితుడిని వాట్సాప్‌కాల్‌ద్వారా బెదిరించారు. తాజాగా హైదరాబాద్‌లో కూడా ఓ డిజిటల్ అరెస్టు జరిగింది. ఐటీ ఉద్యోగం చేస్తున్న 44 ఏళ్ల వ్యక్తి సైబర్ కేటుగాళ్లు బెదిరించి 24 గంటల పాటు డిజిటల్ అరెస్టుచేశారు. రాత్రినుంచి అతని ఫోన్‌కుమెసేజ్‌లువచ్చాయి. అవి స్పామ్ అనిఅతడు పట్టించుకోలేదు. తెల్లవారుజామున 3గంటలకు ఓ కొరియర్ ఏజెంట్, అలాగే ముంబయి పోలీసులు ఫోన్ చేస్తున్నట్లుగా అతడికి ఫోన్లు వచ్చాయి. అతడి ఆధార్‌కార్డ్ నెంబర్‌కు మనీలాండరింగ్‌తో సంబంధం ఉందన్నారు. అతడి అకౌంట్ చెక్ చేసేవరకు వాట్సాప్ వీడియో కాల్‌లో కొనసాగాలనికోరారు. అలాగే అతడిని ఇంటి నుంచి దూరంగా వచ్చి ఓలాడ్జిలో ఉండాలని చెప్పారు. సోమవారం ఉదయం బ్యాంకులు తెరిచేవరకు అక్కడే ఉండాలన్నారు. తెల్లవారుజామున 4గంటల వరకు ఈ వ్యవవహారం అలాగే కొనసాగింది. అయితే ఒక్కసారిగా కాల్‌కట్ కావడంతో బాధితుడు సైబర్‌పోలీసులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసుల అతడిని సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. బ్యాంకుమూసి ఉండటంవల్ల అతడి అకౌంట్‌లో ఉన్న డబ్బులు సేఫ్‌గా ఉన్నాయి. వీటిపై అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచిస్తున్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాలబారిన పడకుండా ఉండేందుకు 'మూడు సెప్ట్స్'అనుసరించాలని ప్రధానిమోడీ సూచించారు. 'మొదటగా ప్రశాంతంగా ఉండండి, భయపడవద్దు. వీలైతే స్క్రీన్ రికార్డ్ లేదావీడియో రికార్డ్ చేయాలి. రెండవది, ప్రభుత్వానికి చెందిన ఏదర్యాప్తు సంస్థకూడా ఆన్‌లైన్ ద్వారా బెదిరించదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. మూడవది, నేషనల్ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్‌చేయాలి. అలాగే, పోలీసులకు ఫిర్యాదు చేయాలి' అని ప్రధాని మోడీ దేశ ప్రజలకు సూచించారు. ●

# జమిలి ఎన్నికలు ఎవరికి ప్రయోజనం?

మేకిరి దామోదర్

మనదేశంలో బ్రిటిష్ నియంతృత్వ పాలన విముక్తి కోసం పోరాడి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించుకున్నాం. ఈ దేశంలో అనేక మతాలు, కులాలు, ప్రాంతాలు, నైసర్గికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, విభిన్న పరిస్థితులు, భాషలు, సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నాయి. ఇలాంటి స్థితిలోనూ భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్పదనం. అందుకే మన దేశానికి ఉపఖండం అంటారు. ఇన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్యపాలనలో బహుళ పార్టీ విధానంలో ఎనభైయేళ్లకు చేరుకుంటున్నాం. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంగా మనగలుగుతున్నాం. రాజ్యాంగం ప్రజల నుంచి వచ్చిందే. అది ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించింది. అణగారిన వర్గాలకు, జాతులకు, ప్రాంతాలకు ప్రత్యేక అవకాశాలు కల్పించింది. కానీ ఇక్కడ జరగాల్సింది ప్రభుత్వాలు చేయాల్సిన ప్రధాన కర్తవ్యం రాజ్యాంగ బద్ధ పాలన సాగించడమే. రాజ్యాంగ బద్ధంగా పాలన నిర్వహించకుండా రాజ్యాంగాన్ని మార్చాలని, ఇది విదేశీ వలస రాజ్యాంగమంటూ ఏకంగా ఎన్నికల విధానాన్ని మార్చాలని స్వార్థ నియంతృత్వ రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల ఖర్చు పెరిగిపోతుందనే సాకుతో 'జమిలి ఎన్నికలతో ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం తేవడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంది. మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక కేంద్రానికి సమర్పించగా, దాన్ని కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఆ తదనంతరం పార్లమెంటులో ఆమోదించుకొని అమలు చేయపూనుకున్నారు. ఈ జమిలీ ఎన్నికలు మనదేశానికి నష్టమని, లౌకిక విలువలు, రాజ్యాంగ మూలాలకు విఘాతం కలిగిస్తుందని రాజ్యాంగ బద్ధమేకాదని, అమలులో అసాధ్యమని, రాజకీయ సంక్లిష్ట సంక్షోభాలకు దారి తీస్తుందని మేధావులు, విశ్లేషకులు భావిస్తున్నారు. విదేశీ పాలకుల నియంతృత్వం తట్టుకోలేక స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం పోరాడి ప్రజాస్వామ్య పాలన ఏర్పరుచుకున్నాం. బలహీనపరచడం అప్రజాస్వామికంగా మళ్లీ స్వార్థ రాజకీయాల్లో నియంతృత్వ అధికారం బలంకోసం చేసే బలహీన ప్రయత్నమే. దీనికి వ్యతిరేకంగా ప్రజలు నిర్బంధంగా కదలాలని, కేంద్రప్రభుత్వ పాలనలో గుత్తాధిపత్యం కోసం రాష్ట్రాల, స్థానిక సంస్థల స్వేచ్ఛను హరించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమే అని మేధావులుంటున్నారు. అమలులో ఎట్టి పరిస్థితుల్లో మనదేశానికి తోడ్పడదు. కావున ప్రజల విశ్వాసాలను, స్వేచ్ఛా, స్వాంత్ర్యాలను పరిరక్షించండి. నిజాయితీ చిత్తశుద్ధి దండిగా ఉంటే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల నిర్వహణ విధానంలో మేలైనమార్పులు తెచ్చి రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిన ప్రత్యేక సంస్థల్లో అధికార దుర్వినియోగాన్ని అరికట్టాలి. ఎన్నికలకు ముందు అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయని పాలకులను 'రీ కాల్' చేసేలా సవరణ తెస్తే బాగుంటుంది. ఈ దేశం ఎదుర్కొంటున్న అనేకసమస్యలను పరిష్కరించకుండాసాధ్యం కాని 'జమిలీ ఎన్నికల'ను ముందుపెట్టి ప్రజా సమస్యల నుండి దృష్టిమళ్లించే ప్రయత్నమే. మనదేశంలోని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, స్థానిక సంస్థల్లోని స్థానిక ప్రభుత్వాలలో భిన్నమైన రాజకీయ పరిస్థితులు ఉంటాయి. ప్రభుత్వాల ఏర్పాటుకు అనేక సమీకరణలు ఉంటాయి. ఏదైనా రాష్ట్రంలో రెండున్నర యేళ్లకే ప్రభుత్వం కూలిపోతే మిగిలిన రెండున్నరేళ్ల అక్కడ ఎన్నికలు నిర్వహించకుండా కేంద్రం పెత్తనం చేస్తుందా? అనే ప్రశ్న మొదలవుతుంది. అలాగే రాజ్యాంగ లౌకిక విలువలకు, మూలాలకు విఘాతం జరగబోతోంది. ఇందులో ప్రధానంగా దేశంలో ఐదేళ్లలో రెండుసార్లు ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించారు. అయితే దీనికోసం 15వ రాజ్యాంగ సవరణను కమిటీ ప్రతిపాదించింది. రాజ్యాంగ మార్పుకు లోక్‌సభలో రెండింట మూడొంతుల మెజార్టీ ఉండాలి. కానీ ఇప్పుడున్న కేంద్ర సర్కారుకు ఆ మెజార్టీ లేదు. దేశంలోని రాష్ట్రాల అసెంబ్లీలోనూ 50 శాతం మద్దతు అవసరమన్నారు. కేవలం రూ.5వేల కోట్లు ఆదా అవుతాయనే కారణంతో జమిలీ ఎన్నికలకు వెళ్లడం సరైన చర్యకాదంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌మొత్తం దాదాపు రూ.90 లక్షల కోట్లు ఉంటుంది. ఎన్నికల్లో ఓట్లు వేస్తున్నవారు 97కోట్ల మంది ఉన్నారు. ఐదేళ్లకోసారి విడతల వారీగాజరిగే ఎన్నికలకోసం దాదాపు రూ.10వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విధంగా లెక్కేస్తే ఒక్క ఓటర్ పై కేవలం రూ.20 మాత్రమే ఖర్చవుతుందని విశ్లేషిస్తున్నారు. రాజకీయ పార్టీలుచేసే ఖర్చు ప్రజలకు పునఃపంపిణీ జరుగుతుందని దీనివల్ల అనేకమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చినా దీన్ని ఖర్చుగా భావించరాదు. ఎన్నికల సంఘం విధించే మోడల్ కోడ్‌ఆఫ్ కండక్ట్ వల్ల ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఎలాంటి ఇబ్బందులు లేవు. కేవలం కొత్త పథకాల ప్రకటనలు, అమలు మాత్రమే వర్తిస్తుంది. రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ఎన్నికల ప్రక్రియను మార్చుకునేందుకు ఒక దేశం ఒకే ఎన్నిక నినాదం ముందుకు తెస్తుందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఐదేళ్లలోపు రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు కూలిపోతే, ప్రత్యేక పరిస్థితుల్లో ఖాళీ ఏర్పడితే ఏం చేస్తారనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గవర్నర్లు, స్పెషలాఫీసర్ల పాలన దేశ ప్రజలు అంగీకరించరు. ఒక దేశం, ఒకే ఎన్నికలో పలురాష్ట్రాల్లోని ఏ రాజకీయ పార్టీకి మెజార్టీరాకుంటే ప్రభుత్వాలను ఎలాఏర్పాటు చేయాలనే పరిష్కారం లేదు. ఇప్పుడున్న విధానంలోకేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు ఏం చేయాలో రాజ్యాంగంలో స్పష్టంగా రాసిఉంది. దాన్ని అమలు చేస్తేచాలు. జమిలీ ఎన్నికల నిర్వహణ అంతిమంగా నియంతృత్వానికి దారి తీస్తుందనటంలో సందేహంలేదు. ఇది దేశ ప్రజలకు, దేశ స్వేచ్ఛ, సమన్వయ, సమాఖ్యస్ఫూర్తికి ఏవిధంగా తోడ్పడదని తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వంభేషజాలు వీడిఎలాంటి చర్చలుజరపకుండానియంతృత్వ ధోరణితో అమలుచేయడం శ్రేయస్కరం కాదు. ●

# ప్రజావాక్కు



## బుడమేరుపై సమగ్ర సర్వే జరగాలి

**బుడమేరు** నుంచి విజయవాడ నగరానికి శాశ్వత పరిష్కారం దిశగా డిపిఆర్ తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే బుడమేరు వరదకు ఒక్క విజయవాడ నగరమేకాదు, బుడమేరు పరివాహక ప్రాంతంలోని పంట పొలాలు ముంపునకు గురవుతున్నాయి. అలాగే బుడమేరులోకి సాఫీగా పారవలసిన వర్షపునీటికి అనేక ఆటంకాలతో సమస్య జటిలంఅవుతాంది. ఆపైన విజయవాడ ముురుగు, రైల్వేశాఖ నిర్మాణాలతో కూడా వరద సమస్య తీవ్రం అవుతాంది. పోలవరం కాలువ ప్రభావం, కృష్ణానదిలోకి నీటి మళ్లింపుపై లోతుగా పరిశీలించాలి. అలాగే బుడమేరు వరద వృధాగా సముద్రంలోకి పోకుండా చిన్న చిన్న జలాశయాలు, చెక్‌డ్యాంల నిర్మాణానికి అవకాశాలను అధ్యయనం చేయాలి. ఇందుకు ముఖ్యమంత్రి నిపుణులతో సర్వే చేయించి సమగ్ర ప్రణాళికతో ముందుకు రావాలి. సమస్య ఒక్క విజయవాడ నగరానికే కాదు అన్నది ముఖ్యమంత్రి గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## గోతులమయంగా మారిన రోడ్లు

**హన్మకొండ** జిల్లా ఎర్రగట్టు గుట్ట నుండి అంబాల గ్రామానికి వెళ్లే రహదారి గోతులమయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాతపడుతూ ఉన్నారు. ముఖ్యంగా నాగారం క్రాస్ నుండి భారీ గోతులు ఉన్నాయి. రాత్రివేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలు ఉన్నాయి. ఈ రహదారి గుండా నిత్యం పరకాల, కమలాపూర్, భూపాల్‌పల్లి, హుజురాబాద్, కరీంనగర్, గోదావరి ఖనికి వాహనాలు ప్రయాణిస్తాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్, భూపాలపల్లిజిల్లా

## రైళ్ల సంఖ్యను పెంచాలి

**మధ్యాహ్నం** సమయంలో సికింద్రాబాద్ నుంచి కర్నూల్ వైపు చాలా తక్కువ సంఖ్యలో రైళ్లు ఉన్నాయి. కర్నూల్ నుంచి చాలా మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లుతుంటారు. మళ్లీ తమపనులు ముగించుకొని తిరుగు ప్రయాణం చేయుటకు పగటి పూట చాలా తక్కువ రైళ్లు ఉన్నాయి. ప్రజల డిమాండ్, అవసరాలకు అనుగుణంగా కర్నూల్ నుంచి సికింద్రాబాద్‌కు ఎక్కువ రైళ్లు నడుపుటకు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## జనగణనకు ఉపాధ్యాయులు మినహాయింపు

**పదేళ్లకు** ఒకసారి చేసే జనగణనను 2025 మొదటి త్రైమాసికంలో చేపట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నట్లు వార్తా కథనాలు తెలియచేస్తున్నాయి. 2021లో జరగాల్సిన జాతీయ జనగణన కోవిడ్ కారణంగా వాయిదా పడింది. సంక్షేమ పథకాల రూపకల్పన, నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జనగణన అత్యంత కీలకం. జాతీయ జనాభా లెక్కల సేకరణ బాధ్యతను సాధారణంగా ప్రభుత్వం ఉపాధ్యాయులకు అప్పగిస్తారు. ఒక్కో ఉపాధ్యాయుడు దాదాపు 500 కుటుంబాల నుంచి వివరాలు సేకరించాల్సి ఉంటుంది. ఇందుకు ఉపాధ్యాయులకు నెల రోజులు సమయం పడుతుంది. మార్చి, ఏప్రిల్ నెలల్లో విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఈ విధుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించడం ఎంతైనా అవసరం.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విద్యార్థులకు కల్తీ ఆహారం

**రాష్ట్రంలో** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో విద్యార్థులకు మెస్‌లో అసంపూర్ణ, అపరిశుభ్ర ఆహారంతో ఆకలి అనే పరిస్థితి ఘోరాతి ఘోరం. వారికి మెస్‌ఛార్జీలు చాలకపోతే సదరు ఉన్నతాధికారులకు నివేదించి బాధ్యత కచ్చితంగా వార్డెన్ గారిది. మరి వంటల్లో కూడా నిర్లక్ష్యం ఏమిటి? ఆహారం రోజు దాన్ని తనిఖీ చేస్తారు. ఎంతో శ్రమించి ర్యాంక్‌తో పెద్దక్యాంపస్‌లో సీట్ వచ్చిందని సంబరపడే తల్లిదండ్రులకు ఇదా వార్త. ఇక పిల్లలు భయపడిబయట అద్దెలు భరించి ఉండడం చాలాకష్టం.

-బొల్లోజు, మేఘనాథమ్, విజయవాడ

## విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

**ఆంధ్రప్రదేశ్** ప్రభుత్వం ఎపి ఆర్‌టిఇ అడ్మిషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా, రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబ డిన వర్గాల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందిస్తున్నారు. ఇందులో భాగంగా పేద విద్యార్థులకు ఉచిత ప్రవేశాలుకల్పించిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించడం ద్వారా విద్యాసంస్థల నిర్వహణ భారంగా మారుతుందని, ఉచిత ప్రవేశాలు సాధ్యం కాదని రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యం చేశాయి. న్యాయస్థానం ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా తీర్పు వెలువరిస్తూ ప్రభుత్వ చర్యలను ఆక్షేపించింది. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించే తల్లికి వందనం పథకాన్ని విద్యాహక్కు చట్టానికి అనుసంధానం చేయాలి. విద్యా చట్టాన్ని అమలు చేయాలి.


-అప్పన్న గొనప, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అక్రమ చొరబాటుదారులను తరిమికొడతాం

## జార్ఖండ్‌లో బిజెపి మేనిఫెస్టో విడుదలచేసిన హోంమంత్రి అమిత్‌షా



**రాంచి, నవంబరు 3:** జార్ఖండ్‌లోకి చట్టవ్యతిరేకంగా వస్తున్న చొరబాటుదారులను తరిమి కొడతామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. హేమంత్‌సోరెన్ పాలనలో అక్రమ వలసదారులు పెరుగుతున్నారని, అందువల్ల సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తంచేసారు. బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనంచేసుకోడానికి చట్టం తెస్తుందని హామీ ఇచ్చారు. అక్రమార్కులు జార్ఖండ్‌లోకి వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి పెళ్ళిళ్ల చేసుకునిభూములు ఆక్రమించుకుంటున్నారని షా ఆగ్రహం వ్యక్తంచేసారు. దీన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృతికి ఉపాధికి ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి ప్రవేశపెడతామని అయితే గిరిజనులను ఆబిల్లుకు దూరంగా ఉంచుతామన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్‌షా సంకల్ప్‌పత్ర పేరిట బిజెపి ఎన్నికల మేనిఫెస్టె విడుదలచేసారు. అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా బిజెపి సంక్షేమపథకాలు అమలు చేస్తోందని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుచేస్తున్నామనరి అన్నారు. పేపర్ లీక్‌లకు పాల్పడుతున్నవారిపై సిబిఐ, సిట్ సోదాలు నిర్వహించి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారంలో ఉన్న జార్ఖండ్‌ముక్తి మోర్చా ప్రభుత్వం చొరబాటు దారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేసారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ విఫలం అయ్యారని మండి పడ్డారు. వారికి తగిన బుద్ధిచెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించాలని కూడా కోరారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీయే, ఇండియా కూటములకు అగ్నిపరీక్షగానే ఉన్నాయి. జెఎంఎం అధినేత హేమంత్‌సోరెన్ ఆధ్వ ర్యంలోని ఇండియా కూటమితోపాటు జైరామ్ మహతో ఏర్పాటుచేసిన కూటమి బిజెపికి సవాల్ విసురుతుంటే హిందూత్వంతోపాటు జెఎంఎం నేతల అవినీతి అంశాలు ఇండియా కూటమిని కలవరపెడుతున్నాయి. జార్ఖండ్‌లో మొత్తం 81 అసెంబ్లీస్థానాలకు రెండు విడతలుగా అంటే 13,20న పోలింగ్ 23న లెక్కింపు ఫలితాలు వెల్లడి అవుతాయి. ఇక బిజెపి తన మేనిఫెస్టోలో రూ.500కే గ్యాస్ సిలిండర్; ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగావకాశాలు, మహిళలకు ప్రతినెలా 2100, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటివి చేర్చింది.

# అధ్యక్ష పదవిలోకి రాగానే ద్రవ్యోల్బణం అంతంచేస్తా



## నార్త్‌కరోలినాలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్

**న్యూయార్క్, నవంబరు 3:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికల ప్రచారం చివరిదశకు చేరుకుంది. అభ్యర్థులు డొనాల్డ్‌ట్రంప్, కమలా హ్యారిస్‌లు పోటాపోటీగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ స్వింగ్‌స్టేట్ నార్త్‌కరోలినాలోని గ్రీన్స్‌బోరోలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఎన్నికలు జరిగిన తర్వాత ప్రజల ఓట్లతో గెలిచి అధ్యక్ష పీఠం ఎక్కుతానని ట్రంప్ ధీమా వ్యక్తంచేసారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దేశంలో ద్రవ్యోల్బణాన్ని అంతంచేస్తానని, విపరీత చర్యలకు పాల్పడే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు తమ ఓటుతో హ్యారిస్‌ను ఇంటికి సాగనంపాలని ఆమె ఓటమితోనే అమెరికా రక్షణ సాధ్యమవుతుందన్నారు. తాను అధికారంలోకి వస్తే పన్నులను తగ్గిస్తానని, వేల అమెరికన్ కంపెనీలను వెనక్కితెచ్చి కార్మికుల వేతనాలను పెరిగేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. కమలా హ్యారిస్ అధికారంలోకి వస్తే అమెరికాలో అభివృద్ధి కుంటుపడుతుందని, ఆర్థిక వ్యవస్థ పతనం అవుతుందని విమర్శించారు. దానివల్ల అమెరికన్లకు కోలుకోలేని దెబ్బతగులుతుందని హెచ్చరించారు. ఈనెల 5వ తేదీ అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. పలు ప్రాంతాల్లో ముందస్తు ఓటింగ్ కూడా కొనసాగుతోంది. ఇప్పటికే 6.1 కోట్లమంది ప్రజలు ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాగా అధ్యక్ష అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. మరోవైపు జార్జియా, నార్త్‌కరోలినా ప్రాంతాల్లో హ్యారిస్ ట్రంప్‌లమధ్య గట్టి పోటీ ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. జార్జియాలో ట్రంప్‌నకు 48శాతం, హ్యారిస్‌కు 47శాతం మద్దతున్నారు. ఇక నార్త్‌కరోలినాలో హ్యారిస్‌కు 48శాతం, ట్రంప్‌నకు 47శాతం మద్దతుగా ఉన్నట్లు సర్వేలో తేలింది. 2008 ఎన్నికల్లో డెమొక్రటిక్ నుంచి అధ్యక్షరేసులో ఉన్న ఒబామాకు నార్త్‌కరోలినా మద్దతిచ్చింది. అయితే తర్వాత ఎన్నికలనుంచి రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతుగా నిలవడం గమనార్హం.

# వయనాడ్ ప్రజల్లో పోరాట పటిమ ఎక్కువ..

## అందుకే రాహుల్‌ను వెన్నంటి నిలిచారు: ఎన్నికల ప్రచారంలో ప్రియాంకగాంధీ



**వాయనాడు, నవంబరు 3:** కేరళలోని వాయనాడు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంకగాంధీ వాద్రా తన ప్రచారాన్ని ఉధృతంచేసారు. వాయనాడు ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసించారు. అదేసమయంలో బిజెపి సర్కారుపైనా తీవ్ర విమర్శలు చేసారు.

మోడీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం కాకుండా వ్యా పారవేత్తల ప్రయోజనాల కోసమే పని చేస్తోం దంటూ వ్యాఖ్యలు చేసారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ వాయ నాడు ప్రజలు అణిచివేతదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని, ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వాయనాడు అని పజాస్సి రాజా, తలక్కల్‌చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బల మైన చరిత్ర మీకు ఉందని, మీరు ఎల్ల ప్పుడూ సరైన దానికోసం పోరాడారని అణిచి వేతకు వ్యతిరేకంగా గళమెత్తారని కొనియాడారు. అదే సమయంలో బిజెపిపై విమర్శల దాడి చేసారు. తన వ్యాపార మిత్రులకోసమే మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని, దేశంలో నిరుద్యో గుల గురించి మోడీ సర్కారు ఏనాడూ ఆలో చించదని, మెరుగైన ఆరోగ్యం, విద్యకోసం ఎలాంటి కార్యాచరణ లేదన్నారు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బిజెపికి ఉండదని, ఏంచేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యమని ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తిచేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోడీ సర్కారు లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపిం చారు. అలాగే రాహుల్ గాంధీని విమర్శించడమే బిజెపి పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. కానీ వాయనాడు ప్రజలకు రాహుల్ నిరంతరం అండగానే ఉన్నారని ప్రశంసించారు.

ఈనెల 13వ తేదీ వాయనాడు పార్లమెంటు స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. కాంగ్రెస్ తరపున ప్రియాంకగాంధీ బరిలో ఉండగా బిజెపి తరపున నవ్య హరిదాస్‌పోటీలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారి ఎన్నికల బరిలోకిదిగుతున్న అంశం తెలిసిందే.



# యుపి సిఎం యోగికి బాబా సిద్ధిఖీ గతే

## ముంబై పోలీసులకు బెదరింపు సందేశం

**లక్నో, నవంబరు 3:** ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోడి ఆదిత్యనాథ్‌ను హత్య చేస్తామంటూ ముంబయి పోలీసులకు బెదరింపు సందేశం వచ్చింది. 'బాబా సిద్ధిఖీలాగే యుపి సిఎంను చంపుతాం' అంటూ దుండుగులు అందులో హెచ్చరించారు. ఆయన పది రోజుల్లో సిఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం పోలీసు కంట్రల్ రూమ్‌కు ఈ మెసేజ్ వచ్చినట్లు తెలుస్తోంది. గత నెలలో మహారాష్ట్ర ఎన్సీపి పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. బాలీవుడ్ స్టార్ సల్మాన్‌తో సన్నిహితంగా ఉన్నందుకే చంపామని నిందితులు చెప్పారు. ఆ తర్వాత నుంచి పలువురికి లారెన్స్ గ్యాంగ్ నుంచి బెదరింపులు వచ్చాయి. సిద్ధిఖీ కుమారుడు జీశాన్ కూడా హిట్‌లిస్ట్‌లో ఉన్నట్లు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవలే అతడికి కూడా బెదరింపు కాల్స్ వచ్చాయి.

**గంటల్లోనే నిందితురాలి అరెస్టు:** ఈ బెదరింపులను తీవ్రంగా పరిగణించిన ముంబై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫాతిమా ఖాన్ అనే మహిళ ఫోన్ నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బిఎస్‌సి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పూర్తి చేసిన ఆమె ఇటీవల కాలంలో తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. థానేలోని ఉల్హాస్‌నగర్‌కు చెందిన నిందితురాలి వయస్సు 24 సంవత్సరాలు. ఆమె తండ్రి టింబర్ వ్యాపారి.

# హిజాబ్‌కు వ్యతిరేకంగా అర్ధనగ్న ప్రదర్శన

**టెహ్రాన్, నవంబరు 3:** ఇరాన్‌లో మహిళల వస్త్ర ధారణపై కొనసాగుతున్న ఆంక్షలు రోజురోజుకూ తీవ్ర నిరసనలకు కారణమవుతున్నాయి. ఇరాన్‌లోని మహిళలు తప్పనిసరిగా హిజాబ్‌ధరించాలి, స్కార్ఫ్‌వేసుకోవాలి. పూర్తిగా వదులుగా ఉండే దుస్తులుమాత్రమే వేసుకోవాలి. ఇరాన్ ప్రభుత్వం విధించిన ఈ ఆంక్షలపై 2022నుంచే నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఇస్లామిక్‌డ్రెస్ కోడ్ నుంచి విముక్తి కావాలంటే అక్కడిమహిళలు నిరసన చేస్తూనే ఉన్నారు. తాజాగా ఒక మహిళ ఇరానియన్‌యూనివర్సిటీలో దుస్తులు విప్పేసి షాక్ ఇచ్చింది. ఆ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. టెహ్రాన్‌లోని ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్‌రిసెర్చిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆమె తన బట్టలను విప్పేసి కేవలం లోదుస్తులతోనే యూనివర్సిటీ ప్రాంగణంలో తిరిగింది లోదుస్తులతో కాసేపు కూర్చుని కాసేపు అటూ ఇటూ తిరిగింది. ఆ యువతిని అందరూ విచిత్రంగాచూసారు. కొందరు విడియోలుతీసి సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. కాసేపటి తర్వాత ఇరాన్ అధికారులు ఆ మహిళను అరెస్టు చేసారు. ఆమె మానసిక పరిస్థితి బాగోలేదని ఆసుపత్రికి తరలించినట్లు యూనివర్సిటీ ప్రతినిధి ప్రకటన విడుదల చేసారు.

# ఇరాన్‌ను ప్రతిఘటించేందుకు అమెరికా భారీ యుద్ధవిమానాలు రెడీ

**వాషింగ్టన్, నవంబరు 3:** అమెరికాకు చెందిన అతి పెద్ద యుద్ధవిమానాలు బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు పశ్చిమాసియాకు చేరాయి. అమెరికా సైన్యంలోని సెంట్రల్ కమాండ్ ఈ సమాచారం ధృవీకరించింది. ఇరాన్‌ను ఎదుర్కొనేందుకు తాము ఈ విమానాలను మొహరిస్తామని అగ్రరాజ్యం హెచ్చరించిన 24 గంటల్లోనే ఇవి గల్ఫ్‌ప్రాంతానికి చేరుకోవడం విశేషం. మినాటో ఎయిర్ బేస్‌లోని 5వ బాంబ్ వింగ్‌కు చెందిన బి-52



స్ట్రాటజిక్ బాంబర్లు ఇపుడే సెంట్రల్‌కమాండ్ ప్రాంతానికిచేరాయి. అని సెంట్‌కామ్ ఎక్స్‌లో పోస్టుచేసింది. బాంబర్లను ఆప్రాంతానికి పంపించామని వీటితోపాటు ఫైటర్‌జెట్లు, ట్యాంకర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిసైల్స్‌ను కూడా తరలించింది. పెంటగాన్‌ప్రతినిధి మేజర్ జనరల్ పాట్‌రైడర్ మాట్లాడుతూ ఇరాన్ దాని మద్దతున్న సంస్థలు అమెరికా సైన్యం లేదా మా దేశ ప్రయోజనాలను దెబ్బతీయాలనిప్రయత్నిస్తే అడ్డుకుని మావారిని కాపాడుకోడానికి అన్నిరకాల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమాచారం తెలిసినవెంటనే ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అగ్రరాజ్యానికి గుణ పాఠం చెపుతామని ఆదేశ సుప్రీం నేత అలీఖమేనీ హెచ్చరించారు. అణువిధానాన్ని పునఃపరిశీలన చేయాల్సి ఉంటుందని ఖమేనీ సలహాదారు కమాల్ ఖర్రాజ్ పేర్కొన్నారు. ఇరాన్‌ప్రకటన తర్వాత ఇజ్రాయెల్‌కమాండోలు లెబనాన్‌లోని పలుప్రాంతాల్లో దాడులుజరిపారు. లెబనాన్ తీరంలో ఒక హెజ్‌బొల్లా సీనియర్ కమాండెంట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడులను లెబనాన్ తీవ్రంగా పరిగణించింది. ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసింది. దీనిపై లెబనాన్ సైన్యం, ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళం సంయుక్త దర్యాప్తును ప్రారంభించాయి.

# పాక్‌లో అదుపుతప్పి లోయలో పడిన బస్సు..

## దుర్ఘటనలో ఏడుగురు మృత్యువాత

**పెషావర్, నవంబరు 3:** పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఓ బస్సు ఆకస్మాత్తుగా అదుపుతప్పి లోయలో పడిపోయిన ఘటన వాయువ్య పాకిస్థాన్‌లో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ఖైబర్ పఖ్తుంఖా ప్రావిన్స్‌లోని బునెర్ జిల్లాలో ఒక బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో అది అదుపుతప్పి లోయలో పడిపోయిందని పోలీసులు తెలిపారు. పోలీసులు, రెస్క్యూ బృందం తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మరోవైపు ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో మరో ఘటన చోటుచేసుకుంది. కొందరు గుర్తుతెలియని ముష్కరులు రెండు వేర్వేరు భద్రతా దళాల కాన్వాయ్‌లపై మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఒక అధికారిసహా 16 మంది సైనికులు గాయపడ్డారు. క్షతగాత్రులు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దక్షిణ వజీరిస్థాన్ జిల్లాలోని సర్వేకై ప్రాంతంలో భద్రతా బలగాల కాన్వాయ్‌పై ముష్కరులు దాడి చేశారని, 16 మంది భద్రతా సిబ్బంది గాయపడ్డారని పాకిస్థాన్ అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కెప్టెన్ ర్యాంక్ అధికారి కూడా ఉన్నారన్నారు. కరక్ జిల్లా నుంచి కాబూల్ ఖేల్‌లోని అణు విద్యుత్ ప్రాజెక్టు ప్రాంతానికి కాన్వాయ్ తరలిస్తుండగా, లక్కీ మార్వాట్ జిల్లాలోని దర్రా తుంగ్ చెక్‌పోస్టు సమీపంలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో ఐదుగురు జవాన్లకు గాయాలయ్యాయి.

# జమ్ముకాశ్మీర్ బిజెపి చీఫ్‌గా సత్‌శర్మ

## బిజెపి నేషనల్ కమిటీ సభ్యునిగా రవీంద్రరైనా



**శ్రీనగర్, నవంబరు 3:** ఎన్నికలు ముగిసిన వెంటనే జమ్ముకాశ్మీర్‌లో బిజెపి పార్టీ ప్రక్షాళనచేపట్టింది. ఇప్పటివరకూ రాష్ట్ర బిజెపి చీఫ్‌గా పనిచేసిన రవీంద్రరైనాను మార్చి సత్‌శర్మను కొత్త పార్టీ చీఫ్‌గా నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఈమేరకు ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత అధ్యక్షుడు రవీంద్ర రైనా స్థానంలో సత్‌శర్మనునియమించినట్లు ప్రకటించారు. ఫైర్‌బ్రాండ్ పార్టీ నాయకుడిగా పేరున్న రైనా జమ్ముకాశ్మీర్ పార్టీ చీఫ్‌గా ఆరేళ్లపాటు కొనసాగారు. రాజౌరిలోని తన సొంత నియోజకవర్గం నౌషేరానుంచి కూడా ఆయన ఓటమి పాలుకావడంతో పార్టీ తీవ్రంగా పరిగణించింది. ఈనియోజకవర్గంలో ఎన్సీ అభ్యర్థి సురిందర్ చౌదరి ఆయనపై పోటీచేసి గెలిచారు. ప్రస్తుతం రైనాను బిజెపి జ ఆతీయ కమిటీలో కార్యవర్గసభ్యునిగా నియమించారు. రాజౌరి సెక్టార్‌లో రైనా ఓటమి బిజెపికి జమ్మురీజియన్‌లో భారీ షాక్ తగిలినట్లయింది. గతంలో మొత్తం 29 స్థానాల్లోను గెలిచిన పార్టీ ఈసారి అక్కడ వెనుకబడింది. జమ్ముకాశ్మీర్ బిజెపి శాసనసభా పక్ష నేతను ఎన్నుకుంటున్న తరుణంలో రవీంద్రరైనా మార్పిడి జరగడం రాష్ట్ర బిజెపి నేతల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# శ్రీనగర్ మార్కెట్‌లో గ్రెనేడ్ పేలుడు: 12 మందికి తీవ్ర గాయాలు



**శ్రీనగర్, నవంబరు 3:** ఉగ్రవాదులు అత్యంత రద్దీగా ఉన్న మార్కెట్‌లోకిగ్రేనేడ్లు విసరడంతో జరిగిన పేలుళ్లకు కనీసం 12 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అత్యంత రద్దీగా ఉండే సండే మార్కెట్‌లో ఈ ఘోరం జరిగింది. పౌరులు టార్గెట్‌గా ఇలాంటి ఘోరాలకు పాల్పడితే సహించేదిలేదని గడచిన కొన్నిరోజులుగా దాడులు, ఎన్‌కౌంటర్లతో వార్తలు హెడ్‌లైన్లలో వస్తున్నాయని సీఎం ఒమర్ అబ్దుల్లా గుర్తు చేసారు. అమాయక షాపు యజమానులపైనా, కొనుగోలుకు వచ్చిన పౌరులపైనా గ్రేనేడ్ దాడులుచేయడం అత్యంత ఘోరమైన సంఘటన అని సీఎం అన్నారు. అమాయక పౌరులను టార్గెట్‌చేస్తే ఉపేక్షించకూడదన్నారు. సెక్యూరిటీదళాలు తమకు సాధ్యమైనంత కార్యాచరణను వెంటనే అమలుచేయాలని ఇలాంటి దాడులు నిర్మూలించేందుకు సాధ్యమైనంత సత్వరపరిష్కారంచూపించాలని ఆయన కోరారు. దీనితో ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా జీవించగలుగుతారని అన్నారు. ముందురోజు కూడా లష్కరే తాయిబాకు చెందిన ఉగ్రవాదిని శ్రీనర్‌లోని ఖాన్యార్ ప్రాంతంలో భద్రతా సిబ్బంది మట్టుపెట్టారు. కాశ్మీర్ ఐజి విధికుమార్ బిర్ది మాట్లాడుతూ ఉగ్రవాది ఉస్మాన్ లష్కరే కమాండర్ అని చెప్పారు. ఇప్పటికి ఈప్రాంతంలో ఆపరేషన్ పూర్తిచేసామన్నారు. ఆతడు విదేశీ ఉగ్రవాది అని కూడా నిర్ధారించారు. అదేరోజు అనంతనాగ్‌జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సెక్యూరిటీ సిబ్బంది మట్టుబెట్టారు.

# మహిళలకు నెలనెలా రూ.2500

## ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం నెలకు ఏడు కిలోలు

## సామాజిక పింఛన్ల వయోపరిమితి కుదింపు

## జార్ఖండ్‌లో సోరెన్ ఎన్నికల మేనిఫెస్టో



**రాంచి, నవంబరు 3:** అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు దగ్గరపడుతున్నకొద్దీ ప్రధాన పార్టీల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీలు తమ తమ మేనిఫెస్టోలను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే బిజెపి తన మేనిఫెస్టోను ప్రకటించగా జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీకి సంబంధించి సీఎం హేమంత్ సోరెన్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను విడుదలచేసారు. తమ ప్రభుత్వం పాలనపగ్గాలు చేపట్టిన వెంటనే ప్రజాపంపిణీ వ్యవస్థకింద చేపట్టే రేషన్ మొత్తం పెంచుతామని, ప్రస్తుతం ఐదు కిలోల రేషన్ ఇస్తుంటే ఆ మొత్తం ఏడు కిలోలకు పెంచుతామని ప్రకటించారు. జార్ఖండ్‌లో జెఎంఎం నేతృత్వంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే అమలుచేస్తామని హేమంత్‌సోరెన్‌ప్రకటించారు. జార్ఖండ్‌లో బిజెపి అధికారంలో ఉన్నపుడు 11 లక్షలమందికి రేషన్‌కార్డులు రద్దుచేసారని జార్ఖండ్ సీఎం ఆరోపించారు. రేషన్ కార్డుల రద్దు వల్ల జార్కండ్‌లో చాలామంది గిరిజనులు, దళితులు ఆకలితో చనిపోయారని వ్యాఖ్యానించారు. బిజెపి హయాంలో రాష్ట్రంలో గిరిజనులు దళితులు ఆకలితో చనిపోవడం సర్వసాధారణమన్నారు. కానీ మా ప్రభుత్వ హయాంలో జార్ఖండ్ ప్రజలురేషన్, పింఛన్‌పెంపు, మంచి పోషకాహారం పొందుతారని అభిప్రాయం వ్యక్తంచేసారు. మైయ్యాసమ్మాన్‌యోజన కింద మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనంలో పిల్లలకు గుడ్లు, పండ్లు కూడా ఇస్తామన్నారు. మా ప్రభుత్వం సామాజిక భద్రత విషయంలో అనేక చర్యలు తీసుకుందని, 40 లక్షలకుపైగా వృద్ధులు ఒంటరి మహిళలు, వికలాం గులకు సామాజికభద్రతా పింఛన్‌తో అనుసంధానించడం శ్రామిక వర్గానికి పెన్షన్ వయసు 60 ఏళ్లనుంచి 50సంవత్సరాలకు తగ్గించడం, 18-50 సంవత్సరాలవయసుగల మహిళలకు మైయా సమ్మాన్ యోజనవంటి అనేకపథకాలు అమలుచేసామన్నారు. నవంబరు 13,20 తేదీల్లో జార్ఖండ్‌లోని 81 స్థానాలకు పోలింగ్ 23వ తేదీ ఓట్లలెక్కింపు అదేరోజు ఫలితాలప్రకటన జరుగుతుంది. ఈలోపు ప్రచారం సమాప్తం కావడానికి గడువు సమీపి స్తుండటంతో ప్రధానపార్టీల అగ్రనేతలు హోరా హోరీ ప్రచారం చేస్తున్నారు.



# దీపావళి వేడుకల్లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

**టొరంటో, నవంబరు 3:** కెనడాలో భారతీయులు నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆదేశప్రధాని జస్టిన్‌ట్రూడో పాల్గొన్నారు. ఆయన తన సోషల్ మీడియా హ్యాండిల్‌పై ఈ విశేషాలను పంచుకున్నారు. ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యపై భారత్‌కెనడామధ్య నెలకొన్న దౌత్యవివాదం కొనసాగుతున్నవేళ ఆసక్తికరంగా ఈ దీపావళి వేడుకలు జరిగాయి. హ్యాపీ దీపావళి ఈ వారం వారితో సంబరాలుచేసుకున్నాను. ప్రత్యేక క్షణాలు గడిపాను అని ట్రూడో పోస్టుచేసారు. చేతికి కట్టుకున్న మతపరమైన తాళ్లను ఆయన విడియోలో చూపించారు. గత కొన్ని నెలలుగా కెనడాలోని పలు దేవాలయాలను తాను సందర్శించినట్లు తెలిపారు. కొన్ని నెలల్లోనే నేను మూడు హిందూ మందిరాలు సందర్శించానన్నారు. అప్పుడే ఈ తాళ్లు కట్టారని అన్నారు. అవి తెగిపోయేంతవరకూ వాటిని నేను తొలగించనని ట్రూడో చెప్పారు. దీపావళి వేడుకలను కూడా ఆపోస్టులో ట్యాగ్‌చేసారు. ఇండో కెనడా కమ్యూనిటీ లేకపోతే దేశంలో దీపావళి సాధ్యం కాదు. వీరు ఆర్టిస్టులుగా వ్యాపారవేత్తులు, డాక్టర్లు, టీచర్లుగా లీడర్స్‌గా సంస్కృతిపరంగా కెనడాలో బెస్ట్ అని వెల్లడించారు. అయితే ప్రతిపక్షం ముందు ది ఓవర్సీస్‌ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా కెనడా పార్లమెంట్ హాల్‌లో నిర్వహించతలపెట్టిన దీపావళి వేడుకలకు హాజరుకానని ప్రతిపక్షనేత పియర్రె పోయిలీవ్రే అన్నారు. తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో ఆయన కూడా తాను వేడుకల్లో పాల్గొంటానని వివరించారు. ఆయన వెబ్‌సైట్‌లోనిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందుకు భారతీయులు వేల సంఖ్యలో హాజరయ్యారు.

# భారత్-యుఎస్ భాగస్వామ్యం అత్యంత కీలకం గుర్తించిన కమలా హారిస్: నీల్ మఖిజ



**వాషింగ్టన్, నవంబరు 3:** ప్రపంచంలోని భారత్-అమెరికా సంబంధాలు అత్యంత కీలకమైనవని డెమోక్రటిక్ పార్టీ నాయకుడు నీల్‌మఖిజ పేర్కొన్నారు. కమలా హారిస్ విజయం సాధిస్తే ఈ సంబంధాలను తర్వాతి దశకు తీసుకెళతారన్నారు. ఆమె ఇప్పటికే ఇరు దేశాల భాగస్వామ్యం ప్రాధాన్యాన్ని గుర్తించారన్నారు. ఆయన పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. హారిస్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా మఖిజాకు పేరుంది. ట్రంప్ వలస విధానాన్ని తీవ్రంగా విమర్శించే వ్యక్తిగా అతడికి పేరుంది. అమెరికా రక్షణ, పర్యావరణ వంటి ప్రపంచ సమస్యల విషయంలో భారత్‌తో కలిసి అమెరికా పనిచేయాల్సిన అవసరాన్ని హారిస్ గుర్తించారని మఖిజ వెల్లడించారు. అదే సమయంలో ట్రంప్ ప్రజాస్వామ్యానికి ముప్పు అని అభివర్ణించారు. ఆయన చీకటి కార్యకలాపాల్లో పాల్గొనడాన్ని మనం చూశామన్నారు. కనీసం ఎన్నికల్లో ఓటు హక్కు కూడా లేనివారిని బలిపశువులు చేశారని ఆరోపించారు. దేశంలో సమస్యలకు వలసదారులనే ట్రంప్ సాకుగా చూపుతున్నారని తప్పుపట్టారు. అది వాస్తవం కాదని ఆయన కేవలం ఉద్రిక్తతలను రాజేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక వలస విధానాలను కఠినతరం చేసి అతి భారీస్థాయిలో వలసదారులను సాగనంపుతామంటున్నారని గుర్తు చేశారు. నీల్ మఖిజ ప్రస్తుతం మాంటగోమెరీ కౌంటీ కమిషనర్‌గా పని చేస్తున్నారు. అంతేకాదు ఛైర్ ఆఫ్ ది బోర్డు ఆఫ్ ఎలక్షన్స్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. పెన్సిల్వేనియా చరిత్రలో ఆ పదవికి ఎన్నికైన అతి పిన్నవయస్కుడు ఆయనే. ఒకవేళ కమలా హారిస్ ఎన్నికైతే అతడు ఆమె కేబినెట్‌లో కచ్చితంగా ఉంటాడని డెమోక్రాట్లు విశ్వసిస్తున్నారు.

# త్వరలోనే మాతృశాఖకు కె.వి.వి.సత్యనారాయణ

**విజయవాడ నవంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శిగా గత హయంలో పనిచేసిన కె.వి.వి సత్యనారాయణ తిరిగి తమ మాతృసంస్థకు వెళ్లనున్నారు. రైల్వేశాఖ ఎకౌంట్స్ విభాగం అధికారిగా ఉన్న ఆయన డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి వచ్చారు. వైకాంగ్రెస్ పార్టీ పభుత్వంలో అయిదేళ్లు ఆర్థిక శాఖలో కీలకంగా వ్యవహరించారు. పలు విమర్శలను ఎదుర్కొన్నారు. డిప్యుటేషన్ పూర్తికావడంతో తిరిగి మాతృశాఖకు వచ్చి చేరాలని ఆయనకు ఆదేశాలు వచ్చాయి. దీంతో ఆయన సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ వద్ద తనను రిలీవ్ చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. దీనికి ప్రస్తుతం సుముఖతను వ్యక్తం చేసింది.. ప్రస్తుతం ఆయన ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్‌కు ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్తజనం

### శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

# 30వేల మంది దర్శనం

**అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ**

**శ్రీకాళహస్తి, నవంబరు 3 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. వరుస సెలవులు, కార్తీక మాసం కావటంతో భక్తులు పొటెత్తారు. వచ్చిన భక్తులకు సత్వర, సుదర్శనం కోసం గతంలో ఇక్కడ పనిని చేసిన తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పకడ్బందీగా ఏర్పాట్లు చేసారు. వ్యవస్థను రూపుదిద్దారు. ఐదేళ్ళ పాటు గాడితప్పిన ఆలయ పాలనను ఆయన 40రోజుల పాలనలో ఓ కొలిక్కి తెచ్చారు. దళారుల ఆటకట్టించారు. పలు సంస్కరణలు చేపట్టారు. మ్యానువల్ టిక్కెట్ల వ్యవహారానికి స్వస్తి చెప్పారు. ప్రతిదీ పారదర్శకత అంటూ కంప్యూటరైజ్ చేసారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు .దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ఆదివారం కొత్తగా ఇఓగా బాధ్యతలు స్వీకరించిన టి.బాపిరెడ్డి ఇక్కడ భక్తులు, దర్శనాలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 6వేలమంది కాగా రాహుకేతు దోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 137 మంది అభిషేకాలు జరిపించుకోగా మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 40 జరిగాయి. అర్చనలు 162, గోపూజలకు 35 మంది, శనీశ్వరాభిషేకాలు 87 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.

# గాజుల అలంకరణతో దుర్గమ్మ అనుగ్రహం

**ఆగమోక్తంగా కార్తీకమాస పూజలు**

**నేటి సాయంత్రం 2500మందికి అన్నప్రసాద వితరణ**



**ఇంద్రకీలాద్రి, నవంబరు 3, ప్రభాతవార్త:** అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మ వారు ఆదివారం నాడు గాజుల అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణ మంతా గాజులతో ముచ్చటగా అలంకరించారు. గాజుల అలంకరణతో శోభిస్తున్న దుర్గమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఇఓ కెఎస్ రామారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. దుర్గమ్మ వారి ఆలయంలోని ఉపాలయాలైన శ్రీ కామధేను మాత, శ్రీ నటరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలో కూడా చూడముచ్చటగా గాజుల అలంకరించారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు ఆదివారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఇఓ వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పంచామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల

తరువాత వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి సేవలో సిపి దంపతులు:** దుర్గమ్మను ఆదివారం పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్ బాబు దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులువేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మను దర్శించుకున్న సిఎం ఛీఫ్ సెక్రటరీ:** దుర్గమ్మను ఆదివారం ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర దంపతులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మవారి సేవలో ఐఆర్ఎస్ అధికారి :** దుర్గమ్మను ఆదివారం ఐఆర్ఎస్ అధికారి, దుర్గమ్మ ఆలయ మాజీ ఇఓ వి కోటేశ్వరమ్మ దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం కళావేదికపై రాజమహేంద్రవరంకు చెందిన శ్రీ గాయత్రి నృత్య కళానికేతన్ కళాకారులు భరతనాట్య నీరాజనం మరియు గుంటూరుకు చెందిన మహదేవ్ కూచిపూడి నాట్య క్షేత్రం కళాకారులు కూచిపూడి నృత్యనీరాజనం



ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్న సిపి దంపతులు, ఐఆర్ఎస్ ఆఫీసర్ వి కోటేశ్వరమ్మ, సిఎస్ ముద్దాడ రవిచంద్ర దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

4, 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానపథకానికి రు.1లక్ష విరాళాన్ని విజయవాడకు చెందిన రెడ్డి మేఘన తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం ఆలయ ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన

సమర్పించారు. అద్భుతంగా సాగిన ఈ నృత్యప్రదర్శనలను ముఖ్యమంత్రి ఛీఫ్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్రన్ దంపతులు తిలకించి కళాకారులను అభినందించారు. **నేడు అన్నప్రసాద వితరణ:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్రకార్తీకమాసం మొదటి సోమవారం నవంబర్ 4న సాయంత్రం 7 గంటలకు శ్రీమల్లేశ్వర స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో 2,500 మందికి అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఇఓ రామారావు ప్రకటించారు.



# క్రీడల ఖిల్లా సిక్కోలు జిల్లా

**క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట**

**రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభం**

**కేంద్ర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ అనిమిని రావినాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం, నవంబరు 3 ప్రభాతవార్త:** సిక్కోలు జిల్లా క్రీడలు ఖిల్లా అని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ అనిమిని రావినాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో ఆదివారం 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ కోడి రామ్మూర్తి స్టేడియం త్వరలో పూర్తి చేస్తామన్నారు. పాత్రునివలసలో 33 ఎకరాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామన్నారు. ఖేల్ ఇండియా పథకంలో ప్రతిపాదనలు పూర్తి చేశామని వివరించారు. నాలుగు ప్రత్యేక సింథటిక్ స్పోర్ట్స్ మైదానాలు నిర్మిస్తున్నామన్నారు. క్రీడా వికాస ప్రాంగణాలు పూర్తి చేస్తామని, మన జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి సహాయాన్ని కోరామని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి ఆమె సమయాన్ని వెచ్చిస్తామన్నారని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. స్పోర్ట్స్ అథారిటీస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ అనిమిని రావినాయుడు మాట్లాడుతూ



ఆదివారం రాష్టస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేసి వారిని మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గుర్తి చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం పోటీలకు సంబంధించిన క్రీడాజ్యోతిని వెలిగించారు. అనంతపురం, చిత్తూరు, ఈస్ట్ గోదావరి, గుంటూరు, కడప, కృష్ణ, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, వెస్ట్ గోదావరి జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని చేసిన మార్చ్‌ఫాస్ట్ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, డీఎస్‌డిఓ శ్రీధర్, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా దూరవిద్య పరీక్షలు

**దూరవిద్య డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు వెల్లడి**

**ఆదివారం పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు 3, ప్రభాతవార్త :** వర్సిటీలో నిర్వహిస్తున్న దూరవిద్య పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు వెల్లడించారు. అక్టోబర్ 27నుంచి దూరవిద్య కేంద్రం పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా 114కేంద్రాల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఆయా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే డైరెక్టర్ గా తాను తాడికొండలోని బిఎస్ ఎస్‌బి కళాశాల, యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ప్రబల లక్ష్మీ నారాయణ మెమోరియల్ డిగ్రీ కళాశాల్లో జరుగుతున్నపరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్



పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న డైరెక్టర్ ఆచార్య వి.వేంకటేశ్వర్లు

మాట్లాడుతూ పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సంబందిత పరీక్షా కేంద్రాలను వెంటనే రద్దు చేస్తామని దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ హెచ్చరించారు. కరూ ్నలు జిల్లాలో జరుగుతున్న పరీక్షలపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని విశ్వవిద్యాలయం నుండి ప్రత్యేక సా ్వడ్ లను ఆదివారం హుటాహుటిన సంబంధిత పరీక్షా కేంద్రాలకు పంపించామన్నారు. అలాగే రీజనల్ కోఆర్డినేటర్లు అబ ్జర్వర్ల సాయంతో పరిశీలించి, పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఎగ్జామ్ సెం టర్

# నేడు తెలంగాణలో వర్షాలు, పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** తెలుగు రాష్ట్రాలకు వానలు వీడటం లేదు. ఈ క్రమంలో ఉపరితల ఆవర్తనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు మరోసారి తెలంగాణ ప్రజలకు రెయిన్ అలర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యపేట, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగతాచోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ క్రమంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

# రేవంత్‌రెడ్డి మోడీని తిట్టినా బిజెపి నేతలు మౌనం

**ఒవైసీని ముస్లిం సోదరులే పట్టించుకోరు: మాజీమంత్రి జగదీష్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** తెలంగాణలో రైతాంగం పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. దొంగ లెక్కలతో రుణమాఫీ చేశామని ప్రభుత్వం అంటోందని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీని దేశం మొత్తం చెప్పుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని, రైతు భరోసా ఇవ్వమని రైతులు మొత్తుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. రైతులు పండించిన పత్తిని ప్రభుత్వం కొనడం లేదని, వరి ధాన్యం కేంద్రాలు లేకపోవడంతో రైతులు ధాన్యం కల్లాల్లో ఆరబోసు కుంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు మిల్లర్లతో చర్చలు చేయలేదువరి ధాన్యం, పత్తి కొనుగోళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు సమీక్ష చేయలేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలని రైతులు కోరుతున్నారని, రైతులు రోడ్లపై వరి ధాన్యం ఆరబెడుతున్నారని పేర్కొన్నారు. పత్తి రైతులకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ద్రోహం చేశాయని, ప్రభుత్వం



ఆదివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీమంత్రి జగదీష్‌రెడ్డి

సీసీఐ నుండి కిలో పత్తి ఇప్పటి వరకు కొనలేద న్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు మాత్రం ఇతర రాష్ట్రాల్లో ఎంజాయ్ చేస్తున్నారని, పక్క రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ పత్తి పంటకు కేంద్రం 7,000 మద్దతు ధర ప్రకటించిందని, గుజరాత్ లో పత్తి పంటకు 8,000 మద్దతు ధర ఇస్తున్నారన్నారు. ఫోర్త్ సిటీ, ఫిఫ్త్ సిటీ అంటూ కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి మోదీని తిట్టినా బీజేపీ నేతలు సైలెంట్‌గా వున్నారని, రేవంత్ రెడ్డిని విమర్శించే మొగోడు బీజేపీలో లేదని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ అందరికి కాలేదని వ్యవసాయ శాఖా మంత్రి అంటుంటే, రెండు లక్షల మందికి రుణ మాఫీ అయిందని సీఎం రేవంత్ రెడ్డి దబాయిస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను సోషల్ మీడియా ఎత్తిచూపుతోందని, ప్రజల గొంతు మీడియా మారుతోందని, రేవంత్ రెడ్డికి ముందుంది ముసళ్ళ పండుగ అని పేర్కొన్నారు. పరిపాలనలో రేవంత్ రెడ్డి నైజం బయట పడిందని, ఢిల్లీకి మూటలు పంపడంలో రేవంత్ రెడ్డి, మంత్రులు పోటీ పడుతున్నారని వ్యాఖ్యానించారు. విద్యుత్ కమీషన్ ఛైర్మన్ మదన్ బీ లోకూర్ విచారణ చేయకుండా నివేదిక ఎట్లా ఇస్తారు? విద్యుత్ కమీషన్ విచారణ పూర్తి చేసినట్లు ప్రభుత్వం అధికారికంగా చెప్పిందని, మా వివరణ ఛైర్మన్ తీసుకోలేదన్నారు. కమీషన్ వేస్తున్నట్లు సీఎం అసెంబ్లీలో ప్రకటించారుకమీషన్ విచారణ పూర్తి అయితే అసెంబ్లీలో వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ముందు చిల్లర వేషాలు వేయలేరుదొంగతనంగా ఎందుకు లీకులు ఇస్తున్నారని ప్రశ్నించారు. మమ్మల్ని జైల్లో వేసే ఆలోచన వస్తే ఆలస్యం ఎందుకు? మమ్మల్ని జైల్లో పెట్టడానికి భయపడుతున్నారా అని ప్రశ్నించారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చినందుకు జైల్లో పెడతారా? నివేదికలో ఏముందని ముందే లీకులు ఇస్తున్నారుఅని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏడాది సంబరాల్లో రాహుల్ గాంధీ పోలీసులు లేకుండా అశోక్ నగర్‌లో నిరుద్యోగుల వద్దకు, రైతుల వద్దకు రావాలి అని సూచించారు. కాంగ్రెస్‌ప్రభుత్వానికి ప్రజలు తిథి పెట్టడానికి రెడీగా ఉన్నారని పేర్కొన్నారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసిని ముస్లిం సోదరులే పట్టిచుకోరని, ఆయన గురించి మాట్లాడటం వేస్ట్ అని ఒక ప్రశ్నకు సమాధానం అన్నారు.

# ఆందోళన బాటలో హోంగార్డులు



**జిల్లాల వారీగా బుజ్జగిస్తున్న అధికారులు**

**హెచ్‌ఆర్‌ఎంఎస్, ఎస్‌పిఎ అమలుకు, ఆర్డర్లీ వ్యవస్థ రద్దుకు హోంగార్డుల డిమాండ్**

**రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సన్నాహాలు**

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో హోంగార్డులు మరో సారి ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఎనిమిదేళ్ల క్రితం రాష్ట్రవ్యాప్తంగా హోంగార్డులు తమను పర్మనెంట్ చేయాలని ఆందోళ నకు దిగడం, ఉద్యోగాలకు దూరంగా వుండడం తెలిసిందే. ఆ తరువాత సర్కారు దిగివచ్చి వేతనాలు పెంచడంతో పాటు కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు హామీ ఇవ్వడంతో ఈ హోంగార్డులు తమ ఆందోళనను విరమించారు. అయితే అప్పట్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరక పోవ డంతో హోంగార్డులు మరోమారు ఆందోళన బాట పట్టేందుకు రెడీ అవుతున్నారు. హోంగార్డుల ప్రధాన డిమాండ్ హ్యూమన్ రిసర్చ్ మేనేజ్‌మెంట్ సిస్టం (హెచ్‌ఆర్‌ఎంఎ స్), స్పెషల్ పోలీసు అసిస్టెంట్ (ఎస్‌పిఎ)ను వెంటనే అమలు చేయడంతో పాటు ఆర్డర్లీ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడం. ఇదే విషయమై నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తం గా హోంగార్డులు అన్ని జిల్లాలలో అంతర్గతంగా నిరసనలు చేబట్టగా అక్కడి అధికారులు వీరిని బుజ్జగించసాగారు. అయితే ఈ బుజ్జగింపులో ఎలాంటి ప్రయోజనం లే క పోవడంతో శనివారం నాడు హోంగార్డుల తరపున వారి భార్యలు ధర్నా చౌక్ వద్ద నిరసనకు దిగి సర్కారుకు షాక్ ఇచ్చారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించకుంటే హోంగార్డులు బెటాలియన్ సిబ్బంది తరహాలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. రాష్ట్రంలో హోంగార్డుల సమస్యలు నానా టికి తీసికట్టు అన్న చందాన మారింది. బిఆర్ఎస్ హయాంలో హోంగార్డులకు వేతనం పెరగడం మినహాయించి ఇతరత్రా డిమాండ్లు ఏవి పరిష్కరిం చబడలేదు. హోంగార్డులు మొదటి నుంచి కోరుతున్నది హెచ్‌ఆర్‌ఎంఎస్ విధానాన్ని. ఈ విధానం అమలయితే రాష్ట్రంలో వున్న హోంగార్డు లు ఎంత మంది...? అనేది తేలడంతో పాటు ఎవరు ఎక్కడ పనిచేస్తున్నారనేది తెలిసి పోతుందని హోంగార్డుల వాదన. కానీ ఉన్నతాధికారులు హెచ్‌ఆర్‌ఎంఎస్ అమ లుకు అయిష్టంగా వున్నారని హోంగార్డులు చెబుతున్నారు. ఈ విధానం అమలయితే ఉన్నతాధికారులు, విశ్రాంత అధికారుల ఇళ్లలో ఆర్డర్లీగా పనిచేస్తున్న హోంగార్డుల వివరాలు బయటకు వస్తాయని, అందుకే దీనిని వారు అమలు చేయడం లేదని హోంగార్డులు అంటున్నారు, రాష్ట్రంలో పోలీసు శాఖలో ఆర్డర్లీ వ్యవస్థను సర్కారు చా లా కాలం క్రితమే రద్దు చేసినా అనధికారికంగా అమల్లో వుందని హోంగార్డులు చెబుతున్నారు. ఒక్కో ఉన్నతాధికారి వద్ద ఐదుగురు నుంచి 10 మంది అంతకు పైగా హోంగార్డులు అనేక రకాల పనులు చేస్తున్నారని శనివారం నాడు ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేసిన హోంగార్డుల భార్యలు తెలిపారు. ఉన్నతాధికారుల ఇళ్లలో తమ భర్త లు పాచీ పనులు కూడా చేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్‌ఆర్‌ఎంఎస్ విధానం ఇలావుంటే ఎస్‌పిఎ విధానం అమలుకు 2017లో అప్పటి హో ం శాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది ఒక ఫైల్‌ను సిద్ధం చేశారని, అయితే ఏ కారణం చేతనో దీనిని సర్కారు ఇంతవరకు అమలు చేయలేదని వారంటున్నారు. ఈ విధానం అమలు చేయడం వల్ల సీనియారిటీ, మంచి నడవడిక కలిగిన హోంగార్డులను స్పెషల్ పోలీసు అసిస్టెంట్లుగా పోలీసు శాఖలో నాలుగవ తరగతి ఉద్యోగులుగా నియమితులయ్యే వీలుందని హోంగార్డులంటున్నారు. ఈ విధానం అమలుకు ఒక దశలో సర్కారు కూడా అంగీకరించిందని, అయితే కొందరు ఉన్నతాధికారుల అయిష్టం కారణంగా ఇది అమలు కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రధాన డిమాండ్లు హెచ్‌ఆర్‌ఎంఎస్, ఎస్‌పిఎ అమలుకు సర్కారు వెంటనే చొరవ తీసు కోవాలని వారు కోరుతున్నారు. బెంగాల్, ఏపి, మిజోరం, అండమాన్ నికోబార్‌లో ఎస్‌పిఎ విధానం అమల్లో వుందని హోంగార్డులు చెబుతున్నారు. ఏడాది క్రితం సై దాబాద్‌లో హోంగార్డు రవీందర్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో నాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి రవీందర్ కు టుంబాన్ని పరామర్శించిన సమ యంలో తమ డిమాండ్లకు మద్దతు ఇచ్చారని హోంగార్డులు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిపెస్టోలో హోంగార్డుల డిమాండ్లు కూడా వున్నాయని, అయితే రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి ఏడాది కావస్తున్నా తమ సమస్యలకు మోక్షం లభించలేదని వారు వాపోయారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 650 మం ది వరకు హోంగార్డులు చనిపోతే వారి కుటుంబీలకు కారుణ్య నియామకాన్ని వర్తింప చేయలేదని, ఎపి సహా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో హోంగార్డులు చనిపోతే వారి కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇస్తుండగా తెలంగాణలో 2016 నుంచి ఇవ్వడం లేదని వారంటున్నారు. 2020లో హోంగార్డుల వే తనాన్ని పెంచిన తరువాత ప్రతీ ఏడాది వెయ్యి రూపాయల ఇంక్రిమెంట్ ఇస్తానని ఇచ్చిన హామీ నెరవేరలేదని, 30 శాతం పిఆర్‌సి అమలు చేస్తున్నామని సర్కారు చెబుతుందని హోంగార్డులు అంటున్నారు. దీనివల్ల తమకు కొంత వేతనం పెరిగినా చేస్తున్న పనికి ఇది చాలా తక్కువగా వుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హోంగార్డులకు చాలాచోట్ల ఐడి కార్డులు ఇవ్వడం లేదని అధికారుల నుంచి నిత్యం వేధింపులు తప్పడం లేదని వారు వాపోయారు. విధి నిర్వహణలో ఎవరైనా హోంగార్డులు చనిపోతే ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వడం లేదని వారు చెబుతున్నారు. సర్కారు కొత్తగా ప్రకటించిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌లో హోంగార్డుల పిల్లలకు రిజర్వేషన్లు ఇస్తామని సర్కారు ప్రకటించినా జిఓలో మాత్రం ఈ విషయాన్ని వెల్లడించలేదని వారు ఆవేదన చెందారు. తమ డిమాండ్ల సాధనకుత్వరలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళన చేబట్టనున్నట్లు వారు తెలిపారు.

# ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదు



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి డికె అరుణ

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎంపి డికె అరుణ ఆగ్రహం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిజెపి ఎంపి డికె అరుణ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రేవంత్ రెడ్డి ప్రధానిపై చేసిన ట్వీట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడారు. సోనియాగాంధీ పుట్టిన రోజే అన్ని హామీలు అమలు చేస్తామని హామి ఇచ్చి, యేడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఒక్క ఇంటి నిర్మాణం మొదలు పెట్టలేదు. కేంద్రం నిధులు లేకుండా వీళ్ల ఇళ్ల కడతారా?అంటూ ప్రశ్నించారు. ఇక రైతు రుణమాఫీ సగం మందికి కాలేదు, ఈ విషయంలో సిఎం అబద్ధాలు చెప్తున్నారని అన్నారు. అదేవిధంగా పక్క రాష్ట్రం కర్ణాటకలో డికె శివకుమార్ ఉచిత బస్సు పథకాన్ని ఎత్తేస్తాం అంటున్నారు, గ్రామాలకు బస్సులు బంద్ చేసి ఫ్రీ బస్ అంటున్నారన్నారు. ప్రధాని మోడీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారన్నారు.

రూ.500 రూపాయలకే సిలిండర్‌లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.375 ఉందని, మరి మీరిచ్చేది ఎంత? అంటూ ప్రశ్నించారు. ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు అన్ని కేంద్రానివే కదా అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను భ్రమలో ఉంచుతున్నారు. కానీ ప్రజలు మేల్కొన్నారు, అన్ని అర్థం చేసుకుంటారు. రైతు భరోసా లేదు, కౌలు రైతులకు, కూలీలకు సాయం దిక్కు లేదన్నారు. కాలేజీ చదివే అమ్మాయిలకు స్కూటీలు ఎటు పోయయన్నారు.

11 నెలలో 50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్ అన్నారు. రూ.10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి, ఎక్కడెక్కడ చేయించారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. చెప్పిన మాట నిలబెట్టు కోకుండా దబాయించాలని చూస్తున్నారు. కొత్తగా ఒక ఫించను దరఖాస్తు కూడా తీసుకోలేదు. కొత్త వితంతు ఫించన్లు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటిపై సమాధానాలు చెప్పాలని డికె అరుణ డిమాండ్ చేశారు.

# పండుగ పూట ఇదేం విపరీతం!

## ఇష్టారీతిన బాణాసంచా కాల్చడంపై సజ్జనార్ ట్వీట్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో దీపావళి పండుగ సందర్భంగా కొంతమంది ఆకతాయిలు చేసిన పనికి సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైటెక్‌సిటీ ప్రాంతంలో కొంతమంది యువకులు ఇష్టారీతిన బాణాసంచా కాలుస్తూ బైక్‌లపై విన్యాసాలు చేశారు. దానికి సంబంధించిన విడియోలు వైరల్‌గా మారాయి. దీనిపై టిజిఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగపూట ఇదేం వికృతానందమని ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. దీపావళి పూట ఇదేం వికృతానందం ఎటు వెళుతోంది సమాజం? ఉల్లాసం, ఉత్సాహాలతోపాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్న పర్వదినం దీపావళి. పండుగ రోజు ఇలాంటి వెర్రివేషాలు వేస్తూ అపహాస్యం చేసేలా ప్రవర్తించడం ఎంతవరకు సమంజసం అని సజ్జనార్ ప్రశ్నించారు. కొంతమంది యువకులు తాత్కాలిక ఆనందం కోసం తమ జీవితాలను రిస్క్‌లో పెట్టుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చేష్టలతో మిగతా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారనీ, వారిపై పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

# చినజీయర్‌స్వామి మంగళశాసనాలు తీసుకున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు

**శంషాబాద్, నవంబరు, 3 ప్రభాతవార్త:** కలియుగ దైవంశ్రీవేంకటేశ్వర స్వామి వెలసిన తిరుమల తిరుపతిదేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా టీవీ5 గౌరవ చైర్మన్ విఆర్ నాయుడు త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామిమంగళశాసనాలు తీసుకున్నారు. టిటిడి బోర్డు చైర్మన్‌గా నియమితులైన సం దర్భంగా ఆయన చినజీయర్‌స్వామి ఆశ్రమానికివచ్చి ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. బిఆర్‌నాయుడునుశాలువాతో సన్మానించిప్రసాదాన్ని అందజేశారు.



విఆర్ నాయుడును సన్మానిస్తున్న త్రిదండి చినజీయర్‌స్వామి

# పంచాయతీ లే అవుట్‌లలో రిజిస్ట్రేషన్ నిలిపివేసారంటూ తప్పుడు ప్రచారం: హెచ్ఎండిఎ

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** హెచ్ఎండిఎ పరిధిలోని గ్రామపంచాయతీలలో లేఅవుట్‌లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు నిలిపివేసారని వస్తున్న ప్రచారంపై హెచ్ఎండిఎ స్పందించింది. లేఅవుట్‌లకు సంబంధించిన తాము ఎవరికి ఆదేశాలు ఇవ్వలేదని, వాస్తవాలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. గ్రామపంచాతీలలో లే అవుట్‌లలో రిజిస్ట్రేషన్‌లు నిలిపివేశారన్నది పూర్తిగా అవాస్తవం, సత్యదూరం అని హెచ్ఎండిఎ ప్రకటించింది. వీటిని ప్రజలు నమ్మవద్దని కోరింది. అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరింది.

# కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డికి సిఎం రేవంత్‌రెడ్డి పరామర్శ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అత్తగారైన కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. కొన్నిరోజుల క్రితం పాలకుర్తిలో జరిగిన ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా వేదిక కుప్పకూలిన ప్రమాదంలో ఝాన్సీ రెడ్డి గాయపడ్డారు. ఝాన్సీ ఒడ్డిని పరామర్శించిన రేవంత్ రెడ్డి ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట పీసీసీ చీఫ్ బి.మహేశ్ కుమార్‌గౌడ్, సీఎం సలహాదారు వేంరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డిలు కూడా ఉన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న మణుగూరు డిఎస్పీ రవీందర్‌రెడ్డి.

# విద్యుత్ షాక్‌తో ఇద్దరు వాచ్‌మన్లు మృతి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబరు 3:** విద్యుత్ షాక్‌తో ఇద్దరు వాచ్‌మెన్లు మృతి చెందారు. ఈ విషాదకర ఘటన మణుగూరు మండలం వాగుమల్లారం గ్రామంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు మున్సిపాలిటీలోని గాంధీనగర్ గ్రామం కాళీమాత ఏరియాకు చెందిన తిగుళ్ల ఉపేందర్(46), శివలింగాపురానికి చెందిన బేతం రత్న(59) అనే ఇద్దరు వ్యక్తులు మండలంలోని వాగుమల్లారంలో గల గ్రేస్ మిషన్ హైస్కూల్ నందు వాచ్‌మెన్లుగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం ఇద్దరు కలిసి స్కూల్‌లోపల గోడ పక్కన జెండాలతో అమర్చిన ఐరన్ పైపులను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు ఐరన్ పైపుకు హైటెన్షన్ విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్ షాక్ కొట్టి ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. విద్యుత్‌షాక్ వలన ఉపేందర్ తల బాగం, చేతులు కాలి పోయాయి. మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు ఘటన స్థలం వద్ద మృతదేహాలను పరిశీలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యా చారితోపాటు మండలంలోని పలు పార్టీల నాయకులు ఆదివారం గ్రేస్ మిషన్ హైస్కూల్‌లో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన వాచ్‌మెన్లు తిగుళ్ల ఉపేందర్, బేతం రత్నం మృతదేహాలను పరిశీలించారు. అనం తరం మృతుల కుటుంబసభ్యులను పరామర్శించారు.

# రుణమాఫీ, రేషన్‌కార్డుకు లింకు పెట్టడం ఏమిటి?

## 'రైతుబంధు'ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టింది

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే సమయంలో రేషన్ కార్డు ఆధారంగా ఇచ్చారా? రుణమాఫీకి, దీనికి లింకు పెట్టడం ఏమిటని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. రుణమాఫీ చేస్తానని, రైతుబంధు పెంచి ఇస్తానని ప్రకటనలు చేశారు. ఇప్పుడు పెంచిన రైతు భరోసా కాదుకదా ఉన్న రైతుబంధును రేవంత్ ప్రభుత్వం ఎగ్గొట్టిందన్నారు.

రైతులకు రైతు బంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు, బోనస్ బొగస్ అయిపాయె, పంటలు కొనే దిక్కు లేదు, పత్తి రైతులకు మద్దతు ధర లేదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం రైతు భరోసా ఎకరానికి రూ.15,000 ఇస్తామని మాయ మాటలు చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసాను పక్కనబెట్టి రోజుకో మాట మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడూ నిర్వహించారో చెప్పే దమ్ముందా? అన్నారు. గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు అక్టోబరులో అశోక్‌నగర్ కు వచ్చి యేడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విద్యార్థులకు హామీ ఇచ్చారన్నారు. దాదాపు యేడాది పూర్తైయిందని, రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చినందుకు అశోక్‌నగర్‌కు రావాలన్నారు. విద్యార్థులే వాళ్లకు సన్మానం చేస్తారన్నారు. జల్సాలపై జల్సాలు చేస్తూ తెలంగాణకు దమ్మిడీ ఉపయోగం లేని విదేశీ పర్యటనల్లో కాంగ్రెస్ నాయకులు తిరుగుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల్లో 25 విదేశీ పర్యటనలు కాంగ్రెస్ నాయకులు చేశారన్నారు. రైతుబంధు ఇవ్వడానికి, రుణమాఫీ చేయడానికి పైసలు లేవు కానీ మీ విదేశీ పర్యటనలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయంటూ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అభయహస్తం దరఖాస్తుల పేరుతో హడావిడి చేసి కోటి మందికి పైగా ప్రజలను క్యూ లైన్లలో నిలుచుని దరఖాస్తులు చేశారన్నారు.

దరఖాస్తు చేసుకుని పది నెలలు అవుతున్నా ఇప్పటివరకు పథకాల అమలు లేదు. ఇచ్చిన అభయహస్తం దరఖాస్తులు ఏమయ్యాయో కూడా తెలియదు. పథకాలను అమలు చేయకుండా రోజుకో డైవర్షన్ తెరపైకి తెస్తూ కాలయాపన చేస్తున్న చిట్టి నాయుడుఅన్నారు.

# ప్రభుత్వంపై బురద రాజకీయం

## మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న మహేశ్వర్‌రెడ్డి

## సిఎం రేవంత్ సమాధానంతో తెలంగాణపై వ్యాఖ్యలు డిలీట్ చేసిన ప్రధాని

### భువనగిరి కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 3,ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తుంటే బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్‌రావులకు ఓటమి తరువాత బుద్ధి మారకపోగా బురద జల్లే ప్రయతన్నం చేస్తున్నారని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్‌లో బామ్మర్ది టిల్లు, బావసొల్లు పది సంవత్సరాలు ఉండిరాజభోగాలు అనుభవించారని ఎంపి దుయ్యబట్టారు. బిఆర్ఎస్‌లో కొలువుల కొట్లాట మొదలైంది ఒకటే వెకెన్సీ ఉంది అధ్యక్షపదవికి కెసిఆర్ రిటైర్డు అయ్యారు. దానితో నోటిఫికేషన్ వచ్చింది బావబామ్మర్దులు తన్నుకుంటున్నారని ఆయన అన్నారు. ఎప్పుడు తెల్లారుతుందా ఎప్పుడు విషం చిమ్ముదామా అని బావోకదిక్కు, బామ్మర్ది ఒక దిక్కు ఉరుకులా డుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 2014లో సోనియా బిక్షతో ఎమ్మెల్యే కాకున్నా మంత్రివైనావని హరీష్‌రావుకు గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ట్వీట్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇవ్వడంతో దెబ్బకు తన ట్వీట్‌ను ప్రధానమంత్రి డిలీట్ చేసుకున్నారని ఆయన తెలిపారు. గత పదినెలలగా 50వేల ఉద్యోగాలు ఇచ్చామని, రుణమాఫీ చేశామని రూ.500 సిలెండర్ ఇస్తున్నామని 200 యూనిట్లు కరెంటు ఫ్రీగా ఇస్తున్నామని ట్వీట్ ద్వారా సిఎం సమాధానం ఇచ్చారని ఆయన చెప్పారు.

మతిస్థిమితం కోల్పోయి బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లా డుతున్నాడని చామల కిరణ్ అన్నారు. ప్రజలు ప్రతిపక్షాలు చేసే చెడు ప్రచారాలను నమ్మొద్దని ఆయన తెలిపారు. బిజెపి ఆఫీసులో పోస్టు ఇచ్చారు కానీ రూం ఇస్తలేరట అనుమానితుడిగా అక్కడ సఫర్ అవుతుండట అని చామల కిరణ్ అన్నారు.




ఆదివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

# ప్రభుత్వ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపం: మాజీమంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 3:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన గురుకులానికి చెందిన 60 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటనపై బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్షం గురుకుల విద్యార్థులకు శాపమవుతున్నదని, సోకాల్డ్ ప్రజా పాలనలో అభం శుభం తెలియని పిల్లల భవిష్యత్తు ఆందోళనకరమవుతున్నదని పేర్కొన్నారు. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులు అస్వస్థత గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో విడతల వారీగా విద్యార్థు లను చేర్చి చేతులు దులుపుకుంటున్నారు తప్ప వారికి మెరుగైన వైద్యం అందించే ప్రయత్నం చేయడం లేదన్నారు. వెంటిలేటర్ మీదకు చేరిన ఆ విద్యార్థిని పరిస్థితికి ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. సకాలంలో వైద్యం అందించడంలో ఎందుకు విఫలం అయ్యారు అని ప్రశ్నించారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే ఉంది. రోజురోజుకి దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలిపే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని తప్పుపట్టారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్పెషలిస్టు వైద్యులు

## అందుబాటులో 12 రకాల వైద్యసేవలు

## పైలట్ ప్రాజెక్టుగా యాదాద్రి జిల్లాలో అమలు

## ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నం, త్వరలో రాష్ట్రవ్యాప్తం

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పల్లె చెంతకు స్పెషలిస్ట్ వైద్యులు సత్ఫలితాలను ఇస్తోంది. రోగాల బారిన పడినప్పుడు ఆర్థికంగా కుదేలవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా కుదేలవుతున్నారు ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యులు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. స్పెషాలిటీ వైద్య చికిత్సల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉన్న పెద్దాసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. అయితే, ఇందుకోసం ముందుగా సంబంధిత వైద్యుని అపాయింట్‌మెంట్ తీసుకోవాలి. లేదంటే ఆ వ్యాధి నిర్ధారణకు ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన పక్షంలో హైదరాబాద్‌కు వెళ్లాలంటే రవాణా ఖర్చులు కూడా భారంగా పరిణమిస్తున్నాయి. ముఖ్యంగా గుండె, కిడ్నీలు, మెదడు, ఊపిరితిత్తులు తదితర వ్యాధుల బారిన పడ్డ రోగులు ప్రైవేట్ ఆసుపత్రులు వేసే బిల్లులు భరించలేక వ్యాధులతోనే కాలం వెళ్లదీస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వీరికి ఉచితంగా స్పెషలిస్ట్‌లతో వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ పథకంలో ఇందులో భాగంగా ముందుగా యాదాద్రి జిల్లాను ప్రభుత్వం ఎంపిక చేసింది. మూడు రోజుల క్రితం తొలుత యాదాద్రి జిల్లాలో పల్లె చెంతకు స్పెషలిస్ట్ వైద్యులు కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోంది. పీహెచ్‌సిలలో వారినికి మూడు రోజులు స్పెషలిస్ట్ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. స్పెషలిస్ట్ వైద్యుల్లో ఐదుగురు పీడియాట్రీషియన్స్, ఐదుగురు గైనకాలజిస్ట్‌లు, ముగ్గురు కంటి వైద్యులు, ముగ్గురు ఆర్థోపెడిక్, ముగ్గురు జనరల్ మెడిసిన్, ముగ్గురు పల్మనాలజిస్ట్‌లు, ఇద్దరు ఈఎన్‌టి స్పెషలిస్టులు, ఒక సైకాలజిస్టు, ఒక డెంటిస్టు, ఒక ఫిజియోథెరపిస్టు, ఒక డెర్మటాలజిస్టు, ఒక జనరల్ సర్జన్ ఉంటారు. ఈ వైద్యులంతా ముందుగా విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం వారంలో మూడు రోజుల పాటు రోగులను పరిశీలిస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఆయా ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉంటున్నారు. అయితే, పల్లె చెంతకు స్పెషలిస్ట్ వైద్యులు కార్యక్రమం విజయవంతంగా అమలవుతున్నదని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా యాదాద్రి జిల్లాలో ప్రారంభించిన ఈ కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందనీ, త్వరలోనే రాష్ట్రమంతటా విస్తరించనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ టూరిజం ప్రమోషన్

## లండన్ పర్యటనకు వెళ్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ టూరిజంను ప్రమోట్ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం లండన్ పర్యటనకు వెళ్లనున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి పర్యటన కొనసాగనుంది. మంత్రి తన పర్యటనలో భాగంగా లండన్‌లో జరిగే ప్రతిష్టాత్మక వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో పాల్గొంటారు. అద్భుతమైన ప్రదేశాలు, చరిత్ర, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిసే విధంగా ఈ వరల్డ్ ట్రావెల్ మార్కెట్‌లో తెలంగాణ పర్యాటక శాఖ స్టాల్‌ను ఏర్పాటు చేయనుంది.

ఆయా దేశాల పర్యాటక శాఖ మంత్రులు, విదేశీ ప్రతినిధులు, గ్లోబల్ టూరిజం బోర్డులు, హోటళ్ల యజమానులు, ప్రయాణ, ఆతిథ్య రంగ నిపుణులతో మంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రంలో పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అనుకూలతల గురించి చర్చించనున్నారు. అలాగే, లండన్‌లోని కాసిల్ గ్రీన్‌లో నిర్వహించే తెలంగాణ పర్యాటక శాఖ రోడ్ షోలోనూ మంనరతి పాల్గొంటారు.

కాగా, లండన్ వేదికగా ఈనెల 4 నుంచి 7 వరకు మూడు రోజుల పాటు వరల్డ్ ట్రావెల్ మార్ట్ జరుగనుంది. ఈ ట్రావెల్ మార్ట్‌లో 100కు పైగా విదేశీ ప్రతినిధులు, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్,తో పాటు ఆయా రాష్ట్రాల పర్యాటక శాఖ మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

# ఫేక్ బాంబు బెదరింపులతో కలకలం

**శంషాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** విమానాల్లో బాంబులు అమర్చినట్లు గతకొన్ని రోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు చేస్తున్న ఫేక్‌కాల్స్‌లో ప్రయాణికులు, భద్రతా సిబ్బంది తీవ్రఆందోళనకు గురవుతున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులోని పలు విమానసర్వీసుల్లో బాంబులు అమర్చినట్లు శనివారం మూడు ఫేక్ కాల్స్ రావడంతో సెక్యూరిటీ అధికారులు అప్రమత్తమయ్యారు. గోవా నుంచి కోల్‌కతా వెళ్తున్న విమానంలో బాంబుపెట్టినట్లు బెదరింపు కాల్ రావడంతో అప్రమత్తమైన అధికారులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాన్ని నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీలుచేసి అనంతరం బాంబు లేదని నిర్ధారణ కావడంతో తిరిగి పంపించారు. అదేవిధంగా బెంగళూరు నుంచి హైదరాబాద్ వస్తున్న మరో విమానానికి కూడా బెదరింపు కాల్ వచ్చింది. దీంతోపాటు హైదరాబాద్ నుంచి పుణే వెళ్తున్న ఇండిగో విమానంలో బాంబు అమర్చినట్లు దుండగులు చెప్పడంతో సెక్యూరిటీ అధికారులు విమానాన్ని పలుసార్లు పరిశీలించి బాంబులు లేవని నిర్ధారించుకున్న అనంతరం తిగిరి పంపించారు. ఈ నెల రోజుల్లో అనేక ఫేక్‌కాల్స్ ద్వారా బెదరింపులకు పాల్పడుతుండడంతో ప్రయాణికులు తీవ్రభయాందోళనలు గురవుతున్నారు.

# కులగణన వ్యతిరేకించే పార్టీలకు రాజకీయ సమాధి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, గణేష్‌చారి, బాలరాజ్‌గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్ తదితరులు

## 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చైతన్య సదస్సులు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త:** ఈనెల 6 నుండి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా కులగణన చైతన్య సదస్సులు ఈ నెల ఆరవ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే కులగరణకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించి కులగణాలలో భాగస్వామ్యం కావాలని కులగలను భాగస్వామ్యం కాని పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి వారిని రాజకీయ సమాధి చేయడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే కులగనన చైతన్య సదస్సుల వాల్‌పోస్టర్‌ను ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి జాజుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మ కంగా సమగ్ర కులగణన జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు కూడా కులగణకు భేషరతుగా మద్దతు ప్రకటించి రాష్ట్ర స్థాయినుంచి జిల్లా స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కులగణనలో భాగస్వామ్యం కావాలని కోరారు. కులగనన జిఓ విడుదలైన నాటి నుంచి నేటి వరకు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, కిషన్ రెడ్డిలు మాట్లాడకుండా ఎన్ని రోజులు మౌనం వహిస్తారని, కులగననకు అనుకూలమా? వ్యతిరేకమా? ఏదో ఒకటి చెప్పాలన్నారు. కులగణనలలో రాష్ట్రంలోని 136 బీసీ కుల సంఘాలు, మేధావులు, విద్యార్థి, యువజన, మహిళల, ఉద్యోగులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అయ్యేలా 15 రోజులపాటు అలంపూర్ నుండి అదిలాబాద్ వరకు కులగణన చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ చైతన్య సదస్సులలో లక్షలాది మందిని భాగస్వామ్యం చేసి కులగణన పట్ల పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశ్నావళిలో బీసీలకు కొన్ని సందేహాలు ఉన్నాయని, కుల సంఘాలు, మేధావులు లేవనెత్తుతున్న కొన్ని ప్రశ్నలకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలన్నారు. అలాగే కులగణనపై ప్రత్యేకంగా ఒక నోడల్ ఏజెన్సీని నియమించాలని రాష్ట్ర సచివాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలన్నారు. కులగణన ప్రక్రియ పూర్తయ్యే వరకు బీసీ సంఘాలు, ఉద్యోగులు, మేధావులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కులసంఘాల జేఏసీ నాయకులు కుందారం గణేష్‌చారి, బాలగోని బాలరాజుగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, ఐలి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల కొరత అధిగమించేందుకు కార్యాచరణ

## హార్టీకల్చర్ 'వర్సిటీ విసి రాజిరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో కూరగాయల కొరతను అధిగమించే దిశగా కృషి జరుగుతోందని హార్టీకల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజిరెడ్డి తెలిపారు.ప్రత్యేక కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. యూనివర్సిటీ కాంపస్‌లో శాస్త్రవేత్తలు, విద్యా ర్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూరగాయల కొరతను తీర్చేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న స్పెషలైజ్డ్ యూనివర్సిటీలతో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. ఇక హార్టీకల్చర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మార్పులు చేయనున్నట్లు వివరించారు.

# అత్యాచారానికి పాల్పడిన నిందితుడి రిమాండ్

**ఘట్‌కేసర్, నవంబరు 3, ప్రభాతవార్త:** సూపర్‌మార్కెట్‌లో యువతీపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌రోడ్డులోని కృష్ణ మార్ట్‌లో పనిచేసే ఓయువతీ (20)పై మార్ట్‌లో సూపర్‌వైజర్‌గా ఖాజీబషీరుద్దిన్ (35) అత్యాచారం చేశాడు. అవిషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించగా బాధితురాలు భయపడి ఎవరికి చెప్పకుండా ఉండిపోయింది. ఈఘటన జరిగిన నెలరోజుల తర్వాత యువతీ మార్ట్‌లో కళ్లు తిరిగి పడిపోగా ఆసుపత్రికి తరలించడంతో గర్భం దాల్చినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో బాధిత యువతీ తన తల్లిదండ్రులకు చెప్పడంతో పోలీసులకు ఆశ్రయించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌కు చెందిన మార్ట్ సూపర్‌వైజర్ ఖాజా బషీరుద్దిన్ తనపై అత్యాచారం చేసి బెదిరించాడని ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# 'కిల్లర్' మూవీ నుంచి హీరోయిన్ ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ విడుదల

**పలు సూపర్ హిట్ సీరియల్స్,** సినిమాల్లో నటించి పాన్ ఇండియా వీక్షకుల ఆదరణ పొందడంతో పాటు సోషల్ మీడియా ఎంతో క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ జ్యోతి పూర్వజ్. ఆమె ప్రధానపాత్రలో 'శుక్ర', 'మాటలురాని మౌనమిది', 'ఏ మాస్టర్ పీస్' వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ 'కిల్లర్' అనే సెన్సేషనల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఏ యూ అండ్, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి ఈ కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న



రెండవ చిత్రమిది పూర్వాజ్ 'కిల్లర్ ' చిత్రంలో ఓ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈ రోజు 'కిల్లర్' పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ నుంచి జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ ఫస్ట్‌లుక్‌తో పాటు మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. 'కిల్లర్' మూవీ మోషన్ పోస్టర్ ఎలా ఉందో చూస్తే - చేతిలో గొడ్డలి పట్టుకున్న పవర్‌ఫుల్ వుమెన్ రోబోను పరిచయం చేశారు. ఆ రోబో జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్‌గా మారడం ఆసక్తికరంగా వుంది. జ్యోతి పూర్వజ్ క్యారెక్టర్ లుక్‌లో ఆమె ఒక భుజానికి వెజిటేబుల్స్ బ్యాగ్, మరో చేతిలో గొడ్డలి పట్టుకుని ఉంది. అద్దంలో ఆమె రిఫ్లెక్షన్ పవర్‌ఫుల్ వుమెన్ రోబోను చూపిస్తోంది. మోషన్ పోస్టర్‌లో చూపించిన ఎలిమెంట్స్ అన్నీ 'కిల్లర్' మూవీపై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి.

# 'మట్కా' ట్రైలర్ లాంచ్

**మెగా ప్రిన్స్** వరుణ్ తేజ్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' నవంబర్ 14న థియేటర్లలలో రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీకి టీజర్, ఫస్ట్, సెకండ్ సింగిల్స హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మెగాస్టర్ చిరంజీవి 'మట్కా' ట్రైలర్‌ని లాంచ్‌చేశారు. 'సర్కస్‌లో బఫున్స్‌ని చూసి జనం అంతా నవ్వుతారు. చప్పట్లు కొడతారు, కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని పులుల్ని సిహాల్ని ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటి వాడే వీడు. రింగ్ మాస్టర్ అనే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం గ్రిప్పింగ్‌గా సాగింది. 1950-80 బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ కథలో వరుణ్ డిఫరెంట్ క్యారెక్టరైజేషన్, గెటప్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి. వాసు క్యారెక్టర్‌లో వరుణ్ తేజ్ పలికిన డైలాగులు డైనమెట్స్‌లా పేలాయి. 'వేలు తీసుకుని వదిలేయాడానికి



నేను ద్రోణాచార్యుడ్ని కాదు మట్కా కింగుని. నీలాంటి మంచోళ్ల వల్లే ట్రైమ్‌కు పంటలు పండుతున్నాయి. కానీ నా లాంటి చెడ్డోళ్ల వల్ల ఓ పదిమంది కడుపులు నిండుతున్నాయి. నేచర్ బ్యాలెన్స్ అనే డైలాగ్స్ అదిరిపోయాయి. డైరెక్టర్ కరుణకుమార్ గ్రిప్పింగ్ నెరేటివ్‌తో మట్కాని యూనివర్సన్ అప్పీ వుండే సినిమాగా ప్రజెంట్ చేశారని అర్ధమవుతుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఆడియన్స్‌కి ఒక కొత్త ఎక్సీరియన్స్ ఇవ్వడానికి మా టీమ్ అంతా చాలా ఫ్యాషన్‌తో సినిమాని చేయడం జరిగింది. నవంబర్ 14న ఈ సినిమా మీ ముందుకు వస్తోంది. ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుందనే నమ్మకం ఉంది. ఫ్యాన్స్ అందర్నీ హ్యాపీ చేసే సినిమా అవుతుంది. ఆల్ ఆడియన్స్‌కి నచ్చే సినిమాఇది. నవంబర్ 14న థియేటర్లో కలుద్దాం మని అన్నారు. మీనాక్షిచౌదరి మాట్లాడుతూమట్కా ఒక స్పెషల్ ప్రాజెక్ట్. ఒక కొత్త వరల్డ్‌ని క్రియేట్ చేసాం. ఈ ప్రాజెక్టులో పార్ట్ చేసిన దర్శక నిర్మాతలకు థాంక్యూ. వరుణ్ పెంటాస్టిక్ చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. టీం అందరికీ థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ కరుణ్‌కుమార్ మాట్లాడుతూ. వరుణ్ బాబుని మీరు ఎలా చూద్దామనుకుంటున్నారో. ఇలాంటి సినిమాలో చూద్దాం అనుకుంటున్నారో. ఆ ఎలిమెంట్స్ పుష్కలంగా ఉన్న సినిమా ఇది. 40ఏళ్ల క్రితం జరిగిన ట్రూ ఇన్సి డెంట్‌ని బేస్‌చేసుకుని తీసిన సినిమా ఇది. అంతా ఈ సినిమాలో చూపించడానికి 100 పర్సెంట్ నాప్రయత్నం చేశాను. హీరో, టెక్నీషియన్స్, నిర్మాతలు అందరూ సహకరించారు. అన్నారు.

# 'అమరన్' టీంని ప్రశంసించిన రజనీకాంత్



**ప్రిన్స్ శివకార్తికేయన్,** సాయిపల్లవి నేషన్ ప్రైడ్ బ్లాక్ బస్టర్ 'అమరన్'. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని ఉలగనాయగన్ కమల్‌హాసన్. ఆర్. మహేంద్రన్ సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మించారు. నితిన్ ఫాదర్ సుధాకర్ రెడ్డి, సిస్టర్ నిఖిత రెడ్డి ఈ చిత్రాన్ని తెలుగులో శ్రేష్ట్ మూవీస్‌బ్యానర్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు. దీపావళి కానుకగా అక్టోబర్ 31న విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించి ఘన విజయాన్ని సాధించి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. తాజాగా సూపర్‌స్టార్ రజనీకాంత్'అమరన్' చిత్రంపై ప్రశంసల జల్లు కురిపించారు.

ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా వీక్షించిన రజనీకాంత్.. సినిమాని నిర్మించిన తన మిత్రుడు కమల్‌హాసన్ ఫోన్ చేసిన అభినందించారు. అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని మెచ్చుకున్నారు. అలాగే, హీరో శివకార్తికేయన్, దర్శకుడు రాజ్‌కుమార్, నిర్మాత ఆర్. మహేంద్రన్, సినిమాటోగ్రాఫర్ సాయిలని ప్రత్యేకంగా కలిశారు. సినిమా కథ, కథనం, యాక్టర్స్ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వున్నాయని టీమ్ అందరినీ ప్రశంసించారు.



న్యూ లుక్

అవనీత్ కౌర్

# 9న 'గేమ్ ఛేంజర్' టీజర్ విడుదల



**గ్లోబల్‌స్టార్** చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మీదున్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతునా ్నయి. అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్‌రాజు, శిరీష్, నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా ఆద్వాని హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు.

డిఫరెంట్ ప్రమోషనల్ ప్లానింగ్‌తో మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా ఈ మూవీ టీజర్‌డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నవంబర్ 9న 'గేమ్ ఛేంజర్' టీజర్‌ను విడుదల చేస్తున్నారు. దీంతో మెగాభిమానులు, సినీ ప్రేక్షకుల్లో ఎగ్జయిట్‌మెంట్ మరింత పెరిగింది. టీజర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ గమనిస్తే రైల్వే ట్రాక్‌పై రామ్‌చరణ్ కూలింగ్ గ్లాస్ పెట్టుకుని లుంగీ, బనియన్‌తో పక్కామాస్‌లుక్‌లో కూర్చున్న రామ్‌చరణ్‌ను చూడొచ్చు.

మ్యాజిక్ డైరెక్టర్ తమన్ లుక్‌ఉన్న పోస్టర్‌ను పోస్ట్ చేసి గేమ్ ఛేంజర్‌లో ట్రైన్ ఫైట్ ఉండబోతుందని, ఆ ఫైట్ అందరి అంచనాలను మించేలా ఉంటుందని చెప్పటంతో అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. మూవీ నుంచి ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' 'రా మచ్చా మచ్చా' సాంగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చాయి. డైరెక్టర్ శంకర్ లార్జర్ దాన్ లైఫ్ సినిమాలను తెరకెక్కించటమే కాకుండా, ఆ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంటుందో చూడాలని మెగాభిమానులు, మూవీ లవర్స్ 'గేమ్ ఛేంజర్' కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకు ఆయన తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను ఆయన రూపొందిస్తున్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో చరణ్‌ను ప్రెజెంట్ చేస్తున్నారు శంకర్. రామ్‌చరణ్ కెరీర్‌లో హయ్యస్ట్‌గా గేమ్ చేంజర్ సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను ఎఎ ఫిల్మ్ ఫ్యాన్సీ రేటుకిసొంతం చేసుకుంది. ఈ భారీ చిత్రానికి తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రముఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీన ప్రైజ్‌కి దక్కించుకుంది.

# 8న రానున్న 'రహస్యం ఇదం జగత్'



**ఇటీవల** తమ ప్రమోషన్ కంటెంట్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం రహస్యం ఇదం జగత్, సైన్స్‌ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో నేటి తరం ప్రేక్షకలను అలరించే ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వున్నాయి. ఈ చిత్ర ప్రమోషన్ కంటెంట్ చూస్తే అర్థమవు తోంది. మన పురాణాలు, ఇతిహాసాల గురించి శ్రీచక్రం గురించి చర్చిస్తూ ఒక కొత్త అనుభూతిని కలిగించడానికి రాబోతోన్న చిత్రం రహస్య ఇదం జగత్. నవంబర్ 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రాకేష్ గలేబి, స్రవింతి పత్తిపాటి, మానసవీణ,భార్గవ్ గోపీపాథం ముఖ్య తారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతలు ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ఇటీవల విడులైన ఈ చిత్రం టీజర్‌కు, ట్రైలర్‌కు, అనూహ్యమైన స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రం కథానాయికలు స్రవంతి పత్తిపాటి, మానస వీణలు పాత్రికేయులు ముచ్చటించారు. మానస వీణ మాట్లాడుతూ ఇది నా తొలి ఫీచర్ ఫిలిం. అడిషన్‌లో అరుణి అనే ఆచార్యపాత్రకు సెలక్ట్ చేశారు. ఈ పాత్ర పర్సనల్‌గాకూడా ఎంతో నచ్చింది.ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలు, అన్నారు. స్రవంతి పత్తిపాటి మాట్లాడుతూ, నేను ప్రస్తుతం అమెరికాలో జాబ్‌చేస్తున్నాను. ఈ చిత్రం కోసం చాలా ఛాలెంజ్‌లు ఫేస్ చేశాంఈ చిత్రం నటిగా నాతోపాటు అందరికీ మంచి పేరు తీసుకొ స్తుంది అన్నారు.

# 'ధూం ధాం' ట్రైలర్ లాంచ్

**చేతన్ కృష్ణ,** హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయికుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్‌రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈ నెల 8వ తేదీన ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా 'ధూం ధాం' సినిమా ట్రైలర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'ధూం ధాం' సినిమా ట్రైలర్ తన చేతుల మీదుగా రిలీజ్ చేయడం సంతోషంగా వుంది. ఫుల్ ఔట్



అండ్ ఎంటర్ ట్రైనర్ ట్రైలర్ ఆకట్టుకుంది. ఇండస్ట్రీలోని 80 పర్సెంట్ ఆర్టిస్టులు ఈ సినిమాలో నటించారు. ట్రైలర్ ఆద్యంతం ఫన్ అందించింది. టీమ్ అందరికీ ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారు. ఈ నెల 8న సినిమా రిలీజ్ అవుతోంది. మీ అందరి సపోర్ట్ దక్కుతుందని కోరుకుంటున్నా. ధూం ధాం సినిమాకు మంచి రెవెన్యూ రావాలి. చేతన్‌కు నా బెస్ట్ విశేస్ అందిస్తున్నా అన్నారు. 'ధూం ధాం' సినిమా ట్రైలర్ ఎలా ఉందో చూస్తే-భూపతి ఫ్యామిలీ కాబోయే అల్లుడిగా ఎన్ఆర్ఐ వెన్నెల కిషోర్ అడుగు పెట్టడంతో ట్రైలర్ ఆయన కజిన్‌గా హీరో చేతన్ ఆరంగేట్రం చేస్తాడు. పెళ్లి ఇంట హీరోతోపాటు వెన్నెల కిషోర్ చేసిన హంగామా కావాల్సినంత ఫన్ క్రియేట్ చేసింది. హీరో ప్రేమకథకు అతను ఈ ఊరికి రావడానికి సంబంధం ఏంటి? తండ్రిని ప్రాణంగా ప్రేమించే కొడుకు ఆయనకోసం ఏం చేశాడు. అనేది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. గోపీసుందర్ కంపోజ్ చేసిన చాట్‌బస్టర్ సాంగ్స్ ట్రైలర్‌కు ఆకర్షణగా నిలిచాయి. ఇలా ఎంటర్‌టైన్, లవ్, ఎమోషన్స్, సూపర్ హిట్ మ్యూజిక్‌తో సాగిన 'ధూం ధాం' ట్రైర్ థియేటర్‌లో చూసేం దుకు కావాల్సింత ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది.

# 'క' సక్సెస్ మీట్

**యంంగ్ టాలెంటెడ్** కిరణ్ అబ్బవరం లెటెస్ట్ మూవీ 'క' బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది. దీపావళి విన్నర్‌గా ఈ సినిమాను ట్రేడ్ వర్గాలు డిక్లేర్ చేస్తున్నాయి. 'క' సినిమాలో నయన్‌సారిక, తన్వీరామ్ హీరోయిన్స్‌గా నటించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. 'క' సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి 'క సినిమా సూపర్బ్ రెస్పాన్స్ తెచ్చుకుం టోంది. ఈ సినిమా రెండు రోజుల్లో 13.11 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవోపీ విశ్వాస్ డేనియల్ మాట్లాడుతూ, క సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చాలా సంతోషాన్నిస్తోంది. హీరో కిరణకు నేను ఎంతో కృతజ్ఞతలు చెబుతున్నా. మరో డీవోపీ సతీస్‌రెడ్డిని నా ఆత్మలా భావిస్తాను. డైరెక్టర్స్ సుజీత్, సందీప్, సుజీత, నేను క్లోజ్ ఫ్రెండ్స్. ఈ సినిమాకు ఎంతో కష్టపడి వర్క్ చేశామన్నారు.సతీష్ మాట్లాడుతూ, మామూవీని ఇంత పెద్ద హిట్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్. ప్రొడ్యూసర్ గోపివల్లే మేమంతా ఇంత బాగా వర్క్‌చేయగలిగామన్నారు. నిర్మాత చింతాగోపాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, 'క' సినిమా టీమ్ అంతా ప్రాణం పెట్టి పనిచేశారు. నేనేనా ఇంత పెద్ద సూపర్‌హిట్ చేశానినపిస్తోంది అన్నారు. డైరెక్టర్ సందీప్ మాట్లాడుతూ,క సినిమాకు ఘన విజయాన్ని ఇచ్చిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. డైరెక్టర్ సుజిత్.. ఫస్ట్‌టైమ్ డైరెక్టర్స్ అయిన మాకు బ్లాక్ బస్టర్ దక్కడం ఆనందంగా వుంది. అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, 'క' సినిమా మాకు ఘన విజయాన్ని అందించి ఈ దీపావళి పెద్ద పండగ ఇచ్చారు. తెలుగు ఆడియెన్స్ అందరికీ థాంక్స్. 'క' సినిమా విజయం నాకుగౌరవాన్ని తీసుకొచ్చింది. 'క' సినిమాకు తప్పకుండా సీక్వెల్‌చేస్తారుఅన్నారు.



# ఘనంగా 'లక్కీభాస్కర్' చిత్ర విజయోత్సవ సభ

**వైవిధ్యభరితమైన** సినిమాలు, పాత్రలతో దేశవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించు కున్నారు మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్. తెలుగులో హ్యాట్రిక్ విజయాన్ని సాధించారు. మహానటి, సీతారామం, వంటి విజయవంతమైనచిత్రాల తర్వాత దుల్కర్ సల్మాన్ నటించిన చిత్రం 'లక్కీ భాస్కర్' . ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. మీనాక్షి చౌదరి కథానాయిక, జివి ప్రకాష్‌కుమార్ సంగీత దర్శకుడు. దీపావళి కానుకగా అక్టోబర్ 31వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైంది. ఈ సినిమా పట్ల ఎంతో నమ్మకంగా ఉన్న నిర్మాతలు, అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం నుంచే ప్రీమియర్ షోలు ప్రదర్శించారు. నిర్మాతల నమ్మకం నిజమై మొదటి షో నంచే ఈ సినిమాకి పాజిటివ్ టాక్ లభించింది. రోజురోజుకి వసూళ్లను పెంచుకుంటూ సంచనల విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించింది.

చిత్ర బృందంతో పాటు ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ప్రముఖ దర్శకులు నాగ్ అశ్విన్, హను రాఘవపూడి తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

ఈ వేడుకలో నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ముందుగా నాగవంశీకి శుభాకాంక్షలు. లక్కీభాస్కర్ చూసిన తర్వా వెంకీ అట్లూరిపై గౌరవం పెరిగింది. ప్రేమకథలతో దర్శకుడిగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టిన వెంకీ, సార్ సినిమా నుంచి రూట్ మార్చారు. తను రాసిన డైలాగ్స్‌కు, క్యారెక్టర్ హ్యాండిల్ చేసిన విధానానికి హ్యాట్సాఫ్. హీరోయిన్ మీనాక్షి చక్కగానటించింది. టీం అంతా కష్టపడి ఒక క్లాసిక్ సినిమా ఇచ్చారు అన్నారు.

దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, వెంకీ దుల్కర్ కలిసి లక్కీభాస్కర్ చేయడం అది ఇంతటి ఘనవిజయం సాధించడం సంతోషంగా ఉంది. మీనాక్షికి మంచి పాత్ర లభించింది. జివి ప్రకాష్ అద్భుతమైన సంగీతం అందించారు. లక్కీభాస్కర్ టీం అందిరికీ కంగ్రాట్స్ అన్నారు.



దర్శకుడు హను రాఘవపూడి మాట్లాడుతూ, తెలుగులో దుల్కర్ ఫస్ట్ హ్యాట్రిక్ కొట్టారు. తొందరగా సెకండ్ హ్యాట్రిక్ స్టార్ట్ చేయానికోరుకంటున్నాను. మా అమ్మగారు లక్కీభాస్కర్ సినిమా చూసి నువ్వెప్పుడు ఇలాంటి సినిమా తీస్తావురా అని అడిగారు. ప్రేమకథలు కాదు, ఇలాంటి పనికొచ్చే సినిమాలు తీయాలని చెప్పారు. 70-80 వయసున్న వారు ఇలామాట్లాడం చాలా గొప్పవిషయ మన్నారు. కథానాయకుడు దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, శ్రీనాథ్ మాగంటి, శశిధర్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, మహేష్ , రిత్విక్, బెనర్జి, సాయికుమార్‌తో కలిసి నటించడం సంతోషంగా ఉంది. తెలుగు ప్రేక్షకులనన్ను ఎంతో ఆదరిస్తున్నారు. వెంకీ చూడడానికి కుర్రాడిలా ఉన్న ఎంతో ప్రతిభ వుంది. అందుకే ఇలాంటి గొప్ప సినిమాలు చేస్తున్నాడు. లక్కీభాస్కర్ సినిమాకు , ఇందులోని పాత్రలకు ప్రాణం పోసిన వెంకీకి థాంక్స్ అలాగే ఈ సినిమాలో భాగమైనన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని అన్నారు.

కథానాయకి మీనాక్షిచౌదరి మాట్లాడుతూ, ఈ సినిమాలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను. టీం అందరం ఎంతో కష్టపడి పనిచేశాము. ఆకష్టానికి తగ్గ ఫలింగా ప్రేక్షకుల నుంచి స్పందన చూసి సంతోషంగా వుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన వంశీకి, సితార ఎంటర్టైన్మెంట్స్‌కి కృతజ్ఞతలు, దుల్కర్‌తో నటించడం ఆనందంగా వుంది. చిత్ర బృందానికి, మీడియాకి ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.

సాయికుమార్ మాట్లాడుతూ, లక్కీభాస్కర్ ఇంతటి విజయం సాధించడం చాలా ఆనందంగా ఉంది. సినిమా బాగుందని ఎన్నో ఫోన్లు మెసెజులు వస్తున్నాయి. మమ్ముట్టితో నటించలేకపోయాను. కానీ దుల్కర్‌తో నటించడం చాలా సంతోషంగా వుంది. లక్కీభాస్కర్ విజయం సాధించింది. తదుపరి సినిమా హ్యాట్రిక్ విజయం సాధించాలని కోరుకుంటున్నాను. జివి. ప్రకాష్ అద్భుతమైన సంగీతం అందించారు అన్నారు.

# మాటలు, ఫైట్లు, చప్పట్లు !



ఏడు పదుల వయసులో నడవడానికీ ఇబ్బంది పడుతుంటారు. అప్పలమ్మ మాత్రం చిరంజీవి, మహేష్‌బాబు, ప్రభాస్.. ఇలా తెలుగు సినిమా హీరోలందరి డైలాగులు చెప్పేస్తుంది. వారిలానే ఫైటింగ్ చేసి విలన్లను చితక్కొట్టేస్తూ.. యూట్యూబ్ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకుంది.


శ్రీకాకుళం జిల్లా, కవిటి మండలం పెద్ద కర్రివానిపాలెం.. అప్పలమ్మ సొంతూరు. వీరిది మత్స్యకార కుటుంబం. కూలి పనులు చేస్తూ, భర్త తెచ్చే చేపలను ఊరూరా తిరిగి అమ్ముకుని జీవనం సాగించేది. వీరికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. అందరికీ పెళ్లిళ్లు చేసేసి, బాధ్యతలు పూర్తయ్యాక. కొన్నేళ్లుగా వయోభారంతో ఇంటికి పరిమితమయ్యింది. అసలు కథ ఆ తర్వాతే మొదలైంది. మూడేళ్ల క్రితం ఆమె మనవడు శివ. అప్పలమ్మతో సరదాగా వీడియోలు తీసి సోషల్ మీడియాలో షేర్ చేయగా వాటికి మంచి ఆదరణ వచ్చింది. తర్వాత నుంచి కాస్త పెద్ద వీడియోలు, సినిమా ఫైట్ల అనుకరణ సీన్లు తీయడం మొదలెట్టారు. అప్పుబాబు అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ ప్రారంభించి అందులో వీటిని పెడుతున్నారు. శివ దర్శకత్వంలో అప్పలమ్మ. వీరి పక్కింటబ్బాయి బాలు, అవసరం మేరకు ఊళ్లో పిల్లలు, యువకులు నటిస్తారు. అప్పలమ్మ వీడియోలు చూసి.. ఇలాగే నటించు ఈ రంగంలో ఎదుగుతావంటూ ఫోన్లు చేసి చెబుతుంటారు కొందరు. అవకాశాలు వస్తే సినిమాల్లో నటిస్తా. కానీ నాకంటే నా మనవడికి మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నా. ఈ వయసులో ఇవన్నీ అవసరమా నటిస్తుంటే సిగ్గేయదా.. అని నా తోటోళ్లు అడిగితే. సిగ్గు చిన్నప్పుడే పోయిందని సరదాగా బదులిస్తా అని చెప్పే అప్పలమ్మకు నటన హుషారు తెస్తుందట. రోజూ ముఖానికి రంగులు వేసుకోవడం, టీషర్టులూ, షర్టులూ వేసుకోవడం, ఆయుధాలు పట్టుకోవడం. ఇసుకలో, ఇతర ప్రాంతాల్లో ఎక్కువగా నడవడమూ అప్పలమ్మ కష్టమే. కొన్నిసార్లు కాళ్లు, చేతులు నొప్పి పుడతాయి. అయినా, మందులు వేసుకొనైనా నటిస్తుంటుంది. డైలాగుల్లో కొన్ని ఇంగ్లీషు పదాలు వస్తాయి. అవి చెప్పడానికీ ప్రయత్నిస్తుంది. వీరి ఛానల్ ఈమధ్యే లక్ష సబ్‌స్క్రైబర్లను దాటేసింది. పిల్లలతో సరదాగా వీడియోలు చేస్తుంటే తెలియకుండానే రోజు గడిచిపోతుంది. నీవల్లే మన ఊరి పేరు చాలా మందికి తెలిసిందని చాలామంది అంటుంటారు. అలాంటప్పుడు నా కష్టమంతా మర్చిపోతా అని సంతోషంగా చెబుతుంది అప్పలమ్మ. ఆరోగ్యం సహకరించినన్ని రోజులు నటిస్తూనే ఉంటానంటోన్న ఈ బామ్మ ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదా.

# ఎనిమిది దేశాల్లో దౌత్యవేత్తగా..



దాయాది దేశం పేరు వింటే కోపగించుకునేవారు కొందరైతే.. వణికిపోయేవారు ఇంకొందరు. అలాంటిది కొన్నేళ్లు ఆ దేశంలో జీవించాల్సి వస్తే? ప్రతి నిమిషం నిఘా నీడలో గడపాల్సి వస్తే.. ఎలా ఉంటుంది. అయిన వాళ్లకు దూరంగా.. మన అనుకునే వాళ్లు లేనిచోట ఎలా జీవించారో రుచి ఘనశ్యామ్ పంచుకున్నారు. ఇంతకీ ఎవరీమె? ఆ సంగతులేంటి అంటే..

సైకాలజీలో ఎంఎ చేశాక సివిల్స్‌పై దృష్టిపెట్టారు రుచి. ఈమెది భోపాల్ 22 ఏళ్ల వయసులో ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారెన్ సర్వీసెసస్) సాధించారు. నలభై ఏళ్ల కెరియర్‌లో దౌత్యవేత్తగా ఎనిమిది దేశాల్లో పనిచేశారీమె. అయితే 1997-2000 మధ్య పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో పనిచేయడం మాత్రం సవాలే! అక్కడ పనిచేసిన తొలి భారత మహిళ కూడా రుచినే. ఆ అనుభవాలను యాన్ ఇండియన్ ఉమన్ ఇన్ ఇస్లామాబాద్ అనే పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ఇస్లామాబాద్ హైకమిషన్‌లో ఇలా చేరానంతే ఎక్కడికి వెళ్లినా కనీసం ఇద్దరు ఐఎస్ఐ ఏజెంట్లు నా కారును అనుసరించేవారు. అక్కడ మీ కదలికలు గమనిస్తున్నామనే కాదు..ఎవరినీ మాతో మాట్లాడొద్దు అన్న సంకేతమిస్తూనేట్లే అనిపించేది. స్నేహితులు, తెలిసిన వాళ్ల ఇంటికి వెళుతున్నా వాళ్ల తీరంతే మేమేం మాట్లాడుకుంటున్నామో వినేవారు. హైకమిషన్‌లో పనిచేసే బంట్రోతు, తోటమాలిని సైతం ప్రశ్నించడం పేరుతో తీసుకెళ్లేవారు. ఫోన్ ట్యాపింగ్, ఇంట్లో తెలియకుండా మైక్స్ ఉండుండొచ్చు. పనిచేసేవారికీ సీక్రెట్ మైక్‌లుండే అవకాశముంది. ఒకసారి అది బయటపడింది కూడా. వ్యక్తిగతమున్ని దానికే అవకాశమిచ్చేవారుకాదు. చాలా కోపమొచ్చేది. అయితే భయం లేదు. అప్పటికి నాకు 37 ఏళ్లే. కానీ సిరియా, నేపాల్,బెల్జియం వంటి చోట్ల 15 ఏళ్ల పనిచేసిన అనుభవం సాయపడింది.





నాతోపాటు మావారు ఏఆర్ ఘనశ్యామ్, ఇద్దరబ్బాయిలు అనికేత్, అనంత్‌లూ వచ్చారు. పిల్లలకు 11, 8 ఏళ్లే! వాళ్లని అక్కడ కుదురుకునేలా చేయడం పెద్ద సవాలుగానే తోచింది. టీచర్ భారత్‌కి వ్యతిరేకంగా ఏదైనా చెప్పడం ఆలస్యం.. తరగతిలో లేచి నిలొచ్చుని వాదనకు దిగేవారు. పాకిస్థాన్‌పై భారత్ ఓడిపోలేదని చెప్పాన్నేను. కానీ అక్కడ 1965 యుద్ధంలో భారత్ ఓడిందని టీచర్ చెప్పారు. ఇది తప్పంటారు వాళ్లు. దీంతో టీచర్ల నుంచి ఫిర్యాదు. నిజానికి చరిత్రను మార్చి పాఠాలు చెప్పేవారక్కడ. వివాదాలకు వెళ్లకుండా ఆ విషయాన్ని పిల్లలకు అర్థమయ్యేలా చెప్పడం కష్టమనిపించేది.

ఇంతా ఒకెత్తయితే మేమక్కడ ఉన్నప్పుడే కార్గిల్ యుద్ధం జరిగింది. దీనికితోడు 1998లో భారత్ ఆపరేషన్ శక్తి' పేరుతో అణుపరీక్ష నిర్వహించింది. పాకిస్థాన్ దీన్ని వ్యతిరేకించింది. పోటీగా అణుపరీక్షలూ నిర్వహించింది. అయినా కోపం చల్లారక భారత ఎంబసీలో ఉద్యోగులపై దాడికి దిగారు. ఒకతను తీవ్రగాయాల పాలయ్యారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉన్న సందర్భాలివి. 1999 డిసెంబరులో మన విమానాన్ని ఉగ్రవాదులు హైజాక్ చేశారు. 191 మంది ప్రయాణీకుల్ని విడిచిపెట్టాలంటే డబ్బుతోపాటు 36మంది పాకిస్థాన్ ఖైదీలను అప్పగించాలని షరతు పెట్టారు. మావారు ట్రేడ్ అండ్ ఎకానమీ విభాగంలో పనిచేస్తున్నారు. భారత్ నుంచి బృందం వచ్చేలోగా మధ్యవర్తిత్వం నిర్వహించాలని ఆయన్ని పంపారు. భయానికి గురిచేసే సంఘటనే. కానీ ఇంటెలిజెన్స్ ఆఫీసర్లు రంగంలోకి దిగాక ముగ్గురు పాకిస్థాన్ ఖైదీలను అప్పగించి మనవాళ్లందరినీ సురోఇతంగా తీసుకురాగలిగారు అని గుర్తుచేసుకుంటారు రుచి.

# బిర్యానీ ఆకులో ఎన్నో ప్రయోజనాలు



బిర్యానీ.. పేరు చెబితే చాలు మన ముఖం వెలిగిపో తుంది. నోట్లో నీళ్లూరతాయి. నవాబుల హైదరాబాదీ బిర్యానీ దగ్గర్నుంచి.. కుండ బిర్యానీ వరకూ ఏదైనా సరే.. ఎప్పుడెప్పుడు తిందామా అన్నంత ఊరిస్తుంది. ఆ ఘుమఘుమలకు అసలైన కారణం బిర్యానీ ఆకు. ఇదిపేరుకు బిర్యానీ ఆకే అయినా..కిచిడీ, ఫ్రైడ్ రైస్, మసాలా కూరల్లోనూ వేసి.. వాటి రుచి మరింత పెరిగేలా చేస్తాం. ఇది సువాసనలు గుప్పించడమే కాదండోయ్ ఇందులో బోలెడన్ని ఔషధ గుణాలూ ఉన్నాయి. మొట్టమొదట ఆ సువాసన.. నోట్లో ద్రవాలు ఊరించి, తినాలనిపించేలా చేస్తుంది. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. శ్వాసకోశ సమస్యలను, ఫంగల్ ఇన్ఫెక్షన్లను, క్యాన్సర్లను నివారిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. జుట్టు ఎరిగేందుకు తోడ్పడుతుంది. గుండె, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నొప్పి, వాపు, మంటలు తగ్గుతాయి. బిర్యానీ ఆకులో ఎన్ని సుగుణాలో కదూ !

# జీవన సూత్రాలు పాటిస్తే..

యవ్వనంలోలా ఉండాలని ఏ మహిళకు ఉండదు చెప్పండి. కానీ కొంతమంది ఏళ్లు గడిచినా చిన్న వాళ్లలా కనిపిస్తే.. కొందరినేమో త్వరగా వృద్ధాప్యం పలకరిస్తుంది. ఇది వారి వంశ పారంపర్యమేమో అనుకుంటాం. కానీ కొన్ని జీవన సూత్రాలు పాటిస్తే ఎవరైనా వయసును తగ్గించు కోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..

**చన్నీటి స్నానం :** సీజన్ ఏదైనా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే వచ్చే లాభాలు అనేకం. ఇది మెటబాలిజాన్ని పెంచటమే కాదు. రక్త ప్రసరణనూ వృద్ధి చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

ఉపవాసం.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటూనే ఉంటాం. వారంలో ఒక రోజు తప్పనిసరి చేసుకోండి. జీర్ణవ్యవస్థకు ఇలా అప్పుడప్పుడే విశ్రాంతినిస్తే.. చర్మంలో కొత్త కణాల వృద్ధి జరుగుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలూ త్వరగా ఏర్పడవు. అలానే మైండ్‌ఫుల్ **ఈటింగ్..** అంటే తినే ప్రతి ముద్దనీ ఆస్వాదిస్తూ తినాలట. ఇదీ మనల్ని నిత్య యవ్వనంగా ఉంచుతుంది.

కళలతో.. మీకు డ్యాన్స్ చేసే అలవాటు ఉందా లేదా సంగీత వాద్యాలేమైనా వాయించగలరా? లేదంటే నేర్చుకోండి. ఎందుకంటే క్రమం తప్పకుండా నాట్యం చేసేవాళ్ల శారీరకంగానే కాదు..మానసికంగానూ ఫిట్‌గా తయారవుతారు. ఇక సంగీతంలోప్రవేశం ఉంటే.. కాగ్నిటివ్ సామర్థ్యం పెరిగి, కొత్త ఆలోచనలకీ ఆస్కారం ఉంటుంది.

**కృతజ్ఞతలు చెప్పండి..** ఈ తీరు ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుంది. ఉత్సాహంగా ఉరకలు వేసే మనసు యవ్వనానికి ప్రతీకే కదా! పోనీ ఒత్తిడి లేకపోయినా ఆ ప్రభావం శరీరం మీద సానుకూల ప్రభావం చూపుతుంది. ఇదీ మేలు చేసేదే! అందుకే ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. కొత్త పరిచయాలు ఏర్పరచుకోండి. నలుగురితోనూ మంచి బంధాలు వారి ఆయుష్షు పెరగటమే కాదు. వృద్ధాప్యమూ త్వరగా దరిచేరదట.

# దోశ ప్రింటర్



ప్రింటర్ అవసరమైన కథనాలు కాపీలు తీస్తాం. అది మనందరికీ తెలి సిందే! దోశలు కూడా అలా తీయొచ్చు అంటే దోశ బొమ్మల ప్రింటవుట్ కాదండోయ్. అసలైన దోశలే. ఇదెక్కడి చోద్యం అనుకుంటు న్నారా? అలాంటి పరికరం నిజంగానే ఉంది మరి. ఇందులో పిండిని లోడ్ చేస్తే చాలు. 360 డిగ్రీల ఫుడ్ గ్రేడ్ కోటెడ్ రోలర్ లోంచి నిమిషంలో దోశలు డౌన్‌లోడ్ అవు తాయి. ఎంత మందం గా కావాలి. ఏ మాత్రం వేగాలి మొదలైన కంట్రోల్ బటన్‌లు కూడా ఉన్నా యి. దీన్ని కొను క్కున్నా మంటే చెమటలు కక్కుతూ దోశలు వేయాల్సి పనేలేదు. ఎంచక్కా మీట నొక్కితే చాలు. కరకరలాడే దోశలు వచ్చేస్తాయి.


# మిర్చిని ఇలా పేర్చి చూడండి !







కూర, చారు, పచ్చడి.. దేని రుచినైనా పెంచేస్తుంది మిర్చి. ఉండేది వేలెడంతే, కారంలో మట్టుకు తగ్గేదే లేదు. కొరికామంటే.. నసాళానికి అంటుతుంది. ఆ ఘాటైన మిర్చిని ఇలా అందంగా పేర్చారు. ముచ్చటేస్తోంది కదూ! నచ్చితే మీరూ ఇలా అమర్చి చూడండి!




















# కార్తికమాసం



స్నాన, దాన జపాలు, పూజలు, ఉపవాస వ్రతాలు, దీపాలు వెలిగించడం, వనభోజనాలు వంటి వాటిని చేయడం వల్ల జన్మజన్మల పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం 'కార్తికమాసం'. చాంద్రమానం ప్రకారం కార్తీకమాసం ఎనిమిదవది. శరదృతువులో రెండవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి 'కార్తికమాసం' అని పేరు వచ్చింది. అని స్కంద పురాణంలో పేర్కొనబడింది. అంటే 'కార్తీకమాసానికి సమానమైన మాసం లేదు. శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేదు. వేదముతో సమానవమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదు అని అర్థం. శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం. ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తిక మాసం ప్రారంభమవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం భోళాశంకరుని నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తూ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాఢ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశీ, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు. హరిహరాలకు ప్రతీకరం ఈ కార్తీక మాసం. మన భారతీయ సంస్కృతిలో కార్తీకమాసం వచ్చింది అంటే ఆ నెల రోజులు పండుగదినాలే! అందులోను కార్తీకమాసం ఈశ్వరారాధానకు చాలా ముఖ్యమైనది. దేశం నలుమూలలా ఉన్న వివిధ ఆలయాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు, విశేషంగా జరుపుతూ ఉంటారు. అలా విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై కొంగుబంగారంలా సంతోషం కలిగిస్తాడు. కాబట్టి ఆ స్వామికి ఆశుతోషుడు అనే బిరుదు వచ్చింది. ప్రతి ఈశ్వరాలయంలో ఆ రుద్ర నమకం మంత్రభాగం మారుమోగిపోతూ, ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. హిందువుల గృహాలలో ఆదిత్యమంబికా విష్ణుగణనాథం మహేశ్వరం అనే పంచాయతన దేవతలను విశేషంగా ఆరాధిస్తారు.

ఆధ్యాత్మికం

# ఇంట్లో చోటు వృథాకాకుండా..



**ఒకేసారి ఇంటికి కావాల్సిన వస్తువులు హోల్‌సేల్‌గా కొంటుంటాం.** దీంతో ఇల్లంతా. సామాన్లతో నిండిపోయి ఇరుకు అనిపిస్తుంది. అయినా.. ఇంటిని విశాలంగా కనిపించేలా చేయొచ్చు. ఇంట్లో ఉండే కొన్ని చోట్లను వృథా కాకుండా వినియోగిస్తే చాలు.

డూప్లెక్స్ ఇల్లల్లో పై అంతస్తుకి వెళ్లడానికి ఉండే మెట్ల కింద స్థలాన్ని ఖాళీగా వదలకూడదు. ఆ చోటు ఎత్తుబట్టి ఆ ఖాళీలో గోడకు మూడు నాలుగు అలమరలొచ్చేలా ఏర్పాటు చేయాలి. వీటిలో పిల్లల బొమ్మలు, ఇంటికి ఉపయోగించే టూల్స్, స్టేషనరీ బాక్సులు, అత్యవసరానికి వెంటనే తీసుకోగలిగే లా సర్దాలి. వ్యర్థంగా ఉండే ఈ చోటును ఉపయోగకరంగా మార్చితే చాలు. అలాగే ఫర్నిచర్‌లోనే సామాన్లుంచేలా సౌకర్యాలున్నాయిప్పుడు. సోఫా, మంచం వంటివాటికి సొరుగులుండేలా తీసుకుంటే వాటిలో దుప్పట్లూ, పాత దుస్తులూ, అదనపు తలగడలూ, బొంతలు వంటివన్నీ పెట్టేయొచ్చు. వీటికంటూ ప్రత్యేక బీరువా అవసరం ఉండదు.


**సీలింగ్ కింద..** గతంలో సీలింగ్ కిందగా గదిలో ఓ వైపుగా వచ్చేలా అటక ఉండేది. ఫాల్స్ సీలింగ్ వచ్చాక ఆ ప్రాంతంలో సామాన్లనుంచ డానికి ఇప్పుడు వీలుండటం లేదు. వంటింటి అలమరల పై సీలింగ్‌కు కిందగా రెండు అరలొచ్చేలా పొడవైన షెల్ఫ్ ఏర్పాటు చేయాలి. ఎప్పుడోకానీ వాడని పెద్ద పాత్రలు, హోల్‌సేల్‌గా తీసుకునే వంటింటి సరకులను ఇందులో సర్దేయొచ్చు. వంటిల్లు ఇరుకుగా అనిపించదు.

కిచెన్‌లో... వంటింటి దిమ్మ గోడకు సరిపడా ప్లైవుడ్ అటాచ్‌చేసి రంధ్రాలు చేస్తే చాలు. చిన్నచిన్న స్టాండ్స్ తగిలించి గరిటెలు, ఫోర్క్స్, స్పూన్లు పెట్టుకోవచ్చు. దుంపలు, ఉల్లిపాయలు, అల్లం ఉంచిన బుట్టలను తగిలించొచ్చు. అలాగే స్నానాలగదిలో చిన్న అలమర ఉంటే టవల్స్, క్లీనింగ్ లిక్విడ్స్, షేవింగ్ సామాను, సోప్స్ ఉంచొచ్చు.

**తలుపు వెనుక ...** పడకగది తలుపు వెనుక చిన్న స్టాండు అటాచ్ చేస్తే మరుసటి రోజు ధరించాల్సిన దుస్తులను ఐరన్ చేసి తగిలించేయొచ్చు. అలాగే మ్యాచింగ్ బ్యాగ్, పాదరక్షలు వంటివి కూడా భద్రపంచొచ్చు. చిన్న అద్దం, దువ్వెన వంటివి ఉంచితే మంచిది. అలాగే ఫ్రిజ్ ఉంచిన చోట పక్కగా ఉన్న గోడను చిన్న షెల్ఫ్‌లా మార్చేస్తే లెటర్స్ దినపత్రికలు, అత్యవసర బిల్స్‌కు చోటు దొరుకుతుంది. **అడుగున ..** వంటింటి క్యాబినెట్స్ అడుగున చిన్న సొరుగుల ఏర్పాటు ఉంటే డిష్‌టవల్స్ అత్యవసరానికి కావాల్సిన కవర్లు ఉంచొచ్చు. అలాగే సింకు కిందభాగాన్ని ఖాళీగా ఉంచకుండా స్టోరేజ్‌గా మార్చొచ్చు.

# అటుకుల కేక్

**కావల్సినవి :...** మైదా పిండి - 3 కప్పులు, అటుకులు-ఒకటిన్నర కప్పులు (నానబెట్టి గుజ్జులా చేసుకోవాలి. అరటిపండు - 2 (ముక్కలు చేసుకోవాలి), పంచదార - 2 కప్పులు పీనట్ బటర్, బటర్ - పావు కప్పు చొప్పున, బేకింగ్ సోడా-2 టీ స్పూన్లు, పాలు- 2 కప్పులు వెనిలాఎసెన్స్ - అర టీ స్పూన్ .



తయారీ విధాన మిలా... ముందుగా మిక్సీ బౌల్లో పంచదార వేసుకుని పొడి చేసుకుని, అందులో బటర్, పీనట్,అరటిపండు ముక్కలు వేసుకుని మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఒక బౌల్లోకి ఆ మిశ్రమాన్ని తీసుకుని.. అందులో బేకింగ్ సోడా, పాలు, మైదాపిండి, అటుకుల పేస్ట్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బాగా కలుపుకోవాలి. అనంతరం నచ్చిన షేప్‌లో కేక్ మేకర్ తీసుకుని.. అందులో ఈ మిశ్రమం వేసుకుని సుమారు 45 నిమిషాల పాటు ఓవెన్ బేక్ చేసుకోవాలి. ఆ కేక్‌ని కాస్త చల్లారనిచ్చి.. నచ్చిన విధంగా క్రీమ్, ఫ్రూట్స్‌తో డెకరేట్ చేసుకుని,కట్ చేసుకుని చేసుకుంటే సరిపోతుంది.




# సబలెంక శుభారంభం

**ఢిల్లీ:** మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ) ఫైనల్స్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ వన్, బెలారస్‌కు చెందిన అరైనా సబలెంక శుభారంభం చేసింది. రియాద్‌లో జరిగిన తొలి రౌండ్ పోరులో సబలెంక 6-3, 6-4తో చైనా స్టార్, ఏడో సీడ్ జెంగ్ కిన్‌వెన్‌ను వరుస సెట్లలో ఓడించింది. రెండు సెట్లలోనూ టాప్ సీడ్ జోరుకు ఎదురే లేకుండా పోయింది. చైనా ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన సబలెంక 1 గంటా 24 నిముషాల్లో మ్యాచ్‌ను గెలిచింది. నంబర్ వన్ ప్లేయర్ 3 ఏస్‌లు సంధించి ఒకే ఒక్క డబుల్ ఫాల్ట్ చేయగా, జెంగ్ కిన్‌వెన్ 4 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 8 ఏస్‌లు సంధించినప్పటికీ టాప్ సీడ్ జోరుకు చతికిల పడింది. ఓవరాల్‌గా వీళ్లిద్దరూ ముఖాముఖంగా తలపడిన ఐదు సార్లు కూడా బెలారస్ స్టారే విజయం సాధించింది. ఈ ఏడాదే నాలుగు సార్లు చైనా ప్రత్యర్థిని ఓడించింది. ఈ సీజన్‌లో ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్లో విన్‌వెన్‌ను ఓడించి గ్రాండ్ స్లామ్ గెలిచిన సబలెంక యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లో చైనా ప్లేయర్‌కు ఇంటిదారి చూపింది. ఇటీవల సొంతగడ్డ వూహాన్‌లోనూ కిన్‌వెన్‌కు సబలెంక చేతిలో నిరాశే ఎదురైంది. ఈ గ్రూప్‌లోని తర్వాతి రెండు మ్యాచ్‌లలో జాస్మిన్ పావొలిని, ఎలెనా రైబాకీనాలపై గెలిస్తే సబలెంక వరల్డ్ నంబర్ వన్ స్థానానికి ఎలాంటి ఢోకా ఉండదు.



# తొలి టెస్టులో భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా టూర్‌ను భారత్-ఎ జట్టు ఓటమితో ఆరంభించింది. మెక్‌కే వేదికగా ఆస్ట్రేలియా-ఎ జట్టుతో జరిగిన తొలి అనధికారిక టెస్టులో 7 వికెట్ల తేడాతో టీమిండియా పరాజయం పాలైంది. 225 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 3 వికెట్లను మాత్రమే కోల్పోయి ఛేదించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో కెప్టెన్ మెక్‌స్వీనీ 88 పరుగులు, బ్యూ వెబ్‌స్టర్ 61 పరుగులతో అర్థ సెంచరీ చేసి అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. భారత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుత్తార్, ముఖేష్ కుమార్ తలా వికెట్ మాత్రమే సాధించారు. ఇక సెకండ్ ఇన్నింగ్స్‌ల భారత్-ఎ జట్టు 100 ఓవర్లలో 312 పరుగులకు ఆలౌట్ అయింది. సాయి సుదర్శన్ 200 బంతుల్లో 103 పరుగులు, 9 ఫోర్లు చేసి అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. అలాగే దేవదత్ పడిక్కల్ 199 బంతుల్లో 88 పరుగులు, 6 ఫోర్లతో రాణించాడు. వీరిద్దరూ క్రీజులో ఉన్నప్పుడు భారత్-ఎ 2 వికెట్లు నష్టానికి 226 పరుగులతో పటిష్ట స్థితిలో కనిపించింది. కానీ ఆ తర్వాత లోయార్డర్ బ్యాటర్లు చేతులెత్తేయడంతో ఆస్ట్రేలియా ముందు భారత్ భారీ స్కోర్‌ను ఉంచ లేకపోయింది. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 107 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా జట్టు 195 పరుగులు చేసింది. ఇక ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్టు ఈ నెల 7వ తేదీన మెల్‌బోర్న్ వేదికగా ప్రారంభం కానుంది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో..
# గోవా ఫుట్‌బాల్ క్లబ్ గెలుపు
### బెంగళూరు క్లబ్‌కు భంగపాటు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో తిరుగులేని ఆధిక్యం ప్రదర్శిస్తున్న బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్‌కు భంగపాటు ఎదురైంది. ఐఎస్ఎల్-2024 సీజనులో భాగంగా మార్గవ్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఓటమి లేకుండా సాగుతున్న బెంగుళూరు జట్టు 0-3తో గోవా ఫుట్‌బాల్ క్లబ్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. సీజనులో రెండో విజయం నమోదు చేసుకున్న గోవా జట్టు తరపున అర్మాండో సాడికు 63వ నిముషంలోను, బ్రిసన్ ఫెర్నాండెస్ 72వ నిముషంలోను, డెజాన్ డ్రాజిక్ 90+3వ నిముషంలో తలా ఒక గోల్ చేశారు. భారత్ జాతీయ ఫుట్‌బాల్ జట్టు కోచ్ మనోలో మార్క్వెజ్ శిక్షణలో బరిలోకి దిగిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు మ్యాచ్‌పై సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించింది. నిర్ణీత సమయంలో గోవా 19 షాట్లు ఆడగా, బెంగుళూరు బుల్స్ 8 షాట్లు ఆడింది. లక్ష్యంపైకి 5 షాట్లు సంధించిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు అందులో మూడింటిని గోల్ పోస్ట్‌లోకి పంపించింది. కాగా ఇప్పటి వరకూ 7 మ్యాచ్‌లు ఆడిన బెంగుళూరు ఫుట్‌బాల్ క్లబ్ జట్టు అందులో 5 విజయాలు, ఒక పరాజయం, ఒక డ్రాతో 16 పాయింట్లు ఖాతాలో వేసుకుని పట్టిక అగ్ర స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు 7 మ్యాచ్‌ల్లో 2 విజయాలు, 2 పరాజయాలు, 3 డ్రాలు నమోదు చేసుకున్న గోవా ఫుట్‌బాల్ క్లబ్ జట్టు 9 పాయింట్లతో పట్టికలో 5వ స్థానంలో కొనసాగుతోంది.






## టీమిండియాకు ఘోర పరాభవం
# సొంత గడ్డపై వైట్‌వాష్
### సిరీస్‌ను 3-0తో దక్కించుకున్న న్యూజిలాండ్

**ఢిల్లీ:** సొంత గడ్డపై టీమిండియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. న్యూజిలాండ్‌తో మూడో టెస్టులోనూ ఓడి స్వదేశంలో జరిగిన టెస్టులో తొలిసారి వైట్‌వాష్‌కు గురైంది. న్యూజిలాండ్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ 121 పరుగలకే కుప్పకూలింది. రిషబ్ పంత్ 64 పరుగులు చేయడం మినహా మిగిలిన వారు ఎవరూ రాణించ లేదు. దీంతో భారత్ 25 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. న్యూజిలాండ్ బౌలర్లలో అజాజ్ పటేల్ 6 వికెట్లు, గ్లెన్ ఫిలిప్ 3 వికెట్లు, మ్యాట్ హెన్రీ 1 వికెట్ పడగొట్టారు. కాగా తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించిన న్యూజిలాండ్ 3-0తో ఈ సిరీస్‌ను దక్కించుకుంది. కాగా లక్ష్యం చిన్నదే అయినప్పటికీ పిచ్ పూర్తిగా బౌర్లకు సహకరించడం వల్ల పరుగులు రావడం కష్టమైంది. ఇన్నింగ్స్ ప్రారంభంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 11 పరుగులు, 2 ఫోర్లు బాది ఊపు మీద కనిపించాడు. ఇక బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టే క్రమంలో భారీ షాట్‌కు ప్రయత్నింఇ క్యాచౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో 13 పరుగులకే భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది. తర్వాత శుభ్‌మన్ గిల్ 1 బంతిని అంచనా వేయడంలో విఫలమై క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కాసేపటికే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి 1 పరుగు, యశస్వి జైస్వాల్ 5 పరుగులు, సర్ఫరాజ్ ఖాన్ 1 పరుగు చేసి పెవిలియన్‌కు క్యూకట్టారు. దీంతో భారత్ 29 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది.



ఈ సమయంలో పీకల్లోతు కష్టాల్లో ఉన్న టీమిండియాను రిషబ్ పంత్ ఆదుకున్నాడు. జడేజా 64 పరుగులతో కలసి 42 పరుగుల విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. దీంతో భారతన కోలుకుందని అనిపించింది. కానీ అజాజ్ పటేల్ బౌలింగ్‌లో జడ్డూ ఔటయ్యాడు. ఆ తర్వాత కాసేపటికి రిషబ్ పంత్ కూడా పెవిలియన్ చేరాడు. ఇక పంత్ ఔటయ్యాక టీమిండియా వికెట్లు టపటపా కూలాయి. దీంతో భారత్ తొలిసారి స్వదేశంలో టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురైంది. అంతకు ముందు 9 వికెట్ల నష్టానికి 171 పరుగులతో మూడోరోజు ప్రారంభించిన న్యూజిలాండ్ మరో3 పరుగులకే ఆఖరి వికెట్‌ను కూడా కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్‌లో విల్ యంగ్ 51 పరుగులతో ఒక్కడే రాణించాడు. డేవన్ కాన్వే 22 పరుగులు, రచిన్ రవీంద్ర 4 పరుగులు, డారిల్ మిచెల్ 21 పరుగులు, టామ్ బ్లండెల్ 4 పరుగులు, గ్లెన్ ఫిలిప్ 26 పరుగులు, ఇష్ సోధి 8 పరుగులు, మ్యాట్ హెన్రీ 10 పరుగులు చేసి తేలిపోయారు. టీమిండియా బౌలర్లలో జడేజా 5 వికెట్లు, అశ్విన్ 3 వికెట్లు, వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ఈ వారం మార్కెట్‌కు 5 ఐపిఓలు

**ముంబై, నవంబరు 3:** మార్కెట్ స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతివారం కొత్త ఐపిఒలు క్యూ కడుతూనే ఉన్నాయి. ఎన్నో అంచనాల మధ్య వస్తున్న కొన్ని ఐపిఒలు ఇన్వెస్టర్లకు చేదు అనుభవాన్ని మిగిలిస్తుంటే, కొన్ని చిన్న కంపెనీలు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. వచ్చే వారం కూడా మరో 5 ఐపిఒలు ప్రైమరీ మార్కెట్లోకి వచ్చేందుకు సిద్ధమయ్యాయి. అందులో స్విగ్గీ సహా మరో నాలుగు మెయిన్ బోర్డు ఐపిఒలు కాగా, ఎన్ఎంఇ సెగ్మెంట్‌కు చెందిన ఐపిఒ ఒకటి ఉంది. ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ వారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానుంది. ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఐపిఒ రూ.11,327 కోట్ల ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 6 నుంచి 8 వరకు అందుబాటులో ఉంటుంది. ధరల శ్రేణిని రూ.371-390గా కంపెనీ నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 17.5 కోట్ల షేర్లు కంపెనీ విక్రయించనుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను అనుబంధ సంస్థలు, టెక్నాలజీ, బ్రాండ్ ప్రమోషన్‌కు పెద్ద మొత్తంలో ఖర్చు చేయనుంది.

పునరుత్పాదక రంగానికి చెందిన ఆక్మే సోలార్ హోల్డింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ నవంబరు 5న ప్రారంభమై 8న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.275-389గా నిర్ణయించింది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,395 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.505 కోట్లవిలువైన షేర్లు మొత్తం కలిపి రూ.2900 కోట్లు సమీకరించనుంది. ఐపిఒ నిధులను రుణాలు తిరిగి చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. ఆరోగ్య సేవల రంగంలో టెక్నాలజీ ఆధారిత సేవలందించే సాగిలిటీ ఇండియా ఐపిఒ రూ.2,107 కోట్లు మార్కెట్ల నుంచి సమీకరించనుంది. 5న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభంకానుంది. ధరల శ్రేణిని రూ.28-30గా నిర్ణయించింది.


7న పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నారు. ఇష్యూ వల్ల కంపెనీకి ఎలాంటి నిధులూ రావు. ప్రముఖ ప్రైవేటు బీమా సంస్థ నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ రూ.2,200 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో సబ్‌స్క్రిప్షన్‌కు వస్తోంది. 11న ముగుస్తుంది. రూ.800 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా రూ.1400 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో సమీకరించనున్నారు. నాలుగు మెయిన్‌బోర్డు ఐపిఒలతో పాటు నీలమ్ లెనిన్స్ ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో ఐపిఒకు రానుంది.




# వాణిజ్యం

# భారత్ ఆర్థికవృద్ధి 6.8%
## యుఎన్‌సిటాడ్ అంచనా

**ముంబయి, నవంబరు 3:** భారత్ ఆర్థిక వ్యవస్థ 2024 సంవత్సరంలో 6.8 శాతం వృద్ధి నమోదు చేస్తుందని ఐక్య రాజ్యసమితి వాణిజ్యం, అభివృద్ధి విభాగం గుర్తించింది. 2024లో వెలువరించిన తాజా వాణిజ్య వృద్ధి నివేదికలో భారత్ వివరాలను పొందుపరిచింది. ప్రస్తుతవిస్తరణ అనేది ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు, వినియోగరంగంలో కూడా భారీ వ్యయాలు కనిపిస్తుండటంతో ఆర్థికవృద్ధి పెరిగే అవకాశాలున్నాయని, వీటికితోడు సేవలరంగ ఎగుమతులు కూడా భారీగా వృద్ధి చెందుతున్నందున ఆర్థికవృద్ధి 6.8శాతానికి చేరుతుందని వెల్లడించింది. వచ్చే ఏడాది ఇదే తీరుతో 6.3శాతం వరకూ వెళుతుందని కూడా అంచనావేసింది. ఆ తర్వాత ఉత్పత్తులను అనుసరించి వృద్ధి సూచీలు నమోదవుతాయని వెల్లడించింది. రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి వాటిలో వృద్ధినమోదవుతుంది. కరెంటుఖాతా లోటు కూడా కొంతమేర కుదించుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. శిలాజ ఇంధనాల దిగుమతి బిల్లులు కొంత మేర పెరిగే అవకాశం ఉందని అంచనా. ఇంధన వినియోగంలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద దేశంగా ఉన్న భారత్ దేశీయ శిలాజ. ఇంధనాలు, ద్రవరూప ఇంధనాలు సరఫరా కారణంగా ఆర్థికవృద్ధి పెరిగే అవకాశం ఉందని అంచనావేసింది. అలాగే ద్రవ్యోల్బణం కూడా ఈ ఏడాది చివరినాటికి నాలుగుశాతంగా ఉంటుందని రిజర్వుబ్యాంకు అంచనాల అంచనాలకు అనుగుణంగానే ద్రవ్యోల్బణం ఉండవచ్చని కూడా యుఎన్‌సిటిఎడి(యుఎన్ సిటాడ్) అంచనావేసింది. తన బాండ్ల కొనుగోలుచేటును కూడా పునఃసమీక్షించి మానిటరీ పాలసీలో కొంత సరళీకృతవిధానాలు అంటే సడలింపులు ఇస్తే వృద్ధి మరింతగా పెరుగుతుందని, అంచనా వేసింది. గత ఏడాది భారత్ ఆర్థికవృద్ధి 7.7శాతంగా ఉంటుందని అంచనావేసింది. ఇటీవలి సంవత్సరానికి సంబంధించి జిడిపి వృద్ధిపరంగా ఆరుశాతంగా ఉంటుందని అలాగే ద్రవ్యోల్బణం నాలుగు శాతానికి మించి ఉండక పోవచ్చని యుఎన్‌సిటాడ్ అంచనా వేసింది.




# జివిఎ లక్ష్యసాధనకు భారత్‌లో కొలువులు పెరగాలి
## గోల్డ్‌మ్యాన్‌శాక్స్ నివేదిక

**న్యూఢిల్లీ, నవంబరు 3:** భారత్‌లో స్థూలవిలువల జోడింపు (జివిఎ) పెరిగి 6.5శాతానికి రావాలన్న లక్ష్యం విధిస్తే 2025నుంచి 2030 వరకూ కూడా పది మిలియన్ల కొత్త ఉద్యోగాలు సృష్టించాల్సి ఉంటుందని గోల్డ్‌మ్యాన్‌శాక్స్ వెల్లడించింది. అలాగే సబ్సిడీతో కూడిన పక్కాగృహాలు, రియల్ ఎస్టేట్‌రంగానికి మేలు చేస్తాయని, 80శాతం కార్మికశక్తిని రియాల్టీ రంగమే వినియోగించుకుంటున్నదని, నిర్మాణరంగం పుంజుకుంటే ఉపాధి అవకాశాలు అవే పెరుగుతాయని గోల్డ్‌మాన్ శాక్స్ అంచనావేసింది. ద్వితీయ, తృతీయశ్రేణి నగరాల్లో ఐటి హబ్‌లను ఏర్పాటుచేయడం ద్వారా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి వృత్తినైపుణ్యాలను పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. చిన్న నగరాల్లో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రథమ శ్రేణి అర్బన్ కేంద్రాలపై ఒత్తిడి తగ్గుతుందని, ఇప్పటివరకూ ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లోకూడా ఉపాధి లేదా ఉద్యోగావకాశాలు పెరుగుతాయని అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ అభిప్రాయపడింది. కార్మిక అనుసంధానిత ఉత్పత్తిరంగాలకు అంటే టెక్స్‌టైల్స్, ఫుడ్‌ప్రాసెసింగ్, ఫర్నిచర్ రంగాల్లో చేపట్టే కీలక కార్యాచరణతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తద్వారా తక్కువ, మధ్యస్థాయి నైపుణ్యాలున్న వర్కర్లకు కూడా ఉద్యోగాలు లభిస్తాయి. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలను మూలధన వ్యయం అధికంగా ఉన్న పరిశ్రమలకు అనుసంధానం కూడా చేయాలని, తద్వారాటెక్స్‌టైల్స్, ఫుట్‌వేర్, టాయ్స్, తోళ్ల ఉత్పత్తులకు కూడా అందిస్తే ఆర్థిక వృద్ధి మరింత వేగవంతం అవుతుందని అంచనావేసింది. భారత్‌లో వాస్తవానికి 67శాతం ఉద్యోగాలు ఉత్పత్తి, కార్మిక అనుసంధానిత రంగాల్లోనే ఉన్నాయి. గడచిన రెండు దశాబ్దాల్లో భారత్ 19.6 కోట్ల ఉద్యోగాలను కల్పించినట్లు ప్రకటించింది. వీటిలో మూడింట రెండొంతులు గత దశాబ్దంలోనే జరిగాయని చెప్పింది. వ్యవసాయరంగం నుంచి నిర్మాణరంగం, సేవా రంగాలకు కార్మికులు ఎక్కువ వలసలు కూడా వెళ్లారు. మొత్తం ఉద్యోగాల్లో 13 శాతం నిర్మాణరంగంలోనే ఉన్నారు. అలాగే రియల్‌ఎస్టేట్, మౌలికవసరులు రంగంలో ఎక్కువ పెట్టుబడులు కూడా పెరుగుతాయని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనావేసింది. కార్మిక భాగస్వామ్యం 50నుంచి 2024నాటికి 60శాతానికి కూడా పెరిగింది. ఎక్కువగా మహిళా కార్మిక భాగస్వామ్యం పెరిగింది. మొత్తంగాచూస్తే స్థూల విలువల జోడింపు పెరగాలంటే అదనపు ఉపాధి అవకాశాలు తప్పనిసరి అని గోల్డ్‌మ్యాన్‌శాక్స్ అంచనా వేసింది.




# ఎన్ఎస్ఇ మొబైల్ యాప్ లాంచ్

**న్యూఢిల్లీ, నవంబరు 3:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మొబైల్ యాప్‌ను లాంచ్‌చేసింది. దీంతో పాటు తన వెబ్‌సైట్ సేవల్ని మరింత మెరుగుపర్చింది. ఇప్పటి వరకు కేవలం ఆంగ్లంలోనే అందుబాటులో ఉన్న వెబ్‌సైట్ సేవల్ని మరిన్ని భాషలకు విస్తరించింది. తెలుగు సహా11 ప్రాంతీయ భాషల్లోకి అందుబాటులోకి తెచ్చింది. దీంతో ఇన్వెస్టర్లు సులభంగా డేటాను యాక్సెస్ చేసే సదుపాయం లభించింది. ఎన్ఎస్ఇ మొబైల్ అప్లికేషన్‌ను ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లు యాక్సెస్ చేయొచ్చు. పెట్టు బడిదారులు సురక్షితమైన సమాచారాన్ని యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు. ఇందులోనే ఇండెక్స్ ఓవర్‌వ్యూలు, మార్కెట్ అప్‌డేట్లు, ట్రేడింగ్ వాల్యూమ్‌లు, నిఫ్టీ50 పర్‌ఫార్మెన్స్ ఇండికేటర్లు, స్టాక్ సెర్చ్ క్యాపబులిటీస్, కస్టమైజ్డ్ వాచ్‌లిస్ట్స్ ఇలా అనేక విషయాలు తెలుసుకోవచ్చు. దీంతో పాటు ఆప్షన్ ట్రేడింగ్‌కు సంబంధించిన కాల్స్, పుల్స్ లాంటి మొత్తం డేటా ఉంటుందని ఎన్ఎస్ఇ తెలిపింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో తెలుగుతో పాటు అస్సాం, బెంగాలీ, కన్నడ, మలయాళం, ఒడియా, పంజాబీ, తమిళం, హిందీ, మరాఠీ, గుజరాత్ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. వివిధ ప్రాంతాల్లోని పెట్టుబడిదారులకు ఎలాంటి భాషాపరమైన సమస్యలు ఎదురవ్వకుండా ఉండేందుకు ఈ మార్పులు సహాయపడనున్నాయి.




# 43% పెరిగిన మెటా ఇండియా నికరలాభాలు

**న్యూఢిల్లీ, నవంబరు 3:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా ఇండియా నికరలాభాలు 43శాతం పెరిగాయి. మెటా ఇండియా నికరలాభం 504.93 కోట్ల రూపాయలుగా ఉంది. ఇక రాబడులపరంగా చూస్తే 9.3శాతం పెరిగాయి. 3034.8 కోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. గత ఏడాది మెటా రాబడులు 2775.7 కరోట్లుగా మాత్రమే ఉన్నాయి. వ్యాపార ప్రకటనల ద్వారా రాబడులు 24శాతం పెరిగి 22,730.7 కోట్లకు చేరాయి. అదే గత ఏడాది 18,308 కోట్లు మాత్రమే ఆర్జించింది. ఇక గతేడాది రాబడుల గణాంకాలు 6120 కోట్లుగా ఉన్నాయి. మెటా ఇండియాకు వ్యాపార ప్రకటనల ఆదాయమే వెన్నెముక. 1817.5 కోట్లుగా ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, మెసెంజర్లలో కూడా వాణిజ్య ప్రకటనల రాబడులు పెరిగాయి. వీటికి అనుబంధంగా ఉన్న థర్డ్‌పార్టీ సైట్లు, మొబైల్ అప్లికేషన్లలో కూడా యాడ్స్ డిస్ప్లే పెరుగుతూ రాబడులు కూడా మాతృసంస్థకు పెంచాయి. ఇక రాయల్టీ చెల్లింపులు 95.1శాతం పెరిగి 17,887 కోట్లుగా ఉన్నాయి. మౌలికవనరులపరంగా కూడా 89శాతం పెరిగి 2922.2 కోట్లుగా ఉన్నట్లు మెటా సంస్థ ప్రకటించింది. అలాగే మెటా ఇండియాకు మొత్తం వ్యయాలు కూడా రెండుశాతం పెరిగాయి. 2349.6 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది మొత్తంగా చూస్తే 2294.3 కోట్లుగా ఉన్నట్లు కంపెనీ ప్రకటించింది. ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లింపులు కూడా 7.8శాతం పెరిగి 476.2 కోట్లుగా ఉన్నాయి. భారత్‌లో మరింతగా విస్తరించేందుకు వీలుగా మెటా సంస్థ ఉద్యోగులకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.